# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

20.11.2025 గురువారం Thursday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 146 | పేజీలు : 8 Pages : 8 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana







# మారేడుమిల్లిలో మరో భారీ ఎన్‌కౌంటర్

## ఏడుగురు మావోయిస్టు కీలక నేతలు హతం

**విశాఖపట్టణం, నవంబర్ 19:** మారేడిమిల్లిలో బుధవారం జరిగిన మరో ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టు కీలక నేతలు హతమయ్యారు. వీరంతా హిడ్మా ఎన్‌కౌంటర్‌లో తప్పించుకున్న వారేనని పోలీసులు అనుమానిస్తున్నారు. సౌత్ జోనల్ కమిటీ సభ్యుడు, ఆంధ్రా ఒరిస్సా బోర్డర్ ఇన్చార్జి జోగారావు అలియాస్ టెక్ శంకర్ ఎన్‌కౌంటర్‌లో చనిపోయారు. అలాగే పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు నంబాల కేశవరావు ప్రొటెక్షన్ టీం కమాండర్, డివిజనల్ కమిటీ సభ్యురాలు జ్యోతి కూడా ఎన్‌కౌంటర్‌లో మృతి చెందారు.

మిగతా 2 లో



# అన్నా! నువ్ క్షేమమేనా!?

- 'మోస్ట్ వాంటెడ్ హిడ్మా' ఎన్‌కౌంటర్‌ను జీర్ణించుకోక ముందే మరో పిడుగు లాంటి వార్త
- 'మావోయిస్టు చీఫ్' తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ కూడా మరో ఎన్‌కౌంటర్‌లో 'హతం' అని!
- దేశవ్యాప్తంగా దావనంలా ప్రచారం

5

అడవుల నీడల్లో ఏళ్ల తరబడి సంచరిస్తూ భద్రతా బలగాలపై మెరుపుదాడులు చేసిన మావోయిస్టు అగ్రనేత హిడ్మా.. చివరకు అదే అడవితల్లి ఒడిలో శాశ్వతంగా నిశ్శబ్దంగా కన్నుమూశాడు.! ఆ ఎర్ర కమాండర్ మంగళవారం తెల్లవారుజామున జరిగిన ఎదు-రుకాల్పుల్లో ముగిసి'పోయాడు'.! 'మోస్ట్ వాంటెడ్ హిడ్మా'.. ఎన్‌కౌంటర్‌లో హతమయ్యాడని మట్టబెట్టిన బలగాలు ఊపిరిపీల్చుకోగా.. 'మావోయిస్టు'లకు ఇది 'చావుదెబ్బ'గా అభివర్ణిస్తున్నారు.! అడవి బిడ్డలు ఒక్కొరొక్కరుగా 'మృత్యువు ఒడిలోకి చేరుకుంటుంటే 'పచ్చని అడవి తల్లి నిశ్శబ్దంగా గుండెలవిసేలా మౌనంగా రోదిస్తోంది.!! కాగా..ఇది జరిగిన 24 గంటలు గడవక ముందే మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది.ఇందులో 'టెక్' శంకర్ తో సహా.. ఏకంగా 'మావోయిస్టు చీఫ్' తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ కూడా హతమయ్యారని ఒక్కసారిగా ప్రచారంలోకి రావడంతో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది.!

- నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య)



04

## అందరినీ ప్రేమించు.. సేవించు

ఆయన భౌతికంగా లేకున్నా మనతోనే ఉన్నారు

ఆయన సేవలు చిరస్థాయిగా నిలిచాయి

సత్యసాయి శత జయంత్యుత్సవాల్లో ప్రధాని

### పీఎం కిసాన్ నిధులు విడుదల చేసిన మోడీ

వివరాలు 4వ పేజీలో

# పాలనలో ఇందిరాగాంధీ ఓ రోల్‌మోడల్

## ఆమె స్ఫూర్తితో ముందుకు సాగుతున్నాం

**రోమింగ్ న్యూస్. హైదరాబాద్ :** పరిపాలనలో ఇందిరా గాంధీ ఒక రోల్ మోడల్ అని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. బలహీన వర్గాలకు ఇందిరమ్మ పాలన సువర్ణ అధ్యాయమని సీఎం రేవంత్ చెప్పారు. భూ సంస్కరణలతో పేదలకు భూ పంపిణీ చేశారని గుర్తుచేశారు. పాకిస్తాన్‌ను విడగొట్టి బంగ్లాదేశ్‌ను ఏర్పాటు చేశారని, ప్రపంచ దేశాల బెదిరింపులకు ఇందిరమ్మ భయపడలేదని సీఎం రేవంత్ తెలిపారు. మాజీ ప్రధాని, దివంగత ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా.. నెక్లెస్ రోడ్డులోని ఇందిరా గాంధీ విగ్రహానికి సీఎం రేవంత్ రెడ్డి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరా గాంధీ స్ఫూర్తితో రాష్ట్రంలో ప్రజా పాలన చేస్తున్నామని, మహిళలకు స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం ఇస్తున్నామని సీఎం చెప్పారు. వెయ్యి ఆర్టీసీ బస్సులకు మహిళలను ఓనర్లను చేశామని

మిగతా 2 లో



ఇందిరకు ఘనంగా నివాళి అర్పించిన సీఎం జయంతి వేడుకల సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ



## లొంగుబాటుకు ఎన్నో అవకాశాలు ఇచ్చాం

కేంద్ర మంత్రి బండి సంజయ్

.. వివరాలు 3లో



## ఇస్లాంలో బలిదానానికి తావులేదు

ఉమర్‌ది ముమ్మాటికీ ఉగ్రవాదమే

ఎక్స్ వేదికగా తీవ్రంగా ఖండించిన ఒవైసీ

.. వివరాలు 3లో

## పెరుగుతున్న చలి

ఏజెన్సీలో మరింత పడిపోతున్న ఉష్ణోగ్రతలు



2

## మహిళల హక్కుల బలోపేతానికి కృషి

రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి సీతక్క



3

## వచ్చే దసరా నాటికి ఉప్పల్ కారిడార్

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి



2



3

## పంచాయితీ ఎన్నికలపై కసరత్తు

నేటినుంచి 23 వరకు ఓటర్ల జాబితా సవరణలు

## హిందూ మహిళలు మేల్కోవాలి



3

ఆస్తులుంటే వీలునామా రాయండి సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు

## జూబ్లీహిల్స్‌లో దొంగ ఓట్లతో గెలుపు



ఎలా గెలిచారో రేవంత్‌కు తెలియదా బీఆర్ఎస్‌కు భయపడి అజారుద్దీన్‌కు మంత్రి పదవి: కేటీఆర్

3



## ఐబొమ్మ రవికి పోలీస్ కస్టడీ

ఐదురోజుల కస్టడీకి కోర్టు అనుమతి

.. వివరాలు 2లో

# పాలనలో ఇందిరాగాంధీ ఓ రోల్‌మోడల్

మొదటి పేజీ తరువాయి

గుర్తుచేశారు. ఇందిరాగాంధీ పాలన దేశానికి దిక్సూచి అని సీఎం రేవంత్ కొనియాడారు. వైఎస్ఆర్ హయంలో 25 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టించారని, డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని చెప్పి బీఆర్ఎస్ మోసం చేసిందని సీఎం విమర్శించారు. రాష్ట్రంలో 4 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తున్నామని, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో మహిళలను భాగస్వామ్యులను చేస్తున్నామని సీఎం రేవంత్ చెప్పారు. 65 లక్షల చీరలను గ్రామీణ ప్రాంతాల ప్రజలకు పంపిణీ చేస్తామని, డిసెంబర్ 9 వరకూ ఇంటింటికీ చీరల పంపిణీ కొనసాగిస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. మార్చి ఫస్ట్ నుంచి 8 వరకూ రెండో విడతలో చీరల పంపిణీ ఉంటుందని, రెండో విడతలో 35 లక్షల చీరలను పట్టణాల్లో పంపిణీ చేస్తామని సీఎం రేవంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ చీరల పంపిణీని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. పలువురు మహిళలకు చీరలను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి, కొండా సురేఖ, సీతక్క పాల్గొన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయనున్నారు. నేటి నుంచి తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం డిసెంబరు 9 నాటికి గ్రామీణ ప్రాంతాల్లో చీరల పంపిణీ ప్రక్రియను పూర్తి చేయనున్నారు. రెండో దశలో మార్చి 1




నుంచి అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8 వరకు పట్టణ ప్రాంతాల్లో అందజేయనున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా చీరల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పంపిణీని మండల కేంద్రాల్లో ఘనంగా నిర్వహించాలని చెప్పారు. ఇందుకు నియోజకవర్గానికో ప్రత్యేక అధికారిని నియమించనున్నట్లు తెలిపారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. మహిళలకు చీరలు పంపిణీ చేసి.. వారి వివరాలు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా భవిష్యత్తులో సంక్షేమ పథకాలు వర్తిస్తాయని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షల మంది మహిళలకు, మున్సిపాలిటీల్లో 35 లక్షల మంది మహిళలకు చీరల పంపిణీ చేస్తామని వివరించారు. ఇందిరమ్మ స్ఫూర్తితో మా ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. మహిళలు పెట్రోల్ బంకులు నిర్వహించుకునేలా ప్రోత్సహించాం. ఆర్టీసీలో వెయ్యి బస్సులకు మహిళలను యజమానులను చేశాం. మహిళల సంక్షేమంతో పాటు ఆర్థిక ఉన్నతి కలిగించే కార్యక్రమాలు చేపట్టాం. ఆడబిడ్డల పేరుతోనే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నాం. రాజకీయాల్లోనూ మహిళలకు తగిన ప్రాధాన్యత కల్పించాం. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం పనిచేస్తోంది. తెలంగాణ ఆడబిడ్డలకు ప్రభుత్వం తరఫున సారె పెట్టి గౌరవించాలని భావించాం. అందుకే కోటి మంది ఆడబిడ్డలకు కోటి చీరలు పంపిణీ చేయాలని నిర్ణయించాం. మహిళా మంత్రులు, మహిళా ఎమ్మెల్యేలు, మహిళా అధికారులు ఇందిరమ్మ చీర కట్టుకోవాలి. మీరే బ్రాండ్ అంబాసిడర్‌గా మారి ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని చాటాలని సీఎం అన్నారు.

# హిడ్మాను పట్టుకుని కాల్చారు

**మావోలు పోలీసుల ముందు లొంగిపోవాలి**

**మాజీ మావోయిస్ట్ జంపన్న కీలక వ్యాఖ్యలు**



**హైదరాబాద్, నవంబర్ 19:** పోలీస్ ఎన్‌కౌంటర్లో నిన్న మృతి చెందిన మావోయిస్ట్ నేత హిడ్మాను పోలీసులు పట్టుకొని చంపేశారని మావోయిస్టు మాజీ కేంద్ర కమిటీ సభ్యుడు జంపన్న ఆరోపించారు. ఈ అంశంపై జంపన్న మాట్లాడుతూ.. ఎన్‌కౌంటర్ తీరు పూర్తిగా పట్టుకుని కాల్చినట్లుగానే ఉందన్నారు. తాజా పరిణామాల నేపథ్యంలో మావోయిస్టులు అడవుల్లో ఉండి ప్రాణాలు కోల్పోకండని జంపన్న మావోలకు హితవు పలికారు. 'పోలీసులు ముందు లొంగిపోవడం అవమానకరం ఏమి కాదు.. ప్రజల్లో ఉండి ప్రజలకోసం పోరాటం చేయొచ్చని,ప్రాణాలతో ఉండడం చాలా ముఖ్యం అన్నారు. మావోయిస్టు పార్టీలో కేంద్ర కమిటీలో తాను 17 ఏళ్ళ పాటు పని చేశానని, మావోయిస్టు పార్టీ ఇప్పుడు పూర్తిగా క్షీణించిందని ఆయన అన్నారు. భద్రత దళాలకు ఇన్‌ఫార్మార్ వ్యవస్థ గతం కంటే భారీగా పెరిగిందని, మరో వైపు మావోయిస్టులకంటే పోలీసులకు టెక్నాలజీ, అత్యాధునిక ఆయుధాలు ఉన్నాయని జంపన్న చెప్పారు. 'హిడ్మాను పోలీసులు పట్టుకొని చంపేశారు.. ఇది బూటకపు ఎన్‌కౌంటర్. ఎదురు కాల్పులు జరిగినట్లు ఎక్కడా ఆనవాళ్లు లేవు. ఏపీలో ఎవరినైనా చంపాలనుకుంటే అంతమంది మావోయిస్టులు యాక్షన్ చేయరు. ఏదైనా టార్గెట్‌లో యాక్షన్ చేయాలి అంటే ఐదు మందికి మించి ఉండరు. పదుల సంఖ్యలో యాక్షన్ అనేది పార్టీ అనుమతించదు. ఈ ఎపిసోడ్‌లో మధ్యవర్తిత్వం చేసిన వారు మోసం చేసినట్లు కనిపిస్తుందని జంపన్న వ్యాఖ్యానించారు. పార్టీలో హిడ్మాకు మంచి గుర్తింపు ఉంది. యాక్షన్ చేయడంలో హిడ్మా దిట్ట. నేను కేంద్ర కమిటీలో ఉన్న సమయంలో పలు సందర్భాల్లో హిడ్మాతో నాకు పరిచయం ఉంది. హిడ్మా యాక్షన్లో ఉన్నాడు అంటే.. సక్సెస్ చేసుకొనే వస్తాడు అనే నమ్మకం పార్టీలో ఉంది. యాక్షన్ చేయాలి అంటే ఒక వ్యక్తి నిర్ణయం ఉండదు. పార్టీ నాయకత్వం నిర్ణయం ప్రకారమే యాక్షన్ చేయాల్సి ఉంటుంది. హిడ్మా తరువాత మావోయిస్టు పార్టీ కనుమరుగైందనేది నేను నమ్మను. ఇక కేంద్ర కమిటీలో దేవ్ జీ , గణపతి, పల్లా రాజిరెడ్డి, గణెళిష్, సాగర్, జనార్దన్ తోపాటు ఇంకా కేంద్ర కమిటీలో ఉన్నారు. ఛత్తీస్ ఘడ్, మహారాష్ట్ర, బీహార్, మధ్య ప్రదేశ్‌లో ఇంకా మావోయిస్టులు సాయుధ పోరాటం చేస్తున్నారు.' అని జంపన్న తన అభిప్రాయాల్ని పంచుకున్నారు.

# వచ్చే దసరా నాటికి ఉప్పల్ కారిడార్

**మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి**



**హైదరాబాద్,నవంబర్ 19:** ఉప్పల్ – నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనులు 2026 దసరా నాటికి కచ్చితంగా పూర్తిచేస్తామని రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. అందుకు అనుగుణంగా ఆర్అండ్‌బీ, నిర్మాణ సంస్థను మంత్రి ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న గతుకుల రోడ్డు మార్గంలో వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఇటీవల అధికారులతో సమీక్ష నిర్వహించి మంత్రి.. వెంటనే బీటీ రోడ్డు పనులు చేపట్టాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు ఉప్పల్ – వరంగల్ మార్గంలో అధికారులు ఇప్పటికే బీటీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఉప్పల్ – వరంగల్ మార్గంలో ప్రయాణించే వారికి, మేడారం వెళ్లే భక్తులకు ఇబ్బందులు లేకుండా రోడ్డు నిర్మాణం చేస్తున్నామన్నారు. మొత్తం 5.5 కి.మీ గాను 1.5కి.మీ రోడ్డు నిర్మాణం పూర్తయిందన్నారు. మేడారం జాతర ప్రారంభమయ్యే నాటికి బీటీ రోడ్డు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి కోమటిరెడ్డి వెల్లడించారు. ఇచ్చిన మాట ప్రకారం, రాజకీయాలకు అతీతంగా 2026 దసరా నాటికి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉప్పల్ – నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ ప్రారంభిస్తామని పునరుద్ఘాటించారు.


# ధాన్యంను దళారులకు అమ్ముకోవద్దు

**వరికొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జూపల్లి**

**కొల్లాపూర్, నవంబర్ 19:** రైతులు పండించిన ప్రతీ గింజనూ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, దళారులను నమ్మి మోసపోవద్దని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మద్దతు ధరలతో కొనుగోళ్లు జరుగుతున్నాయని అన్నారు. రైతులు తమ ధాన్యం అమ్మకం కేంద్రాల్లోనే అమ్ముకోవాలన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం ఎన్మన్‌బెట్ల గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. ఎన్మన్‌బెట్ల నుంచి తుంకుంట గ్రామం వరకు బీటీ రోడ్డు, గ్రామానికి విద్యుత్తు సబ్ స్టేషన్‌ను మంజూరు చేయాలని గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు మంత్రిని కోరారు. వీరమాయిని చెరువుకు గతంలో టెండర్లు తీసుకున్న కాంట్రాక్టర్‌ను రద్దు చేసి కొత్త కాంట్రాక్టర్‌కు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

# భూమి విషయంలో ఎస్ఐ జోక్యం

**ట్యాంక్ ఎక్కి మహిళ నిరసన**



**మహబూబాబాద్, నవంబర్ 19:** తమ భూమి తమకు చెందకుండా ఎస్సై అడ్డుపడుతున్నాడంటూ, దీని వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఓ మహిళ ట్యాంక్ ఎక్కి నిరసన తెలిపింది. తమ భూమి విషయంలో ఎస్ఐ జోక్యంపై చర్యలు తీసుకోవాలని కోరింది. అయితే పోలీసులు సర్ది చెప్పి ఆమెను దింపారు. మహిళ తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ డివిజన్ కేంద్రానికి చెందిన మంగళంపల్లి ప్రసాద్‌కు ఇద్దరు సోదరులు. తమ తండ్రి వారసత్వంగా వచ్చిన 22 గుంటల వ్యవసాయ భూమిని ముగ్గురికి కాకుండా.. ఇద్దరికీ మాత్రమే పంపిణీ చేశాడు. దీంతో ప్రసాద్.. గత నెలలో తొర్రూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీన్ని పట్టించుకోకుండా ఎస్సై ఉపేందర్.. ప్రసాద్, ఆయన భార్య ఏకాంతను ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. వారికి రావాల్సిన ఏడు గుంటల భూమిని దక్కకుండా చేస్తున్నాడని ఏకాంత.. తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఉన్న వాటర్ ట్యాంక్‌పైకి ఎక్కి నిరసన తెలిపింది. సమాచారం అందుకున్న పోలీసులు.. సంఘటన స్థలానికి చేరుకుని ఆమెకు సర్ది చెప్పి.. కిందికి దింపేందుకు ప్రయత్నాలు చేసారు.

# పెరుగుతున్న చలితీవ్రత

**ఏజెన్సీలో మరింత పడిపోతున్న ఉష్ణోగ్రతలు**

హైదరాబాద్, నవంబర్ 19: రాష్ట్రంలో చలిగాలుల తీవ్ర పెరుగుతోంది. దీనికితోడు రాత్రపూట చలి పెరిగింది. ఏజెన్సీ జిల్లాల్లో చలి పంజావిసురుతోంది. కొన్ని జిల్లాలలో వచ్చే రెండు రోజులు తీవ్రమైన చలి గాలులు వీస్తాయని వాతావరణశాఖ ఒక ప్రకటనలో హెచ్చరించింది. సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నిర్మల్, ఆదిలాబాద్‌లో ఎల్లో అలర్ట్ జారీ చేసినట్టు పేర్కొన్నది. ఆదిలాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, ఆసిఫాబాద్, కుమ్రంభీం, నిర్మల్ జిల్లాలతోపాటు మరో ఐదు జిల్లాలలో తీవ్రమైన చలిగాలులు వీచే అవకాశం ఉన్నదని తెలిపింది. కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 4 నుంచి 5 డిగ్రీల సెల్సియస్ వరకు తగ్గే అవకాశం ఉన్నదని పేర్కొన్నది. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్–యూలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 6.8 డిగ్రీలు, సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో 7.8 డిగ్రీలు, రాజన్నసిరిసిల్ల జిల్లా రుద్రంగిలో 8.0 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైనట్టు వెల్లడించింది. రాష్ట్రవ్యాప్తంగా 14 డిగ్రీలలోపు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని, చలిగాలుల తీవ్రత నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు హెచ్చరించారు. బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈ నెల 19నాటికి దక్షిణ అండమాన్ సముద్రం మీదుగా ఉపరితల ఆవర్తనం ఏర్పడే అవకాశం ఉన్నదని ప్రకటించింది. దీని ప్రభావంతో ఈ నెల 22న ఆగ్నేయ బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నదని వెల్లడించింది. ఇది వాయుగుండంగా మారే అవకాశం ఉన్నదని పేర్కొన్నది. ఈ అల్పపీడనం ప్రభావంతో ఈ నెల 24 నుంచి 27వరకు తెలంగాణ, కోస్తా, రాయలసీమ జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని తెలిపింది. చలికి వర్షాలు తోడైతే ప్రజల ఆరోగ్యం దెబ్బతినే అవకాశాలుంటాయని.. చిన్నారులు, వృద్ధులు అప్రమత్తంగా ఉండాలని తెలిపింది.

# ఐబొమ్మ రవికి పోలీస్ కస్టడీ

**ఐదురోజుల కస్టడీకి కోర్టు అనుమతి**



**హైదరాబాద్, నవంబర్ 19:** పైరసీ సైట్ 'ఐబొమ్మ' నిర్వాహకుడు ఇమంది రవి అరెస్టైన తరవాత పోలీసులు కస్టడీ కోరారు. ఈ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రధాన నిందితుడు రవి కస్టడీకి అనుమతిస్తూ హైదరాబాద్ నాంపల్లి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఐదు రోజుల కస్టడీకి అనుమతిస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. రేపటి నుంచి ఐబొమ్మ రవిని కస్టడీలోకి తీసుకుని పోలీసులు ప్రశ్నించనున్నారు. పైరసీ మాఫియాకు సంబంధించిన వివరాలు రాబట్టే పనిలో పోలీసులు ఉన్నారు.వారం రోజుల పాటు ఇమంది రవిని కస్టడీకి ఇవ్వాలని నాంపల్లి కోర్టులో సైబర్ క్రైమ్ పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. ఇరు పక్షాల వాదనలు విన్న జడ్జి.. రవిని ఐదు రోజుల పాటు పోలీసు కస్టడీకి అనుమతించారు. కస్టడీ విచారణలో మరిన్ని కీలక అంశాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే ఈ కేసుపై ఈడీ దృష్టి సారించింది. తెలుగు రాష్టాల్లో సంచలనం సృష్టించిన పైరసీ మూవీ రాకెట్ ఐబొమ్మ కీలక సూత్రధారి రవిని సైబర్ క్రైమ్ పోలీసులు గత శనివారం కూకట్‌పల్లిలో అరెస్టు చేశారు. ఓటీటీ వేదికల్లోని కంటెంట్ సహా కొత్తగా రిలీజ్ అయిన సినిమాలు పైరసీ చేస్తూ సినీ పరిశ్రమకు తీవ్ర నష్టం కలిగించాడు. గత ఏడేళ్లుగా ఐ బొమ్మ, బప్పం, ఐవిన్, ఐరాధ టీవీ పేర్లతో వెబ్‌సైట్‌లు నిర్వహించాడు.

# మారేడిమిల్లిలో మరో భారీ ఎన్‌కౌంటర్

- ఏడుగురు కీలక నేతలు హతం
- టెక్ శంకర్, నంబాల తదితరులు ఉన్నట్లు సమాచారం



**విశాఖపట్టణం, నవంబర్ 19:** మారేడిమిల్లిలో బుధవారం జరిగిన మరో ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టు కీలక నేతలు హతమయ్యారు. వీరంతా హిడ్మా ఎన్‌కౌంటర్‌లో తప్పించుకున్న వారేనని పోలీసులు అనుమానిస్తున్నారు. సౌత్ జోనల్ కమిటీ సభ్యుడు, ఆంధ్రా ఒరిస్సా బోర్డర్ ఇన్చార్జి జోగారావు అలియాస్ టెక్ శంకర్ ఎన్‌కౌంటర్‌లో చనిపోయారు. అలాగే పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు నంబాల కేశవరావు ప్రోటెక్షన్ టీం కమాండర్, డివిజనల్ కమిటీ సభ్యురాలు జ్యోతి కూడా ఎన్‌కౌంటర్‌లో మృతి చెందారు. మావోయిస్టు పార్టీ కమ్యూనికేషన్ టీం ఛీఫ్, సౌత్ జోనల్ కమిటీ మెంబర్ సురేష్ అలియాస్ రమేష్, ఏరియా కమిటీ సభ్యులు జాగరగొండ ఏరియా మిలిషియా కమాండర్ లోకేష్ అలియాస్ గణెళిష్ కూడా హతమయ్యారు. వీరితో పాటు జాగరగొండ డిప్యూటీ కమాండర్, ఏరియా కమిటీ సభ్యుడు శ్రీను అలియాస్ వాసు.. జాగరగొండ డివిజినల్ కమిటీ, ఏరియా కమిటీ సభ్యురాలు అనిత, ఇదే కమిటీలో సభ్యురాలు షమ్మి ఎన్‌కౌంటర్‌లో మరణించారు. మొత్తం ఏడుగురు మావోయిస్టులు మరణించినట్టు అధికారులు ధృవీకరించారు. వీరి తలలపై లక్షల రివార్డు ఉందని స్పెషల్ ఇంటలిజెన్స్ బ్యూరో చెబుతోంది. మారేడుమిల్లిలో ఎన్‌కౌంటర్, ఏపీలోని ఐదు జిల్లాల్లో పట్టుబడిన మావోయిస్టులకు సంబంధించిన వివరాలను అడిషనల్ డీజీ మహేష్ చంద్ర లడ్డా మీడియాకు వివరించారు. మారేడుమిల్లిలో ఎన్‌కౌంటర్, ఏపీలో ఐదు జిల్లాలో పట్టుబడిన మావోయిస్టులకు సంబంధించిన వివరాలను అడిషనల్ డీజీ మహేష్ చంద్ర లడ్డా మీడియాకు వివరించారు. అంతేకాకుండా ఈరోజు కూడా ఏజెన్సీలో నక్సల్స్, పోలీసులకు మధ్య కాల్పులు జరిగినట్లు తెలిపారు. ఉదయం ఏడు గంటల సమయంలో ఏజెన్సీలో కాల్పులు జరిగాయని.. ఏడుగురు నక్సలైట్స్ చనిపోయారని తెలిపారు. వీరిలో నలుగురు పురుషులు, ముగ్గరు మహిళలు ఉన్నారన్నారు. వారిని పూర్తిగా గుర్తించాల్సి ఉందని చెప్పారు. మారేడుమిల్లిలో మంగళవారం జరిగిన ఎన్‌కౌంటర్ ప్రాంతానికి ఐదు కిలోమీటర్ల దూరంలో ఈఎన్‌కౌంటర్ జరిగినట్లు వెల్లడించారు. చనిపోయిన వారిలో జ్యోగారావు అలియాస్ టేక్ శంకర్ ఒక్కరినే గుర్తించామని తెలిపారు. శ్రీకాకుళానికి చెందిన జ్యోగారావు పదేళ్లుగా మావోగా ఉన్నారని.. ఇతర సమాచారాన్ని త్వరలోనే వెల్లడిస్తామని ఏడీజీ తెలిపారు. డీజీ ఇంకా మాట్లాడుతూ.. ఛత్తీస్‌గఢ్ నుంచి ఏపీకి రావాలని మావోయిస్టులు ప్రయత్నం చేస్తున్నారన్నారు. నిఘా వర్గాలు వారి కదలికలపై ప్రత్యేక దృష్టి పెట్టారని అన్నారు. నవంబరు 17న కీలకమైన ఆపరేషన్ చేపట్టామని.. నిన్న మారేడుమిల్లిలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత హిడ్మా, మరో ఐదుగురు ఎన్ కౌంటర్‌లో చనిపోయినట్లు చెప్పారు. వాళ్ల నుంచి సేకరించిన సమాచారంతో ఎక్కడెక్కడ మావోయిస్టులు ఉన్నారని దృష్టి పెట్టామని అడిషనల్ డీజీ వెల్లడించారు. ఎన్టీఆర్, కృష్ణా, కాకినాడ, కోనసీమ, ఏలూరు జిల్లాల నుంచి యాభై మంది మావోయిస్టులను పట్టుకున్నట్లు తెలిపారు. ఎక్కడా ఎవరికీ ప్రమాదం జరగకుండా ఆపరేషన్ పూర్తి చేశామన్నారు. ాష్ట్ర చరిత్రలో ఇంతమంది కీలక వ్యక్తులను పట్టుకోవడం ఇదే ప్రథమమన్నారు. కేంద్ర, రాష్ట్ర, ఏరియా, కమిటీ సభ్యులు, ప్లాటూన్ టీంలను పట్టుకున్నట్లు తెలిపారు. వారిని నుంచి వెపన్స్ 45, 272 రౌండ్స్, రెండు మ్యాగజైన్, 750 గ్రాముల వైర్, ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకున్నామన్నారు. తమ ఫీల్డ్ సిబ్బంది ప్రణాళిక ప్రకారం ఆపరేషన్ పూర్తి చేశారన్నారని.. ఇందులో పాల్గొన్న వారందరికీ అభినందనలు తెలియజేశారు. ఇంటిలిజెన్స్ విభాగం ఈ విషయంలో బాగా పని చేసిందని కొనియాడారు. ముందే సమాచారం వచ్చినప్పటికీ వారిపై నిఘా పెట్టామని.. వారి ఆలోచనలు, కార్యకలాపాలను గమనించినట్లు వివరించారు. అన్నీ సెట్ చేసుకున్నాక ఒకేసారి వారందరినీ పట్టుకున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కొంతమంది ఇటీవల సరెండర్ అయ్యారని.. వాళ్ల ద్వారా సమాచారం వెళితే ఇబ్బందులు ఉంటాయని మావోలు భావించారన్నారు. అందుకే కొన్ని రోజులు షెల్టర్ తీసుకునేందుకు ఏపీలో పలు ప్రాంతాలను ఎంచుకున్నారనట్లు చెప్పుకొచ్చారు. మళ్లీ సమయం చూసి వాళ్ల ప్రాంతాలకు వెళ్లాలని నిర్ణయించుకున్నారని.. మావోల మూవ్‌మెంట్, ప్లాన్లపై ఇతర సమాచారం లేదన్నారు. హిడ్మాను పట్టుకున్నాక చంపామనే ప్రచారంలో నిజం లేదని అడిషనల్ డీజీ మహేష్ చంద్ర లడ్డా స్పష్టం చేశారు. మరోవైపు పట్టుబడ్డ 50 మంది మావోయిస్టులను కమాండ్ కంట్రోల్ రూమ్‌కు తరలించారు. భారీ భద్రత నడుమ మావోయిస్టులను ఏలూరు , కాకినాడ, కోనసీమ, కృష్ణ, ఎన్టీఆర్ జిల్లాల నుంచి కమాండ్ కంట్రోల్ రూమ్‌కు పోలీసులు తరలించారు. అలాగే ఆ పరిసర ప్రాంతాల్లో భారీగా పోలీసులను మోహరించారు. ఇప్పటికే 5 జిల్లాల ఎస్పీలు ,రేంజ్ ఐజీలు కమాండ్ రూమ్‌కు చేరుకున్నారు. మావోయిస్టుల నుంచి స్వాధీనం చేసుకున్న రైఫిల్స్, పిస్టల్స్, డిటోనేటర్లు, మ్యా÷–జగైన్లు ,మొబైల్స్, సిమ్ కార్డులు,పెన్ డ్రైవ్‌లు, విప్లవ సాహిత్యం, హిడ్మా ఫొటోలను స్వాధీనం చేసుకుని కమాండ్ కంట్రోల్ రూమ్‌కు పోలీసులు తరలించారు. మరోవైపు మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో భద్రతా బలగాల కూంబింగ్ కొనసాగుతోంది. మృతదేహాలను రంపచోడవరం ఏరియా ఆస్పత్రికి తరలించారు. మిగిలిన మావోయిస్టులు లొంగిపోవడం మంచిదన్నారు. జర్నలిస్టులకు హిడ్మా లేఖ రాయడం గురించి తెలియదు. హిడ్మా ఎదురుకాల్పుల్లోనే చనిపోయారు. ఆయన్ను పట్టుకున్నాక చంపారనే విషయంలో వాస్తవం లేదు. మావోయిస్టు రహిత ఆంధ్రప్రదేశ్ కోసం కృషి చేస్తున్నాం. మావోయిస్టుల ప్లాన్ ఏంటో, కానూరులో ఎందుకున్నారో దర్యాప్తు చేస్తున్నాం. త్వరలో చాలా మంది లొంగిపోతారు. అరెస్టుల వల్ల భయపడాల్సిన అవసరం లేదు. ఛత్తీస్‌గఢ్‌లో చాలా చోట్ల దాడులు జరుగుతున్నాయి. దీంతో అక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు మావోయిస్టులు వెళ్తున్నారు. ఈక్రమంలో వారు పట్టుబడుతున్నారని ఏడీజీ తెలిపారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం 20 నవంబర్ 2025 కరీంనగర్


# పార్టీలో ఉంటూనే సొంతవారిపై పోస్టులు

- ఇలాంటి వారిని ఉపేక్షించేది లేదు
- కార్యకర్తలకు బీజేపీ చీఫ్ రామ్ హెచ్చరిక



**హైదరాబాద్, నవంబర్ 19:** పార్టీ కార్యకర్తలకు తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు వార్నింగ్ ఇచ్చారు. పార్టీ కార్యకర్తలు ఎవరైనా సరే ఇష్టమొచ్చినట్లు కామెంట్ చేస్తే సస్పెండ్ చేస్తాం అని హెచ్చరించారు. టైమ్ కూడా ఇవ్వం అని, అవసరం అయితే జైలుకు పంపిస్తాం అని కార్యకర్తలతో అన్నారు. కొందరు తాము బీజేపీ అంటూనే.. బీజేపీ నేతల మీదనే పోస్టింగ్‌లు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యక్తిత్వంను అస్సలు చంపుకోవద్దని సోషల్ మీడియా, యూట్యూబ్ వారికి రామచందర్ రావు విజ్ఞప్తి చేశారు. బీజేపీ సోషల్ మీడియా, లీగల్ సెల్ సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడారు. 'పార్టీ కార్యకర్తలు ఎవరైనా ఇష్టమొచ్చినట్లు కామెంట్ చేస్తే సస్పెండ్ చేస్తాం, టైమ్ కూడా ఇవ్వం. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఫేక్ అకౌంట్స్ ద్వారా బీజేపీపై పోస్టులు పెడుతున్నాయి. పార్టీ నేతలు ఒక మంత్రి దగ్గరకు వెళితే.. పిర్యాదు చేసేందుకు వెళ్లారని రాశారు. ఆ పేపర్ మీద రూ.5 కోట్ల పరువు నష్టం దావా వేశాం. మేము బీజేపీ అంటూనే.. బీజేపీ నేతల మీదనే పోస్టింగ్‌లు పెడుతున్నారు. కేసులు పెట్టి జైలుకు పంపిస్తాం. ఇప్పటికే కేసులు పెట్టాం. పార్టీ మీద ఎవరు పోస్టులు చేసినా కౌంటర్ ఇవ్వండి. బీజేపీ చిల్లర రాజకీయాలకు భయపడదు. దమ్ముంటే ముందుకు వచ్చి మాట్లాడండి' అని రామచందర్ రావు అన్నారు. 'డబ్బులిస్తే ఏది పడితే అది రాస్తున్నారు, మాట్లాడుతున్నారు. ఎవరిని ఉపేక్షించేది లేదు. యూట్యూబ్‌లో మాట్లాడుతున్నారు. ఒకరు దుబాయ్, మరొకరు అమెరికాలో ఉండి తిడుతున్నారు. మీరు ఇండియాకు రండి మీ సంగతి చెబుతాం. పార్టీ కార్యకర్తలను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారు. పార్టీ నేతలు ఎవరిని ప్రోత్సహించినా, వాటిని ఫార్వర్డ్ చేసినా సీరియస్ యాక్షన్ ఉంటుంది. నా మీద కూడా ఫేక్ వార్తలు వస్తాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలకు వార్నింగ్ ఇస్తున్నా, మా మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేయకండి. సోషల్ మీడియా, యూట్యూబ్ వారికి విజ్ఞప్తి చేస్తున్నాం.. మీ వ్యక్తిత్వంను చంపుకోవద్దని రామచందర్ రావు కోరారు.

# మహిళల హక్కుల బలోపేతానికి కృషి

**రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి సీతక్క**



**హైదరాబాద్, నవంబర్ 19:** రాష్ట్రంలో మహిళల అభివృద్ధి, ఆత్మవిశ్వాసం, హక్కుల బలోపేతం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని రాష్ట్ర పంచాయితీ రాజ్, మహిళా శిశు, సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ అన్నారు. మహిళల సమస్యలు అనే అంశంపై రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ నేడు బేగంపేటలోని ప్రజా భవన్లో నిర్వహించిన ఒక రోజు రౌండ్ టేబుల్ సమావేశానికి మంత్రి సీతక్క హాజరయ్యారు. పలువురు మహిళా ఐఏఎస్ అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్న ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, మహిళలు ఎదుర్కొంటున్న వివక్షతను రూపుమాపే విధంగా నిపుణులు, మేధావులు, అధికారుల సలహాలు తీసుకుంటామని అన్నారు. మహిళల సంక్షేమం, భద్రత విషయంలో ఎన్నో చట్టాలు ఉన్నా.. సమాజ పోకడల వల్ల కొన్నిసార్లు ఆచరణకు నోచుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు తమ హక్కులు తెలుసుకోలేని పరిస్థితి కొన్నిసార్లు ఎదురవుతోందని అంటూ, ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో మహిళలకు విద్యా, ఉపాధి ఉద్యోగ, భద్రత విషయాల్లో ఎలాంటి ఫెసిలిటీస్ ఇవ్వాలి అన్న అంశాలపై చర్చించి నివేదిక రూపొందించాలని సూచించారు. మహిళా విధానము ఎలా ఉంటే బాగుంటుంది అనే అంశంపై రౌండ్ టేబుల్ కన్ఫరెన్స్ ద్వారా అభిప్రాయాలు తెలుసుకొని, ఇక్కడ వచ్చే సలహాలు, సూచన ప్రాతిపదికగా మరోసారి త్వరలో భారీ సదస్సును నిర్వహిస్తామని సీతక్క వెల్లడించారు. ఉన్నారులు, పిల్లలు, మహిళలు ఉపాధి విద్య అంశాల్లో ప్రభుత్వం ఇంకా ఏమి చేయాల్సి ఉందో తెలుసుకుంటామని చెప్పారు. ఎన్నో ఆటంకాలను చేదించి దేశ ప్రధానిగా ఈ దేశ అభివృద్ధిలో ముద్ర వేసిన ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మహిళలు ఆత్మగౌరవంతో ఎదగాలనీ ఇందిరా మహిళా శక్తి ద్వారా మహిళల ఆర్థిక సాధికారత కోసం తమ ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. మహిళా సాధికారత కోసం ప్రభుత్వాలు చట్టాలు, విధానాలు తీసుకొచ్చుకునే విధంగా.. మీరిచ్చే సూచనలు సలహాలు ఉపయోగపడుతుందని, ఈ రౌండ్ టేబుల్ సమావేశం ఒక చర్చ మాత్రమే కాదు..భవిష్యత్తు మహిళా విధానానికి పునాది వేసే చారిత్రక ఘట్టమని స్పష్టం చేశారు. సీనియర్ ఐఏఎస్ అధికారులు శైలజా రామయ్యర్, అనిత రామచంద్రన్, దివ్య, దాసరి హరిచందనతో పాటు వివిధ రంగాల్లో ప్రముఖ మహిళా ప్రతినిధులు ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.




# జూబ్లీహిల్స్‌లో దొంగ ఓట్లతో గెలుపు

**ఎలా గెలిచారో రేవంత్‌కు తెలియదా**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**


**హైదరాబాద్,నవంబర్ 19 :** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎలా గెలిచిందో రేవంత్‌రెడ్డి అంతరాత్మకు తెలుసునని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. కర్నాటక నుంచి మనుషులను తీసుకువచ్చి దొంగ ఓట్లు వేయించారన్నారు. షేక్‌పేట, ఎర్రగడ్డలో రిగ్గింగ్‌కు పాల్పడ్డారన్నారు. రాయించి, వేయించుకున్న ఓట్లతో జూబ్లీహిల్స్‌లో గెలిచారన్నారు. తెలంగాణ భవన్‌లో బుధవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, ఇన్‌చార్జీలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ మంత్రులు హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు, మాగంటి సునీత హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, కార్యకర్తల కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలకు సంబంధించి చర్చించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మాగంటి సునీతకు బీఆర్ఎస్ అండగా నిలిచిందన్నారు. సునీతాగోపీనాథ్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యుల్లా పని చేశారన్నారు. వచ్చే కార్పొరేటర్ ఎన్నికల్లో కార్యకర్తల గెలుపు కోసం కాలికి బలపం కట్టుకొని తిరుగుతామన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడ్డాయని ఆరోపించారు. విషాదంలో ఉన్న హరీశ్‌రావు అంకితభావంతో పని చేశారని, స్థానిక ఎన్నికలే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో గెలుపు కోసం అందరి కృషి చేద్దామన్నారు. ఎవరికీ ఎలాంటి ఇబ్బంది ఉన్నా పూర్తి అండగా ఉంటామన్నారు. ఎవరికి సమస్య వచ్చినా తెలంగాణ భవన్‌కు రావొచ్చునన్నారు. డిసెంబర్‌లోగా సర్పంచ్, జిల్లా పరిషత్ ఎన్నికలు పూర్తయ్యే అవకాశం ఉందని, స్థానిక ఎన్నికలు పూర్తి కాగానే బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు చేపడుతామన్నారు. బూత్‌లవారీగా పటిష్టంగా పార్టీ కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. జూబ్లీహిల్స్‌లో 407 బూతుల్లో ఒక్కో బూత్‌కు 10 మంది చొప్పున పార్టీని పటిష్టం చేసుకోవాలన్నారు. ఎక్కడ పోగొట్టుకున్నామో అక్కడే వెతుక్కోవాలని.. ప్రజా సమస్యలపై పోరాటం ఇప్పటి నుంచే మొదలుపెట్టాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. జీహెచ్ఎంసీ ఎన్నికలకు ఇప్పటి నుంచే గ్రౌండ్ వర్క్ చేయాలన్నారు. హరీశ్‌రావు మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో అధికార పార్టీకి అనుకూలంగా ఉంటుందన్నారు. జూబ్లీహిల్స్‌లో సాంకేతికంగా మాత్రమే కాంగ్రెస్ గెలుపని.. జూబ్లీహిల్స్‌లో నైతిక గెలుపు సునీత, బీఆర్ఎస్ పార్టీదేనన్నారు. బీఆర్ఎస్ నేతలు అధైర్యపడాల్సిన అవసరం లేదని, పార్లమెంట్ ఎన్నికల్లో కేవలం 18వేల ఓట్లు మాత్రమే వచ్చాయని.. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో 75వేల ఓట్లు సంపాదించామని తెలిపారు. మైనారిటీల మద్దతు కోల్పోతున్నామని కాంగ్రెస్ గుర్తించిందని.. బీఆర్ఎస్‌కు భయపడి అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇచ్చారని, బీఆర్ఎస్‌ను చూసి కాంగ్రెస్ పార్టీ గడగడలాడిపోయిందన్నారు. కాంగ్రెస్, బీజేపీ, మజ్లిస్ ఒక వైపు, బీఆర్ఎస్ పార్టీ ఒంటరి పోరాటం చేసిందన్న హరీశ్.. అధికార దుర్వినియోగంతో గెలిచిన విషయం రేవంత్‌రెడ్డికి తెలుసునన్నారు. దుబ్బాక, హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో ఓడిపోయినా తర్వాత ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిచిందన్నారు. త్వరలోనే మళ్లీ కేసీఆర్ అధికారంలోకి వస్తారని, తమను ఇబ్బంది పెట్టిన ఎవరినీ వదిలిపెట్టమని హెచ్చరించారు. కేటీఆర్, తలసాని సహా తామంతా కలిసి కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. జీహెచ్ఎంసీ, ఇతర ఎన్నికలకు సిద్ధంగా ఉందామని హరీశ్‌రావు పిలుపునిచ్చారు.

# హిందూ మహిళలు మేల్కోవాలి

**ఆస్తులుంటే వీలునామా రాయండి**

**సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ, నవంబర్ 19:** దేశంలో హిందూ మహిళల ఆస్తులపై గత కొన్నేళ్లుగా వివాదాలు చోటుచేసుకుంటున్న వేళ సుప్రీంకోర్టు కీలక సూచన చేసింది. హిందూ మహిళ ఆస్తి కోసం పుట్టింటివారు, అత్తింటి వారు కోర్టు మెట్లు ఎక్కుతున్న ఘటనలు అనేకం జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు తాజాగా కీలక వ్యాఖ్యలు చేసింది. మహిళలు తమ మరణానంతరం ఆస్తిపై వివాదం లేకుండా ఉండాలంటే.. వారు బతికి ఉండగానే ఆస్తి ఎవరికి చెందాలనే విషయంలో స్పష్టంగా వీలునామా రాయాలని సూచించింది. మహిళకు పిల్లలు లేకపోతే ప్రస్తుత హిందూ వారసత్వ చట్టం ప్రకారం ఆమె ఆస్తి మొదటగా భర్త కుటుంబానికి వెళ్లే అవకాశం ఉంటుందని కోర్టు గుర్తుచేసింది. కానీ చాలా సందర్భాల్లో ఆస్తి విషయమై మహిళ పుట్టింటి వాళ్లకు, అత్తింటి వారికి మధ్య వివాదాలు చెలరేగుతున్నాయని పేర్కొంది. వివాహానంతరం మహిళ గోత్రం మారుతుందన్న సంప్రదాయ అంశాన్ని కూడా కోర్టు ప్రస్తావిస్తూ.. వివాహం తర్వాత మహిళపై ప్రధాన బాధ్యత భర్త కుటుంబానిదే అవుతుందని పేర్కొంది. కానీ పిల్లలు లేని మహిళల ఆస్తుల విషయంలో, విడాకులు తీసుకోకుండా భర్తకు దూరంగా ఉంటున్న మహిళల ఆస్తుల విషయంలో వివాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ కారణంగా వారసత్వ హక్కుల్లో తలెత్తే సమస్యలు పరిష్కరించేందుకు ప్రీ?లిటిగేషన్ మిడియేషన్ (మధ్యవర్తిత్వం) తప్పనిసరి చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. మధ్యవర్తిత్వంలో వచ్చే ఒప్పందాలను కోర్టు తీర్పు (డిక్రీ) గా పరిగణించాలని తెలిపింది. కొంతమంది న్యాయవాదులు ప్రస్తుత వారసత్వ చట్టంలోని సెక్షన్ 15(1)(బి) వివక్షాత్మకమని అభిప్రాయపడుతున్నారని, దాన్ని మార్చాలంటే చట్టసవరణ చేయాలని, అది పార్లమెంట్ చేయాల్సిన పని మాత్రమేనని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టంచేసింది.






# పంచాయితీ ఎన్నికలపై కసరత్తు

**నేటినుంచి 23 వరకు ఓటర్ల జాబితా సవరణలు**

**ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఆదేశాలు జారీ**

**హైదరాబాద్, నవంబర్ 19:** తెలంగాణలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ఇటీవల కేబినేట్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు ప్రారంభించింది. డిసెబర్‌లో ఎన్నికల నిర్వహణ ఉంటుందని ప్రభుత్వం వెల్లడించింది. ఈ క్రమంలో కసరత్తు మొదలయ్యింది. ఇందులో భాగంగా పంచాయతీల్లో ఓటరు జాబితా మరోసారి సవరణకు ఎస్ఈసీ షెడ్యూలు ప్రకటించింది. రాష్ట్రంలో డిసెంబరు రెండో వారంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు షెడ్యూలు వెలువడే అవకాశం ఉంది. అదే నెలాఖరులోపు పంచాయతీ ఎన్నికల ప్రక్రియ పూర్తిచేసే వీలుంది. డిసెంబరు 1 నుంచి 9 వరకు ప్రజాపాలన వారోత్సవాల తర్వాత పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు మంత్రిమండలి నిర్ణయం నేపథ్యంలో ఈ ప్రక్రియపై రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ, రాష్ట్ర ఎన్నికల సంఘం దృష్టి సారించాయి. గురువారం 20వ తేదీ నుంచి ఈనెల 23 వరకు గ్రామాల్లో ఓటర్ల జాబితాలను సవరించాలని నిర్ణయించింది. 20న ఓటర్ల దరఖాస్తులు, అభ్యంతరాల స్వీకరణ, తప్పుల సవరణ, 21న ఓటర్ల దరఖాస్తులు, అభ్యంతరాల పరిష్కారం, 23న తుది ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల ప్రచురణ ఉంటుందని ఎన్నికల సంఘం ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈమేరకు జిల్లా పంచాయతీ అధికారులకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఆదేశాలు జారీ చేశారు.సోమవారం మంత్రిమండలి భేటీలో 'స్థానిక' ఎన్నికలపై విస్తృతంగా చర్చ జరిగింది. రిజర్వేషన్ల అమలు, రాష్ట్ర హైకోర్టు, సుప్రీంకోర్టు ఆదేశాలు, న్యాయనిపుణుల సలహాలపై పంచాయతీరాజ్‌శాఖ నివేదిక ఇవ్వగా దానిపై మంత్రులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈనెల 24న హైకోర్టులో విచారణ గురించి చెప్పారు. మార్చి 31లోపు పంచాయతీ ఎన్నికలను పూర్తి చేస్తేనే కేంద్ర ఆర్థిక సంఘం నుంచి నిధులు విడుదలయ్యే అవకాశం ఉందన్నారు.

# లొంగుబాటుకు ఎన్నో అవకాశాలు ఇచ్చాం: బండి




**కరీంనగర్, నవంబర్ 19:** నక్సలైట్లు అడవుల్లో చనిపోతుంటే.. అర్బన్ నక్సల్స్ పదవులు అనుభవిస్తున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ మరోమారు తీవ్రంగా వ్యాఖ్యానించారు. అమాయక నక్సలైట్లను రెచ్చగొట్టి వాళ్ల చావులకు కారకులయ్యారని విమర్శించారు. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌లో ఆయన మాట్లాడారు. నక్సల్స్ లొంగిపోవాలని పదేపదే కేంద్రం హెచ్చరిస్తూ వచ్చిందన్నారు. వారు జనజీవన స్రవంతిలో కలిస్తే మంచి భవిష్యత్ ఉండేదన్నారు. కానీ కొందరు పెడచెవిన పెట్టారని అన్నారు. నక్సలైట్లు చనిపోతే వాళ్ల తల్లిదండ్రులు, కుటుంబసభ్యుల గుండెకోత మీకేం తెలుసు? నక్సలైట్ల తుపాకీని సమర్థించిన వారు కూడా నేరస్థులేనని అన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షాది మాటంటే మాటే. మార్చిలోపు మావోయిజాన్ని పూర్తిగా అంతమొందిస్తాంఅని బండి సంజయ్ అన్నారు. ఆ మేరకు నక్సలిజం అంతం అవుతుందన్నారు. వారికి ప్రజల మద్దతు లేదన్నారు.

# ఇస్లాంలో బలిదానానికి తావులేదు

**ఉమర్‌ది ముమ్మాటికీ ఉగ్రవాదమే ● ఎక్స్ వేదికగా తీవ్రంగా ఖండించిన ఓవైసీ**

**హైదరాబాద్, నవంబర్ 19:** ఎర్రకోటవద్ద ఆత్మాహుతి దాడికి పాల్పడిన డాక్టర్ ఉమర్ నబీ వీడియోలో ఆత్మాహుతి దాడిని బలిదాన ఆపరేషన్‌గా అతడు అభివర్ణించారు. అయితే, ఉమర్ వ్యాఖ్యలను ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తీవ్రంగా ఖండించారు. ఇస్లాంలో ఆత్మహత్య, అమాయకులను చంపడం ఘోరమైన పాపమని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. 'ఢిల్లీ పేలుళ్ల నిందితుడు ఉమర్ నబీ ఆత్మాహుతి బాంబు దాడిని సమర్థిస్తున్న వీడియో ఒకటి ప్రచారంలో ఉంది. సూసైడ్ బాంబింగ్ గురించి అందరూ తప్పుగా అర్థం చేసుకుంటారని.. వాస్తవానికి అదొక బలిదాన ఆపరేషన్‌గా అతడు అభివర్ణించారు. అయితే, ఇస్లాంలో ఆత్మహత్య, అమాయకులను చంపడం ఘోరమైన పాపం. ఇలాంటి చర్యలు దేశ చట్టాలకు కూడా పూర్తి విరుద్ధం. దీన్ని తప్పుగా అర్థం చేసుకోవడానికి ఏమీ లేదు. ఇది ముమ్మాటికే ఉగ్రవాదమే' అని ఒవైసీ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. మరోవైపు దేశ రాజధాని సమీపంలో పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకోవడం, ఢిల్లీ పేలుడుతో ముడిపడి ఉన్న ఉగ్రవాద మాడ్యూల్‌పై ఒవైసీ కేంద్రాన్ని ప్రశ్నించారు. 'గత ఆరు నెలల్లో స్థానిక కశ్మీరీలు ఎవరూ ఉగ్రవాద సంస్థల్లో చేరలేదని ఆపరేషన్ సిందూర్, మహదేవ్ సమయంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంటుకు తెలిపారు. మరి ఈ గ్రూపు ఎక్కడి నుంచి వచ్చింది..?' అంటూ ఆయన నిలదీశారు. ప్రస్తుతం ఒవైసీ ట్వీట్ వైరల్ అవుతోంది.

# సింగరేణి భవన్ వద్ద కవిత ఆందోళన



**హైదరాబాద్, నవంబర్ 19:** నాంపల్లిలోని సింగరేణి భవన్ వద్ద ఆందోళనకు దిగిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాల్ని పునరుద్ధరించాలని కోరుతూ తెలంగాణ జాగృతి, హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో సింగరేణి భవన్ ముట్టడికి యత్నించారు. సింగరేణి సమస్యలను పరిష్కరించలేని అసమర్థ ప్రభుత్వమని దుయ్యబట్టారు. కార్మికుల కోసం మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈక్రమంలో.. కవితతో పాటు హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, అధ్యక్షుడు తిప్పారపు సారయ్య సహా పలువురు నాయకులను నాంపల్లి పోలీసులు అదుపులోకి తీసుకుని ఠాణాకు తరలించారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..





సంపాదకీయం

# కాలం గర్భంలోకి మావోయిస్ట్ పార్టీ!

మావోయిస్టుల చరిత్ర ముగిసినట్లుగానే భావించాలి. ఉవ్వెత్తున ఎగిసిన పీపుల్స్‌వార్ ఇప్పుడు గతచరిత్రగా మిగిలిపోయింది. ప్రజలతో సంబంధాలు, ప్రజల సమస్యలపై పోరాటం ఉన్నంత వరకు వారు బలంగా ఉన్నారు. ప్రజల అండదండ ఉన్నంత వరకు ఉద్యమం బలంగా సాగింది. కానీ కేవలం అడవికే పరిమితమై, ప్రజలకు దూరమైన నేపథ్యంలో వారికి అండదండలు కరువయ్యాయి. కొండపల్లి సీతారామయ్య మొదలు, గణపతి వరకు పీపుల్స్‌వార్ ఉండగా బలమైన విప్లవపార్టీగా వెలుగొందింది. అలాగే గ్రామస్థాయిలో ప్రజల మన్ననలు పొందింది. ప్రజల సమస్యలపై నిలదీసేలా ఉద్యమాన్ని నిర్మించింది. రాజకీయ నాయకులు గ్రామాలకు వెళ్లాలంటేనే భయపడేలా చేసింది. భూకమందులు పారిపోయి పట్టణాలకు చేరారు. రైతులకు అండగా నిలిచారు. మొత్తంగా సమస్యలపై ప్రజల్లో చైతన్యం తీసుకుని రావడం, వారికి మేం అండగా ఉన్నామని చెప్పడం ద్వారా బలమైన విప్లవపార్టీగా నిలిచింది. కానీ ప్రజలతో దూరం అయినందున క్రమంగా పార్టీ బలహీనపడుతూ వచ్చింది. అంతెందుకు మావోయిస్ట్ పార్టీగా మారిన తరవాతనే దాని పతనం ప్రారంభమయ్యింది. గ్రామాల్లో మొదలు పట్టణాల్లో కూడా మావోలు దందాలు మొదలు పెట్టారు. కేవలం దందాలు చేసి బెదరించుకునే బ్యాచ్‌గా మారింది. పట్టణాల్లో మావో అగ్రనేతల విలాసాలు బయట పడ్డాయి. పోలీసులకు దొరికిపోయారు. కొందరు ఎన్‌కౌంటర్ అయ్యారు. ఇలా ఆ పార్టీలో కల్చర్ మారింది. ప్రజల పక్షాన పోరాడాలన్న లక్ష్యం పోయింది. దీనికితోడు ప్రపంచం మారుతోంది. అడవుల్లో ఉండి పోరాడేందుకు ఎవరు కూడా సిద్దంగా లేరు. ఎవరికి వారు తమ కెరీర్ కోసం చదువులను కొనసాగించారు. ఒకప్పుడు డాక్టర్లు, ఇంజనీర్లు వంటి వారు పీపుల్స్‌వార్‌కు ఆకర్శితులయ్యారు. కానీ ఇప్పుడా పరిస్థితి లేదు. సిద్దాంతాలకు ఆకర్శితమై పోరాడే వారు లేరు. ప్రజలు ఏదో పనిచేసుకుని బతికేందుకే సిద్దంగా ఉన్నారు. విదేశీ విద్య అందు బా టులోకి రావడంతో యువత విదేశాల బాట పట్టింది. ఇలా రిక్రూట్‌మెంట్లు ఆగిపోయాయి. ఉన్నవారు అడవులకు పరిమితం అయ్యా రు. అలాగే పోలీస్ నిర్బంధం వల్ల పార్టీ విస్తరణ అన్నది లేకుండా పోయింది. మొత్తంగా ఒకప్పుడు పీపుల్స్‌వార్‌గా ఉన్న పార్టీ క్రమేణా ప్రాభవం కోల్పోయి మావోయిస్ట్ పార్టీగా మరింత పతనం అయ్యింది. అగ్రనేతల దూరదృష్టి లోపం, విభేదాలు, లొంగుబాట్లు ఇలా అంతా కలసి నిర్వీర్యం అయ్యింది. దీనికితోడు పోలీస్ నిర్బంధం పెరిగింది. గతంలో కూడా నిర్బంధం ఉన్నా ప్రజలు తమ కడుపులో పెట్టుకుని దాచుకున్నారు. ఇకపోతే నమ్ముకున్న గిరిజనులను ఇన్‌ఫార్మర్ల పేరుతో మట్టుపెట్టారు. కితాతక హత్యలకు పాల్పడ్డారు. గొడ్డలితో నరికి వేయడం,కాళ్లూ చేతులు నరకడం వంటి కిరాతక చర్యలకు పాల్పడ్డారు. పోలీసులు ఎంతగా హింసకు పాల్పడ్డారో అంతకు మించి అన్నట్లుగా నక్సల్స్ హింససాగింది. వారి పతనావస్థకు ఇవన్నీ కారణాలుగానే చూడాలి. తాజాగా హిడ్మా ఎన్‌కౌంటర్‌తో అగ్రనేతలంతా మట్టికరిచినట్లే. కొందరు లొంగిపోయారు. మరికొందరు నేలకొరిగారు. ఇటీవల మల్లోజుల తదితర అగ్రనేతలు లొంగిపోవడం కూడా ఎన్‌కౌంటర్ల నుంచి తప్పించు కునేందుకే అని వేరుగా చెప్పనక్కరలేదు. ఇన్నేళ్ల సుదీర్ఘ పోరాటంలో మావోయిస్టులు సాధించిందేమీ లేదు. వేలాదిమందిని వారు పొట్టన పెట్టుకున్నారు. అలాగే వేలాదిమంది మావోలు కూడా మృత్యువాత పడ్డారు. చివరకు ఉద్యమపార్టీ సాధించింది సున్నా అనే చెప్పాలి. మారేడిమిల్లిలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ అగ్రనేత హిడ్మాతో పాటు ఐదుగురు చనిపోయిన క్రమంలో ప్రతి ఒక్కరూ అవలోకన చేసుకోవాలి. అడవుల బాట పట్టిన మావోల కారణంగా ఎందరో జీవితాలు నాశనం అయ్యాయి. ఎందరో తమ వృత్తిని, చదువును వదిలి పోరాటంలో దూకడంతో కుటుంబాలను రోడ్డున పడేశారు. వందలాదిమంది తల్లిదండ్రులకు గర్భశోకం మిగిల్చారు. తాజాగా మారేడిమిల్లిలో జరిగిన హిడ్మా ఎన్‌కౌంటర్‌లో తప్పించుకున్న ఆరుగురు కూడా హతమయ్యారని అధికారులు వెల్లడించారు. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి దేవ్ జీ ఎన్‌కౌంటర్‌లో మరణించాడని వస్తున్న సమాచారాన్ని పోలీసులు ఖండించారు. అయితే పోలీసులు పట్టుబట్టి అడవులను జల్లెడ పడుతున్నారు. దీంతో వారు తప్పించుకునే పరిస్థితి లేకుండా పోయింది. అందుకే పోలీస్ తూటాలకు నేలకొరగక తప్పడం లేదు. పీపుల్స్‌వార్ ఒక సిద్దాంతం కోసం ఆవిర్భవించింది. ఒక నిబద్దతో పనిచేసింది. ప్రజల సమస్యలపై పోరాటం, రాజకీయ అవినీతిపై నిక్కచ్చిగా పోరాడింది. ప్రజలకు అండగా నిలిచింది. పెత్తందార్లు భరతం పట్టింది. అక్రమాలను నిలదీసింది. భూస్వామ్య విధానాలపై పోరాడింది. కానీ అవేవీ ఇప్పుడు నిలవలేదు. పీపుల్స్‌వార్ ఉన్నంత కాలం గ్రామస్థాయిలో కొంత భయం ఉండేది. ఎక్కడ వారికి తెలిస్తే తమను చంపేస్తారేమో అన్న భయం ఉండేది. అయితే ఇన్నేళ్ల పోరాటంలో ఏం సాధించారన్నది ప్రశ్న. ఈ ప్రశ్న ప్రతి ఒక్కరూ వేసుకోవాలి. పాటలు, రెచ్చగట్టే ప్రసంగాలతో అప్పట్లో మావోల్లో చేరడానికి చాలామంది వచ్చేవారు. పశువుల కాపరులు కూడా దళాల్లో చేరారు. ఇప్పుడా పరిస్థితి లేదు. రాజ్యం ఎప్పుడూ బలవంతమనైదని గుర్తించాలి. ప్రజల అండకూడా లేకపోవడంతో మావోల అణచివేత ప్రభుత్వాలకు సులువుగా మారింది. కాలానుగుణంగా టెక్నాలజీ మారింది. యువత కెరీర్ కోసం దేశం విడిచి పోతున్నారు. చదువుకోకుండా మావోల్లో చేరేందుకు ఎవరు కూడా సిద్దంగా లేరు. ఈ పరిణామాలన్నీ మావోలు బలహీనపడడానికి కారణం అయ్యాయి. వెరసి మావోయిస్టులను ఏరిపారేయడం ప్రభుత్వాలకు సులువుగా మారింది. ఇకపోతే ఆధునిక కాలంలో మారిన పరిస్థితుల్లో మావోల పాత్ర కూడా లేకుండా పోయింది. అందుకే క్రమేపీ వారి ప్రాబల్యం తగ్గడంతో పాటు, అంతర్ధానానికి కారణమయ్యింది. అందుకే వారి పోరాటాలకు ఆదరణ లేకుండా పోయింది. నిజానికి వారు పోరాడుతున్నది కూడా ఏమీ లేదు. అలాంటప్పుడు వారు అడవుల్లో ఇంకా ఉండడం దండగ. ఉన్నవారు లొంగిపోతే ప్రాణాలైనా దక్కుతాయి. అడవిలో ప్రశాంతత ఉంటుంది. సిద్దాంతలకు విలువ లేనప్పుడు అది ఏ పార్టీ అయినా పతనం కావాల్సిందే. రాజకీయ పార్టీ అయినా, పీపుల్స్ పార్టీ అయినా చరిత్రలో కనుమరుగు కావాల్సిందే. ఇప్పుడు అదే జరుగుతోంది.

# అందరినీ ప్రేమించు.. అందరినీ సేవించు

## ఆయన భౌతికంగా లేకున్నా మనతోనే ఉన్నారు

## ఆయన సేవలు చిరస్థాయిగా నిలిచాయి

## సత్యసాయి శత జయంత్యుత్సవాల్లో ప్రధాని



**పుట్టపర్తి, నవంబర్ 19:** సత్యసాయి జయంత్యుత్సవాల్లో పాల్గొనడం తన అదృష్టమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. పుట్టపర్తిలో నిర్వహించిన సత్యసాయి శత జయంత్యుత్సవాలకు ఆయన హాజరై మాట్లాడారు. విశ్వప్రేమకు ప్రతిరూపంగా సత్యసాయి జీవించారు. భౌతికంగా బాబా లేకున్నా... ఆయన ప్రేమ మనతోనే ఉంది. సత్యసాయి బోధనల ప్రభావం దేశమంతా కనిపిస్తోంది. కోట్ల మంది ఆయన భక్తులు మానవ సేవ చేస్తున్నారు. సత్యసాయి ప్రేమ సూత్రాలు ఎందరినో ఆలోచింపజేశాయన్నారు. బాబా బోధనలు లక్షల మందికి మార్గం చూపాయి. 'అందరినీ ప్రేమించు.. అందరినీ సేవించు'.. ఇదే ఆయన నినాదం. చాలా మంది జీవితాలను సత్యసాయి సమూలంగా మార్చేశారు. లక్షల మందిని సేవామార్గంలో నడిపించారు. ప్రజల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. తాగునీరు, వైద్యం, విద్య వంటి రంగాల్లో విశిష్ట సేవలు అందించారు. పుట్టపర్తి పవిత్ర భూమిలో ఏదో మహత్తు ఉంది. సత్యసాయి సంస్థలన్నీ ఇలాగే ప్రేమను పంచుతూ వర్థిల్లాలని మోదీ అన్నారు. అంతకు ముందు సత్యసాయి జీవితం, బోధనలు, సేవల స్మారకార్థంగా రూపొందించిన రూ.100 నాణెం, 4 తపాలా బిళ్లలను ప్రధాని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి లోకేశ్, క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్,నటి ఐశ్వర్యారాయ్ తదితరులు పాల్గొన్నారు. పుట్టపర్తికి రావడం ఎంతో సంతోషంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. సత్యసాయి జయంతి వేడుకల్లో పాల్గొనడం తన అదృష్టమని పేర్కొన్నారు. సత్యసాయి బాబా బోధనలు ఎంతోమందికి మార్గం చూపాయని కొనియాడారు.ప్రేమ, శాంతితో కూడిన వసుదైక కుటుంబ భావన సత్యసాయిదని తెలిపారు. విశ్వశాంతి, విశ్వసేవను బాబా మనకు చాటి చెప్పారని అన్నారు. మానవ జీవితంలో సేవ చాలా ముఖ్యమని సత్యసాయి చెప్పారని గుర్తుచేశారు. అందరినీ ప్రేమించాలి.. అందరికీ సేవ చేయాలి.. ఇదే బాబా నినాదమని వివరించారు. గుజరాత్ భూకంపం వచ్చినప్పుడు బాబా సేవాదళ్ సేవలందించిందని గుర్తుచేశారు. పేదలకు ఎప్పుడు ఆపద వచ్చినా.. బాబా సేవాదళ్ ఆదుకుంటుందని ప్రశంసించారు. తాగునీరు, వైద్యం, విద్య వంటి రంగాల్లో విశిష్ట సేవలందించారనిపేర్కొన్నారు.

### సర్వమానవ సంక్షేమమే బాబా ధ్యేయం

విశ్వశాంతి, సర్వమానవ సంక్షేమమే సత్యసాయి బాబా మార్గమని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. భూమిపై మనకు తెలిసిన.. మనం చూసిన దైవస్వరూపం సత్యసాయిబాబా అని కొనియాడారు. పుట్టపర్తిలో నిర్వహించిన సత్యసాయి శత జయంత్యుత్సవాల్లో చంద్రబాబు మాట్లాడారు. ప్రధాని మోదీ, డిప్యూటీ సీఎం పవన్, పలువురుమంత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కేవలం ఆధ్యాత్మికతకే పరిమితం కాకుండా, ఆస్పత్రులు, నీటి ప్రాజెక్టులు, సేవా సంస్థలు ద్వారా వేలాది మందికి ప్రాణాధారం అయ్యారని తెలిపారు. భక్తులపై అపారమైన ప్రేమ చూపిన సత్యసాయి బాబా, వారిని ఎల్లప్పుడూ 'బంగారూ' అని పిలిచేవారని సీఎం గుర్తుచేశారు. అది ఆయన హృదయపూర్వక ప్రేమకు ప్రతీక అని వ్యాఖ్యానించారు. 'సత్యసాయి సిద్దాంతం అందరూ అర్థం చేసుకోవాలి' సూచించారు.. ప్రపంచమంతా ప్రేమను పంచారు.. విదేశాలకు వెళ్తే చాలా మంది ఆయన గురించి చెబుతారని తెలిపారు.. 1600 గ్రామాల్లో 30 లక్షల మందికి తాగునీరు అందించారిన గుర్తించారు.. ఏకంగా 102 విద్యాలయాలు నెలకొల్పారు.. ఎన్నో వైద్యాలయాలు స్థాపించారని.. ఏకంగా 140 దేశాల్లో 200 కేంద్రాల్లో సత్యసాయి ట్రస్ట్ సేవలందిస్తోందని తెలిపారు సీఎం నారా చంద్రబాబు నాయుడు..

### బాబా సేవలు చిరస్మరణీయం: ఐశ్వర్యా రాయ్

సత్యసాయి శతజయంతికి తనను ఆహ్వానించడం గౌరవంగా భావిస్తున్నానని నటి ఐశ్వర్య రాయ్ బచ్చన్ పేర్కొన్నారు.. సత్యసాయి బోధనలు ప్రపంచానికి మార్గదర్శనం చేశాయన్నారు.. సత్యసాయి ట్రస్ట్ ఎన్నో విద్యా సంస్థలు పెట్టి పేదలకు ఉచిత విద్య అందిస్తోందని కొనియాడారు. తాజాగా సత్యసాయి శతజయంతి ఉత్సవ కార్యక్రమంలో ఐశ్వర్యరాయ్ ప్రసంగించారు. ప్రజలకు సత్యసాయి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. సత్యసాయి జన్మించి వందేళ్లు గడిచింది. ఆయన భౌతికంగా మనతో లేకపోయినా.. లక్షలాది మంది గుండెల్లో ఎప్పుడూ కొలువై ఉంటారు. బాబా నేర్పిన పాఠాలు అందరికీ ఆదర్శనీయమన్నారు. సత్యసాయి బాబా ఆచరించిన విధానాలు ఎప్పటికీ మనతోనే ఉంటాయన్నారు. ఆయన ఎప్పుడూ ఒక మాట చెప్పేవారు. 'నిజమైన నాయకత్వం అంటే భగవంతుడికి, ప్రజలకు సేవ చేయడం' అని వివరించేవారని గుర్తు చేసుకున్నారు. సత్యసాయి ఛారిటీ చేస్తున్న సేవలను కొనియాడుతూ.. ఈ ఛారిటీ ద్వారా వేలాది మంది విద్యార్థులకు ఉచితంగా విద్య అందుతోందని తెలిపారు. సత్యసాయి ట్రస్ట్ ద్వారా నెలకొన్న సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల్లో వందలాది మంది పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందుతున్నాయన్నారు.

## పీఎం కిసాన్ నిధులు విడుదల చేసిన మోడీ

**చెన్నై, నవంబర్ 19:** రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం- కిసాన్ నిధులు విడుదలయ్యాయి. ఈ పథకం కింద 21వ విడత నిధులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తమిళనాడులోని కోయంబత్తూరులో నిర్వహించిన ఓ కార్యక్రమంలో విడుదల చేశారు. దేశవ్యాప్తంగా తొమ్మిది కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.18వేల కోట్లకు పైగా నిధులు జమకానున్నాయి. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం 2019 ఫిబ్రవరి 24న ప్రారంభమైంది. పీఎం కిసాన్ పథకం కింద దేశవ్యాప్తంగా కోట్లాది రైతు కుటుంబాలకు లబ్ది చేకూరుతోంది. ఇప్పటి వరకు 20 విడతల్లో రూ.3.70 లక్షల కోట్లకు పైగా నేరుగా వారి ఖాతాల్లో జమ చేశారు. భూమి వివరాలు పోర్టల్‌లో నమోదై ఉండి, బ్యాంకు ఖాతా ఆధార్‌తో లింక్ అయి ఉన్న రైతులకు పథకం ప్రయోజనాలు అందుతున్నాయి.

# విరాళ రూపంలో 415 కోట్లు వసూలు

## అక్రమంగా నిధులు సమీకరించినట్లు ఆరోపణలు

## కస్టడీకి అల్ ఫలాహ్ వర్సిటీ గ్రూపు చైర్మన్ సిద్దిక్

## విచారణలో పలు కీలక ఆధారాల సేకరణ



**న్యూఢిల్లీ, నవంబర్ 19:** అల్ ఫలాహ్ గ్రూపు చైర్మన్ జావద్ అహ్మద్ సిద్ధిక్‌కు విరాళాల రూపంలో 415 కోట్లు అందినట్లు ఈడీ పేర్కొన్నది. తన ట్రస్టుకు చెందిన విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థుల నుంచి అక్రమ రీతిలో ఆ నిధులను సమీకరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. గల్ఫ్‌లో ఫ్యామిలీ సభ్యులు స్థిరపడడం వల్ల అక్కడికి పారిపోయే ఆలోచనలో ఆయన ఉన్నట్లు తెలిసింది. ఫరీదాబాద్‌లో రోజంతా జరిగిన తనిఖీల తర్వాత అల్ ఫలాహ్ వర్సిటీ గ్రూపు చైర్మన్ సిద్ధిక్‌ను కస్టడీలోకి తీసుకున్నారు. ఈనెల 10వ తేదీన జరిగిన ఎర్రకోట కారు పేలుడు ఘటనతో వర్సిటీకి లింకు ఉన్న కారణంగా ఆ కోణంలో దర్యాప్తు ముమ్మరం చేశారు. 13 రోజుల పాటు ఈడీ కస్టడీకి ఆయన్ను అప్పగించారు. తప్పుడు అక్రెడిటేషన్, గుర్తింపు చూపిస్తూ విద్యార్థులు, పేరెంట్స్ నుంచి ఆ వర్సిటీ భారీగా వసూళ్లకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆ రూపంలోనే 415 కోట్లు సేకరించినట్లు తెలుస్తున్నది. పరారీ అయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో అతన్ని కస్టడీలోకి తీసుకుంటున్నట్లు ఈడీ పేర్కొన్నది. 1990 నుంచి అల్ ఫలాహ్ వర్సిటీ అంచలంచెలుగా ఎదిగిందని, ఇప్పుడు ఓ పెద్ద విద్యాసంస్థగా మారినట్లు తెలిపింది. అల్-ఫలా యూనివర్సిటీపై మంగళవారం ఈడీ అధికారులు దాడులు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో యూనివర్సిటీ తప్పుడు అక్రిడిటేషన్ ఆధారంగా విద్యార్థుల నుంచి మొత్తం రూ.415.10 కోట్లు వసూలుచేసినట్లు ఈడీ అధికారులు వెల్లడించారు. ఫీజుల రూపంలో వచ్చిన ఆదాయాన్ని స్వచ్ఛంద విరాళంగా చూపినట్లు గుర్తించామన్నారు. ఎటువంటి గుర్తింపు లేకుండానే విశ్వవిద్యాలయాన్ని నిర్వహిస్తూ.. ఫీజులు వసూలుచేస్తున్నట్లు ఆరోపించారు. విశ్వవిద్యాలయానికి చెందిన ప్రధాన కార్యాలయంతో పాటు సంస్థ ట్రస్టీల ప్రాంగణంలో దాడుల అనంతరం మనీలాండరింగ్ కేసులో ఈడీ అధికారులు విశ్వవిద్యాలయం ఛైర్మన్ జావెద్ అహ్మద్ సిద్దిఖీని అరెస్టు చేసి ప్రశ్నిస్తున్నారు. సోదాల్లో రూ.48 లక్షలకు పైగా నగదు, డిజిటల్ పరికరాలు, డాక్యుమెంటరీ ఆధారాలు లభ్యమైనట్లు తెలిపారు. 2014-15 నుంచి 2024-25 ఆర్థిక సంవత్సరాల వరకు ఉన్న విశ్వవిద్యాలయ ఆదాయ పన్ను రిటర్నులలో ఫీజుల రూపంలో వచ్చిన ఆదాయాన్ని స్వచ్ఛంద విరాళంగా చూపిస్తున్నట్లు గుర్తించారు. అక్రమంగా సంపాదిస్తున్న ఈ నిధులను ఎక్కడికి మళ్లిస్తున్నారనే విషయంపై దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఇటీవల ఫరీదాబాద్‌లో ఉగ్ర మాడ్యూల్‌ను అధికారులు చేధించిన సంగతి తెలిసిందే. మాడ్యూల్‌లోని వ్యక్తులకు ఈ యూనివర్సిటీతో సంబంధాలు ఉన్నట్లు బయటపడింది. దీంతో దీని పేరు ప్రముఖంగా వినిపిస్తుంది. మాడ్యూల్‌తో సంబంధాలు బయటపడిన తర్వాత ఇండియన్ యూనివర్సిటీల సంఘం అల్-ఫలా విశ్వవిద్యాలయం సభ్యత్వాన్ని రద్దు చేసింది. ఈక్రమంలో దిల్లీ పోలీసులు యూనివర్సిటీలపై రెండు వేర్వేరు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. ఫోర్జరీ, మోసం పేరిట ఇవి నమోదయ్యాయి. మరోవైపు.. విశ్వవిద్యాలయానికి న్యాక్ షోకాజ్ నోటీసులు ఇచ్చింది. విద్యాసంస్థ వెబ్‌సైట్‌లో గుర్తింపు గురించి తప్పుడు సమాచారం ప్రచురించినందుకు గానూ ఇవి జారీ చేసినట్లు తెలిపింది.




# అన్ క్లెయిమ్డ్ డిపాజిట్లకు ఇక మోక్షం

## బ్యాంకులో వివరాలు సమర్పించి పొందవచ్చు

**ముంబై, నవంబర్ 19:** బ్యాంకులు, లేదా నాన్ బ్యాంకింగ్ సంస్థల్లో మదుపు చేసి మర్చిపోయిన, లేదా మిగులు సొత్తు మీకు దక్కే ఛాన్స్ ఇప్పుడు వచ్చింది. కేంద్రం ఇటీవల ఈ సొమ్ములు తీసుకునేందుకు చాలా సులువైన వెసులుబాటు కల్పిస్తోంది. ఈ సొత్తుకు మీరు హక్కుదారులు, లేదా వారసులైన ఎడల నిరూపయోగంగా బ్యాంకుల్లో ఉండిపోయిన సదరు సొమ్ములు చాలా సులభంగా మీ చేతికి వస్తాయి. బ్యాంకుల్లో మిగిలిన చిన్న మొత్తాలు, డిపాజిట్లు, ఇలా ఎన్నో వివరాల గురించి చాలా మందికి తెలియక పోవడంతో అవి అలాగే ఉండిపోయాయి. భారత రిజర్వ్ బ్యాంక్ ప్రకారం, బ్యాంకు ఖాతాల్లో 10 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం అలా మిగిలిన డబ్బులు 'అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లు'గా పరిగణించబడతాయి. ఇవి సేవింగ్స్, కరెంట్ అకౌంట్లు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, రికరింగ్ డిపాజిట్లు, లోన్ బ్యాలెన్స్‌లు, చెక్‌లు, ట్రాన్స్‌ఫర్లు, ప్రీపెయిడ్ కార్డుల్లో మిగిలిన మొత్తాలు లేదా విదేశీ కరెన్సీ డిపాజిట్లు కూడా ఉండవచ్చు. ఇటువంటి మొత్తాలు బ్యాంకులు నెలవారీగా సమీక్షించి, డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్ ఫండ్‌కి బదిలీ చేస్తాయి. ఈ సొమ్ములే ఇప్పుడు అర్హులైన వారికి అందజేసేందుకు మోదీ సర్కారు చర్యలు చేపట్టింది. దీనికి సంబంధించి గత నెలలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా ఒక ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. ఈ పక్రియ చాలా సులభం, ఇంకా వేగవంతం కూడా. మీ బ్యాంకు ఖాతా వివరాలను చూసుకోండి. బ్యాంకు వెబ్‌సైట్ లేదా యాప్‌లో లాగిన్ అయి, పాత ఖాతాలు లేదా మెచ్యూరిటీ పూర్తయిన ఈఆలను తనిఖీ చేయండి. ఖీఃఎ వెబ్‌సైట్‌లో ఆఇం సెక్షన్‌లో కూడా మీరు చెక్ చేయవచ్చు. లేని పక్షంలో బ్యాంకు బ్రాంచ్‌లో సహాయం తీసుకోచ్చని ఆర్‌బిఐ సూచించింది.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల్ వార్తలుగా..
గురువారం 20 నవంబర్ 2025 కరీంనగర్




# జిగురుగా ఉంటాయని చామ దుంపలను తినడం లేదా..?

## అయితే అనేక లాభాలను మీరు కోల్పోయినట్లే..!

మార్కెట్‌లో మనకు అనేక రకాల దుంపలు అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో చామ దుంపలు కూడా ఒకటి. ఇవి జిగురుగా ఉంటాయి. కనుక చాలా మంది వీటిని తినేందుకు అంతగా ఇష్టపడరు. కానీ చామదుంపలతో పులుసు, టమాటా కర్రీ చేస్తే ఎంతో రుచిగా ఉంటాయి. చాలా మంది ఈ కూరలను ఇష్టంగా తింటారు. అయితే వాస్తవానికి చామ దుంపలు ఇతర దుంపల కన్నా భిన్నమైనవి. ఇవి అనేక పోషకాలను కలిగి ఉంటాయి. మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. చామ దుంపలను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. ఈ దుంపలను తినడం వల్ల ఫైబర్ సమృద్ధిగా లభిస్తుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. మలబద్దకం తగ్గేలా చేస్తుంది. జీర్ణ సమస్యలు ఉన్నవారు తరచూ ఈ దుంపలను తింటుంటే ఫలితం ఉంటుంది.

**షుగర్ లెవల్స్ తగ్గేందుకు..**

చామ దుంపల్లో రెసిస్టెంట్ స్టార్చ్ అధికంగా ఉంటుంది. అందువల్ల ఇది ప్రీ బయోటిక్ ఆహారంగా పనిచేస్తుంది. కనుక ఈ దుంపలను తింటుంటే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. జీర్ణ సమస్యలు రాకుండా చేస్తుంది. అలాగే రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. అనారోగ్య సమస్యలు రాకుండా చూస్తుంది. చామ దుంపలలో ఫైబర్, రెసిస్టెంట్ స్టార్చ్ అధికంగా ఉంటాయి. కనుక ఈ దుంపలు ఇతర దుంపల్లాగా షుగర్ లెవల్స్‌ను పెంచవు. ఈ దుంపల గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ కూడా తక్కువగా ఉంటుంది. కనుక డయాబెటిస్ ఉన్నవారు ఎలాంటి భయం లేకుండా ఈ దుంపలను తినవచ్చు. పైగా ఈ దుంపల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ షుగర్ లెవల్స్‌ను తగ్గించేందుకు దోహదం చేస్తాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది.

**హైబీపీ ఉన్నవారికి..**


చామ దుంపల్లో పొటాషియం అధిక మెత్తంలో ఉంటుంది. ఇది శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీని వల్ల రక్త నాళాలు వెడల్పుగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. ఈ దుంపలను తినడం వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. రక్తనాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీంతో హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. ఈ దుంపల్లో ఉండే సంక్లిష్టమైన పిండి పదార్థాల కారణంగా వీటిని తింటే శరీరానికి శక్తి నిరంతరం లభిస్తూనే ఉంటుంది. దీని వల్ల శరీరంలో శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. ఉత్సాహంగా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. బద్దకం పోతుంది. నీరసం, అలసట తగ్గుతాయి.

**బరువు తగ్గేందుకు..**

అధిక బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఈ దుంపలు మేలు చేస్తాయి. సాధారణంగా దుంపలు అంటే బరువు పెంచుతాయి అని అనుకుంటారు. కానీ చామ దుంపలు మాత్రం బరువును తగ్గిస్తాయి. ఈ దుంపల్లో ఉండే ఫైబర్ కారణంగా కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇలా బరువు తగ్గడం తేలికవుతుంది. కనుక బరువు తగ్గాలనుకునే వారు తరచూ చామ దుంపలను తింటుంటే ఉపయోగం ఉంటుంది. ఇక ఈ దుంపల్లో అనేక పోషకాలు ఉంటాయి. వీటిల్లో అధికంగా ఉండే విటమిన్ ఇ యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది. చర్మ కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తుంది. దీని వల్ల చర్మంపై ఉండే ముడతలు తగ్గిపోతాయి. వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. యవ్వనంగా కనిపిస్తారు. అలాగే ఈ దుంపల్లో అనేక రకాల బి విటమిన్లు ఉంటాయి. ఇవి శరీరంలో జీవక్రియలు సక్రమంగా నిర్వహించబడేందుకు, రోగాలు రాకుండా ఉండేందుకు సహాయం చేస్తాయి. ఇలా చామ దుంపలను తరచూ తింటుండడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.



# రోజూ 15 నిమిషాల పాటు నవ్వితే..



## ఎన్ని అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతాయో తెలుసా..?

ప్రస్తుత ఆధునిక యుగంలో సగటు మనిషి నిత్యం అనేక ఒత్తిళ్లకు గురవుతున్నాడు. నిత్యం ఉదయం నిద్ర లేచిన దగ్గర్నుంచి రాత్రి మళ్లీ నిద్రించే వరకు అనేక రకాలుగా వివిధ రకాల సమస్యలతో సతమతం అవుతున్నాడు. ప్రస్తుతం సగటు మనిషి యాంత్రిక జీవితాన్ని గడుపుతున్నాడు. దీనికి తోడు ఒత్తిడి అధికంగా ఉంటోంది. ఆందోళన, డిప్రెషన్ వంటి మానసిక సమస్యలు ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. దీని వల్ల అనేక రోగాల బారిన పడుతున్నారు. అయితే ఈ సమస్యలన్నింటికీ ఒకే ఒక్కటి ఔషధంగా పనిచేస్తుందని వైద్యులు చెబుతున్నారు. అదే.. నవ్వు. నవ్వడం వల్ల అనేక లాభాలు ఉంటాయని వారు అంటున్నారు. నవ్వు మన ఆరోగ్యానికి అనేక లాభాలను అందిస్తుందని వారు చెబుతున్నారు. రోజూ కనీసం 15 నిమిషాల పాటు మనస్ఫూర్తిగా ప్రశాంతంగా నవ్వ గలిగితే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని వారు అంటున్నారు.

**డయాబెటిస్ ఉన్నవారికి..**

నవ్వడం వల్ల మన ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుంది. రోజూ కనీసం 15 నిమిషాల పాటు మనస్ఫూర్తిగా ప్రశాంతంగా నవ్వాల్సి ఉంటుంది. మీకు ఖాళీ ఉన్న సమయాన్ని ఎంచుకుని ఆ సమయంలో నవ్వవచ్చు. నవ్వేందుకు మీరు కామెడీ సీన్లు చూడవచ్చు. లేదా జోకులను చదవవచ్చు. లేదా పుస్తకాలను కూడా చదవ వచ్చు. ఎలాగైనా సరే నవ్వాల్సి ఉంటుంది. ఇలా చేస్తే 2 గంటల పాటు నిద్రించినంత లాభం కలుగుతుందని వైద్యులు చెబుతున్నారు. నవ్వడం వల్ల టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. షుగర్ లెవల్స్ తగ్గుతాయి. అయితే షుగర్‌కు దీనికి సంబంధం ఏమిటని చాలా మంది అనుకోవచ్చు. కానీ సంబంధం ఉంటుంది. అదేమిటంటే.. చాలా మందికి ఒత్తిడి వల్ల కూడా టైప్ 2 డయాబెటిస్ వస్తుంది. అలాంటి వారు నవ్వడం వల్ల ఒత్తిడిని క్రమంగా తగ్గించుకోవచ్చు. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. ఇలా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి నవ్వు మేలు చేస్తుంది.

**గుండె ఆరోగ్యానికి..**

నవ్వడం వల్ల రక్త నాళాలు వెడల్పుగా మారి ప్రశాంతంగా ఉంటాయి. రక్త నాళాల వాపులు తగ్గుతాయి. రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె జబ్బులు రాకుండా చూసుకోవచ్చు. ముఖ్యంగా హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు. నవ్వడం వల్ల ముఖంలో చర్మానికి రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీంతో పోషకాలు లభిస్తాయి. ఫలితంగా చర్మానికి తేమ లభించి కాంతివంతంగా, మృదువుగా మారుతుంది. అలాగే ముఖంపై ఉండే ముడతలు తగ్గిపోతాయి. వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. దీంతో యవ్వనంగా కనిపిస్తారు. కనుక నవ్వు అనేది మనల్ని నిరంతరం యవ్వనంగా కనిపించేలా చేస్తుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఎల్లప్పుడూ నవ్వుతూ ఉండాలి.

**నిద్రలేమి సమస్యకు..**

మనలో చాలా మంది నిత్యం అనేక సందర్భాల్లో వివిధ రకాల ఒత్తిళ్లకు గురవుతుంటారు. దీని కారణంగా చాలా మంది మద్యం, పొగ తాగడం వంటి చెడు వ్యసనాలకు బానిసలు అవుతారు. అయితే వాటి జోలికి వెళ్లకుండా నవ్వడం అలవాటు చేసుకుంటే చాలు, ఎంతో మేలు జరుగుతుంది. కనీసం రోజూ 15 నిమిషాల పాటు నవ్వితే అలాంటి వ్యసనాల జోలికి వెళ్లరు. పైగా ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. డిప్రెషన్ నుంచి బయట పడతారు. మానసికంగా ఆరోగ్యంగా ఉంటారు. రాత్రి పూట మైండ్ రిలాక్స్ అవుతుంది. దీని వల్ల నిద్ర చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి తగ్గుతుంది. నవ్వడం వల్ల శరీర రోగ నిరోధక శక్తి సైతం పెరుగుతుందని సైంటిస్టుల అధ్యయనాల్లో తేలింది. నవ్వడం వల్ల శరీరంలో యాంటీ బాడీల సంఖ్య పెరుగుతుంది. దీని వల్ల రోగకారక క్రిములు నశిస్తాయి. వ్యాధులు, ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షణ లభిస్తుంది. అలాగే నవ్వడం అనేది సహజసిద్ధమైన పెయిన్ కిల్లర్‌గా కూడా పనిచేస్తుంది. శరీరంలోని అనేక రకాల నొప్పులు సైతం తగ్గిపోతాయి. ఇలా రోజూ 15 నిమిషాల పాటు నవ్వడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.




# మూత్రంలో మంటగా ఉంటూ ఇబ్బంది పడుతున్నారా..?

## అయితే ఈ చిట్కాలను పాటించండి..!

మన శరీరంలో ఎప్పటికప్పుడు ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను మన శరీరం మూత్రం ద్వారా బయటకు పంపిస్తుంది. ఇందుకు గాను కిడ్నీలు నిరంతరాయంగా పనిచేస్తూనే ఉంటాయి. మనం శరీరంలోని వ్యర్థాలను వడబోసి కిడ్నీలు మూత్రాన్ని ఉత్పత్తి చేస్తాయి. అనంతరం ఆ మూత్రం మూత్రాశయంలో నిల్వ ఉండి తరువాత బయటకు వస్తుంది. అయితే మూత్ర విసర్జన ప్రక్రియలో కొందరికి మూత్రం మంటగా వస్తుంది. ఇందుకు అనేక కారణాలు ఉంటాయి. పులుపు, కారం, మసాలాలు ఉండే ఆహారాలను అతిగా తినే వారికి సహజంగానే మూత్రం మండినట్లు వస్తుంది. అలాగే మూత్రంలో ఆమ్లత్వం పెరిగినా, నీళ్లను సరిగ్గా తాగకపోయినా, మద్యం అతిగా సేవించినా, వేడి వాతావరణంలో ఎక్కువ సేపు ఉన్నా మూత్రంలో మంటగా అనిపిస్తుంది. అయితే నీళ్లను ఎక్కువగా తాగితే ఈ సమస్య దానంతట అదే తగ్గుతుంది. కానీ అలా తగ్గకపోతే పలు ఇంటి చిట్కాలను పాటించాలి. అలాగే పలు ఆహారాలను కూడా తీసుకోవాల్సి ఉంటుంది.

**ఈ చిట్కాలను పాటించండి..**

మూత్రంలో మంట ఉన్నవారు బార్లీ జావను తాగుతుంటే ఉపయోగం ఉంటుంది. బార్లీ గింజలను నీటిలో వేసి మరిగించి అనంతరం ఆ నీళ్లను వడకట్టి అందులో కొద్దిగా తేనె, నిమ్మరసం కలిపి తాగుతుంటే ఎంతగానో ఉపశమనం లభిస్తుంది. కొబ్బరినీళ్లు కూడా ఈ సమస్యను తగ్గించగలవు. పూటకు 200 ఎంఎల మోతాదులో కొబ్బరినీళ్లను తాగుతుంటే మూత్రంలో మంట తగ్గిపోతుంది. పలుచని మజ్జిగను పూటకు ఒక గ్లాస్ చొప్పున తాగుతున్నా కూడా ఉపయోగం ఉంటుంది. ఉసిరికాయల రసాన్ని పూటకు 30 ఎంఎల్ మోతాదులో ఒక గ్లాస్ నీటిలో కలిపి తాగుతున్నా కూడా సమస్య తగ్గుతుంది. ఈ చిట్కాలను పాటిస్తుంటే మూత్రంలో మంట నుంచి ఉపశమనం పొందవచ్చు.



**ఈ ఆహారాలను కూడా తీసుకోవాలి..**

మూత్రంలో మంట తగ్గేందుకు పలు ఆహారాలు కూడా మేలు చేస్తాయి. పాలకూరను జ్యూస్ గా చేసుకుని రోజుకు 2 సార్లు ఒక కప్పు మోతాదులో తాగాలి. అలాగే పూటకు ఒక కీరదోసను తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. పూటకు ఒక అరటి పండు కూడా ఈ సమస్యను తగ్గిస్తుంది. అలాగే పుచ్చకాయలు, తర్బూజాలను తింటున్నా కూడా ఫలితం ఉంటుంది. ఈ విధంగా ఆయా ఆహారాలను తీసుకుంటున్నా కూడా ఈ సమస్యను తగ్గించుకోవచ్చు. అయితే కేవలం మూత్రంలో మంట మాత్రమే ఉండి, ఇతర ఏ అనారోగ్య సమస్యలు లేకపోతే పైన తెలిపిన చిట్కాలు, తీసుకోవాల్సిన ఆహారాలు పనిచేస్తాయి. కానీ ఇతర అనారోగ్య సమస్యలు లేదా వ్యాధులు ఉంటే మాత్రం కచ్చితంగా డాక్టర్ సలహా మేరకు చికిత్స తీసుకోవాల్సి ఉంటుంది. అప్పుడే సమస్య నుంచి బయట పడేందుకు అవకాశాలు ఉంటాయి.

**ఈ సమస్యలు కూడా ఉంటే..**

మూత్ర విసర్జన చేసే సమయంలో మూత్రంలో మంటతోపాటు చీము వస్తుంటే ఇన్ఫెక్షన్ వచ్చిందని గుర్తించాలి. అలాంటప్పుడు డాక్టర్‌చే చికిత్స తీసుకోవాల్సి ఉంటుంది. అలాగే మూత్రంలో మంటతోపాటు వికారం, వాంతికి వచ్చినట్లు ఉండడం, కడుపు నొప్పి వంటి లక్షణాలు కనిపిస్తే కిడ్నీ స్టోన్లు ఉన్నాయని లేదా మూత్రాశయ ఇన్‌ఫెక్షన్లు ఉన్నాయని అర్థం చేసుకోవాలి. ఇలాంటి పరిస్థితిలో కూడా డాక్టర్‌చే చికిత్స తీసుకోవాల్సి ఉంటుంది. అలాగే మూత్రంలో దుర్వాసన వస్తున్నా, పదే పదే మూత్ర విసర్జన చేయాల్సి వస్తున్నా, మూత్రం బొట్లు బొట్లుగా లీక్ అవుతున్నా, మూత్రం సరిగ్గా రాకపోయినా కూడా డాక్టర్‌ను సంప్రదించాల్సి ఉంటుంది. కొన్ని రకాల ఆహారాలు కూడా మూత్రంలో మంట వచ్చేందుకు కారణం అవుతాయి. శీతల పానీయాలు, మద్యం, టీ, కాఫీ వంటి వాటిని తీసుకోవడం తగ్గించాలి. లేదా కొంతకాలంపాటు మానేయాలి. ఈ విధంగా జాగ్రత్తలను పాటిస్తూ సరైన సమయంలో చికిత్స తీసుకుంటే మూత్రంలో మంట సమస్య నుంచి సులభంగా బయట పడవచ్చు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
6 కరీంనగర్ గురువారం 20 నవంబర్ 2025







# అన్నా! నువ్ క్షేమమేనా!?



## 'మోస్ట్ వాంటెడ్ హిడ్మా' ఎన్‌కౌంటర్‌ను జీర్ణించుకోక ముందే మరో పిడుగులాంటి వార్త

## 'మావోయిస్టు చీఫ్' తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ కూడా మరో ఎన్‌కౌంటర్‌లో 'హతం' అని!

- దేశవ్యాప్తంగా దావనంలా ప్రచారం
- ఎన్‌కౌంటర్ కాలేదు.. ఎస్ఐబీ పోలీసుల అదుపులో తిరుపతితో పాటు ఆజాద్ కూడా ఉన్నాడని మరో వార్త
- విజయవాడలో దేవ్ జీ' ప్రొటెక్షన్ టీం గార్డ్స్ 9 మంది అరెస్టు కావడంతో అందరిలోనూ అనుమానమే..
- పోలీసులు అధికారిక ధ్రువీకరణ చేయకపోవడంతో గంటకో అప్డేట్
- 'ఆపరేషన్ కగార్' రాడార్ పరిధిలో ప్రస్తుత చీఫ్ తిరుపతి.. మాజీ చీఫ్ గణపతి కూడా చిక్కారని ఇంకో ప్రచారం
- ఇంతకూ 'చీఫ్' ఎక్కడా? ఎస్ఐబీ అదుపులోనా? అరెస్ట్ చేస్తారా? లొంగుబాటు చూపిస్తారా? ఎన్‌కౌంటర్ చేస్తారా?
- రెండు వరుసగా భారీ ఎన్‌కౌంటర్‌లతో 'దేవ్ జీ' స్వస్థలం కోరుట్ల లో హై అలెర్ట్
- మా 'తిరుపతన్న' ఎన్‌కౌంటర్ కాలేదు.! ఎస్ఐబీ అదుపులోనే ఉంటే అరెస్టు చేసి కోర్టులో హాజరు పర్చాలని కుటుంబ సభ్యుల విజ్ఞప్తి
- రోజంతా 'మీడియా' ఉరుకులు పరుగులు

అడవుల నీడల్లో ఏళ్ల తరబడి సంచరిస్తూ భద్రతా బలగాలపై మెరుపుదాడులు చేసిన మావోయిస్టు అగ్రనేత హిడ్మా.. చివరకు అదే అడవితల్లి ఒడిలో శాశ్వతంగా నిశ్శబ్దంగా కన్నుమూశాడు.! దండకారణ్యాన్ని వణికించిన అతడి అడుగుల శబ్దం ఆగిపోయింది. బస్తర్%-%ఏఓబీ పరిధిలో సుదీర్ఘకాలం భయానకంగా మారిన ఆ ఎర్ర కమాండర్ మంగళవారం తెల్లవారుజామున జరిగిన ఎదురుకాల్పుల్లో ముగిసి'పోయాడు'.! 'మోస్ట్ వాంటెడ్ హిడ్మా'.. ఎన్ కౌంటర్ లో హతమయ్యాడని మట్టబెట్టిన బలగాలు ఊపిరిపీల్చుకోగా.. 'మావోయిస్టు'లకు ఇది 'చావుదెబ్బ'గా అభివర్ణిస్తున్నారు.! అడవి బిడ్డలు ఒక్కొరొక్కరుగా 'మృత్యువు ఒడిలోకి చేరుకుంటుంటే 'పచ్చని అడవి తల్లి నిశ్శబ్దంగా గుండెలవిసేలా మౌనంగా రోదిస్తోంది.!! కాగా..ఇది జరిగిన 24 గంటలు గడవక ముందే మరో భారీ ఎన్ కౌంటర్ జరిగింది.ఇందులో 'టెక్' శంకర్ తో సహా.. ఏకంగా 'మావోయిస్టు చీఫ్' తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్ జీ కూడా హతమయ్యారని ఒక్కసారిగా ప్రచారంలోకి రావడంతో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది.!

**- నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య)**

### అప్పటి 'పీపుల్స్‌వార్' నిర్మాణంలో తిరుపతి కీలకపాత్ర.!

ముప్పాళ్ల లక్ష్మణ్ రావు అలియాస్ గణపతి కార్యదర్శిగా పీపుల్స్‌వార్ పార్టీ తన ప్రస్తానాన్ని కొనసాగించిన క్రమంలో మల్లోజుల కోటేశ్వర్‌రావు, నల్లా ఆదిరెడ్డి, శీలం నరేశ్, పులి అంజన్న, ఎర్రంరెడ్డి సంతోష్‌రెడ్డి, నంబాల కేశవరావు, మాధవ్, తిప్పిరి తిరుపతి కీలక భూమిక పోషించారు. పీపుల్స్‌వార్‌లో దళ సభ్యుడిగా ప్రస్థానం మొదలుపెట్టిన తిరుపతి, పార్టీలో అంచలంచెలుగా ఎదిగారు. మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా కార్యదర్శిగా, ఛత్తీస్‌గఢ్ స్టేట్ కమిటీ మెంబర్‌గా, దళ కమాండర్‌గా, జోనల్ కమిటీ మెంబర్‌గా, స్టేట్ కమిటీ మెంబర్‌గా, ప్లాటూన్ కమాండర్‌గా పనిచేసినట్టు తెలుస్తున్నది. ప్రస్తుతం కేంద్ర మావోయిస్టు పార్టీ మిలటరీ కమిషన్ కార్యదర్శిగా పనిచేస్తున్నట్టు సమాచారం. 2010వ సంవత్సరంలో ఛత్తీస్‌గఢ్‌లోని దంతేవాడ జిల్లాలో 74 మంది జవాన్ల మృతికి కారణమైన ఘటనలో తిప్పిరి తిరుపతి కీలక పాత్ర పోషించారు. పీపుల్స్‌వార్, మరికొన్ని విప్లవ గ్రూపులు కలిసి 2004లో మావోయిస్టు పార్టీగా అవతరించాయి. పీపుల్స్‌వార్ కేంద్ర కమిటీ కార్యదర్శిగా పనిచేస్తున్న గణపతి అలియాస్ ముప్పాల లక్ష్మణ్‌రావును మావోయిస్టు కేంద్ర కమిటీ తొలి కార్యదర్శిగా ఎన్నికయ్యారు. వృద్ధాప్యం నేపథ్యంలో గణపతి స్థానంలో నంబాల కేశవరావు కేంద్ర కమిటీ కార్యదర్శిగా నియమితులయ్యారు. ఆయన ఈ ఏడాది మేలో ఎదురుకాల్పుల్లో చనిపోయిన నేపథ్యంలో మావోయిస్టు కేంద్ర కమిటీ కొత్త కార్యదర్శిగా మావోయిస్టు పార్టీ మిలటరీ కమిషన్ కార్యదర్శిగా పనిచేస్తున్న తిప్పిరి తిరుపతిని నియమించినట్టు ప్రకటించింది.

### విజయవాడలో అంత ఈజీగా దొరికాడా?

మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్ జీ'తో పాటు 61 మంది మావోయిస్టులను ఏపీ పోలీసులు పట్టుకున్నారని ప్రచారం జరుగుతోంది ఏపీని సేఫ్ జోన్గా భావించి విజయవాడకు వచ్చిన తిరుపతితో పాటు ఆయన ప్రొటెక్షన్ టీం గార్డ్స్, మరికొందరు మావోయిస్టులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం. హిడ్మా ఎన్కౌంటర్ సందర్భంగా దొరికిన డైరీ ఆధారంగా ఏపీని మావోయిస్టులు సేఫ్ జోన్గా భావించారని పోలీసులు గుర్తించారు. ఇందులో భాగంగానే హిడ్మాతో పాటు మరికొందరు ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లాకు రాగా.. తిప్పిరి తిరుపతి, ఇంకొందరు కాకినాడ, ఏలూరు, విజయవాడలోని న్యూఆటోనగర్ ప్రాంతాల్లో షెల్టర్అసుకున్నట్టు తెలిసింది.వీరంతా వలస కూలీల్లా అక్కడ ఉంటున్నట్టు పోలీసులు పసిగట్టారు. వారు ఎక్కడుంటున్నారో పక్కా ఆధారాలు దొరకడంతో ఆక్టోపస్ పోలీసుల సాయంతో విజయవాడ, ఏలూరు, కాకినాడ ప్రాంతాలతో పాటు పలు చోట్ల తనిఖీలు చేసి 61 మందిని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నట్టు తెలిసింది. వీరిలో తిప్పిరి తిరుపతి కూడా ఉన్నట్టు ప్రచారం జరుగుతున్నది. దీన్ని పోలీసులు ఇంకా ధ్రువీకరించలేదు. విజయవాడ న్యూఆటోనగర్లోని ఒక బిల్డింగ్లో తలదాచుకుంటున్న 27 మంది మావోయిస్టులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిలో 9 మంది తిప్పిరి తిరుపతికి సంబంధించిన గార్డులు, మిగిలినోళ్లు హిడ్మాకు రక్షణగా ఉండే సభ్యులుగా గుర్తించారు. మరోవైపు పోలీసుల అదుపులో తిరుపతి ముఖ్య రక్షణ అనుచరురాలు జ్యోతి కూడా ఉన్నట్టు తెలుస్తున్నది. అయితే తిరుపతి వివరాలు మాత్రం బయటకు రావడం లేదు.

### 'కూంబింగ్'లో దొరికినట్టు..

మావోయిస్టుల అగ్రనేత హిడ్మా ఎన్‌కౌంటర్ తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది. హిడ్మా ఎన్‌కౌంటర్ తర్వాత ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, కాకినాడ, అల్లూరి జిల్లాల్లో కూంబింగ్ ఆపరేషన్ నిర్వహిస్తూ పలువురిని అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలోనే మావోయిస్టు ఉద్యమంలో కీలక నేత తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ పోలీసుల ఎదుట లొంగిపోయారని ఊహాగానాలు వినిపించాయి. ఇటీవలే ఆయన ఏపీ పోలీసుల ఎదుట లొంగిపోయారని ప్రచారం జరిగింది. కానీ దీనిపై పోలీసులు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.

### నాలుగు దశాబ్దాల క్రితమే.. అజ్ఞాతంలోకి..

తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్ జీ' విషయానికొస్తే జగిత్యాల జిల్లా కోరుట్ల ఆయన స్వస్థలం. తిప్పిరి తిరుపతి దాదాపు నాలుగు దశాబ్దాల క్రితం అజ్ఞాతంలోకి వెళ్లారు. దళిత కుటుంబంలో పుట్టిన ఆయన.. ఇంటర్ వరకు కోరుట్లలోని ప్రభుత్వ కళాశాలలో చదువుకున్నారు. 1978లో రైతుకూలీ పోరాటాలు, విద్యార్థి సంఘాలు, రాడికల్ స్టూడెంట్ యూనియన్ పోరాటాల్లో పాల్గొని కూలీరేట్ల పెంపుదలలో భాగస్వాములయ్యారు. వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా పోరాటం చేశారు. రాడికల్ స్టూడెంట్ యూనియన్ కోరుట్ల శాఖలో కీలకంగా ఉన్న ఆయ న 1982లో ఆర్ఎస్‌యూ విద్యార్థులపై సాగిన మారణహోమంపై ఒగ్గుకథలో ప్రచారం చేశారు. ఆరెస్సెస్, ఏబీవీపీ తిరుపతిపై పలుమార్లు దాడులకు దిగాయి. అప్పట్నుంచే పీపుల్స్‌వార్ కార్యక్రమాల ప్రాధాన్యం వివరించడంతో ఆయనపై నిర్బంధం పెరిగిపోయింది. పలుకేసులతో జైలుకు సైతం వెళ్లారు.

## దేవ్‌జీ' కాదు..'టెక్' శంకర్ ఎన్‌కౌంటర్!

ఆంధ్రప్రదేశ్ ఏజెన్సీ ప్రాంతంలోని రంపచోడవరం అటవీ ప్రాంతంలో బుధవారం ఉదయం జరిగిన ఎన్ కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు చనిపోయారు. వారిలో దేవ్ జీ, ఆజాద్ తో సహా పలువురు కేంద్ర కమిటీ సభ్యులు ఉన్నారన్న ప్రచారం జరిగింది. అయితే చనిపోయిన వారిలో టెక్ శంకర్ ఒక్కరే కీలకమైన నేతల అని ఏపీ ఇంటలిజెన్స్ ఏడీజీ లడ్హా ప్రకటించారు.మృతుల్లో మావోయిస్టు అగ్రనేత, పార్టీ ప్రధాన కార్యదర్శి తిప్పరి తిరుపతి అలియాస్ దేవ్ జీ ఉన్నట్లు ప్రచారం జరిగింది. ఆయన సెక్యూరిటీ టీం అంతా పట్టుబడటంతో ఆయనను కూడా పట్టుకున్నారని..ఎన్ కౌంటర్ చేస్తారని కొంత మంది ఆరోపణలుచేశారు. అయితే ఈ ప్రచారాన్ని పోలీసులు ఆలస్యంగా ఖండించారు. కాగా, మృతులు అంతా చత్తీస్ గడ్ రాష్ట్రానికి చెందిన వారేనని పోలీసులు చెబుతున్నారు. మొత్తం నలుగురు పురుషులు, ముగ్గురు మహిళలు ఈ ఎన్కౌంటరులో చనిపోయారు. జోగారావు, జ్యోతితో పాటు సురేశ్, గణేష్, వాసు, అనిత, షమ్మిగా మిగిలిన వారిని గుర్తించారు.




### 'ఆపరేషన్ కగార్' రాడార్ పరిధిలో 'గణపతి- తిరుపతి' కదలికలు?

మరోవైపు 'ఆపరేషన్ కగార్'తో ఉక్కిరిబిక్కిరి అవుతున్న మావోయిస్టు దళాలు, నాయకులు, అగ్ర నాయకులు ఎన్ కౌంటర్లో హతం అవుతున్న నేపథ్యంలో మావోయిస్టు పార్టీ కీలక నేత ముప్పాల లక్ష్మణరావు అలియాస్ గణపతి, ఆ పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి తిప్పిరి తిరుపతి, దేవ్ జీ 'ఆపరేషన్ కగార్' రాడార్ పరిధిలో ఉన్నట్టు చర్చ మొదలైంది.దాదాపు వంద మంది అంగరక్షకులు ఐదు అంచల భద్రతతో సంచరించే మిలిటరీ కమాండర్ మోస్ట్ వాంటెడ్ హిడ్మా ను అదే స్థాయి-ంలో భద్రత గల నంబల కేశవరావు, తదితర అగ్ర నాయకుల కదలికలు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించి వెంటాడి వారి స్థావరాలపై దాడులు చేసి హతమార్చి భద్రత దళాల కు గణపతి, తిరుపతి కదలికల కోసం పక్కా ప్రణాళిక సిద్ధం చేసినట్టు చర్చ.అయితే..8 అంచల భద్రతతో ఫుల్ సెక్యూరిటీ 121 నుంచి 141 మంది సంచరించే కట్టుదిట్టమైన వలయం నుంచి 'గణపతి-తిరుపతి'లు అంత ఈజీ పట్టుబడే అవకాశాలు ఉన్నాయాన్న చర్చ కూడా జరుగుతోంది.కాగా, గణపతి తిరుపతి లను అరెస్టు చేస్తారా ? పోరు బాటలో వారు ఇద్దరు కొనసాగుతారా ? లొంగుబాటులోకి వస్తారా ? వేచి చూడాల్సిందే.!



### అన్నా.! నువ్ క్షేమమేనా!?

కోరుట్లకు చెందిన తిపిరి తిరుపతి ఎన్ కౌంటర్ కాలేదని మా మనసు చెబుతోంది.! నిను ఎస్ఐబీ పోలీసుల అదుపులోకి తీసుకున్నట్టు తెలుస్తోంది.ఒకవేళ అదే నిజమైతే ఆయన్ని అరెస్టు చేసి కోర్టులో హాజరు పర్చాలని తిరుపతి తమ్ముడు తిప్పిరి గంగాధర్ విజ్ఞప్తి చేశారు.'పెదనాన్నా..' నువ్ వెంటనే లొంగిపో అంటూ తమ్ముడి కూతురు సుమ కూడా వేడుకుంది. అదేవిధంగా తిపిరి తిరుపతి టైంలోనే ఇదే కోరుట్ల కు చెందిన మరో అగ్రనేత బెజ్జారపు కిషన్ అలియాస్ కిషన్ దా గురించి కూడా వారి కుటుంబ సభ్యులు కన్నీళ్ల పర్యంతం అయ్యారు.'మావో'ల్లు ఎక్కడున్నా 'క్షేమంగా' ఉండాలని ఆకాంక్షించారు.

### కోరుట్లలో హై అలెర్ట్.. మీడియా హడావిడి!

మొదట మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు హిడ్మా హతమై 24 గంటలు గడవక ముందే మరో భారీ ఎన్ కౌంటర్ లో ఏకంగా 'మావోయిస్టు చీఫ్' తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్ జీ కూడా హతమయ్యారని ప్రచారం జరగడంతో ఒక్కసారిగా కోరుట్ల ఉలిక్కిపడింది.ఈ విషయం తెలుసుకున్న మీడియా పదుల సంఖ్యలో కోరుట్లకు చేరుకుని 'దేవ్ జీ' సొంతింటి వైపు పరుగులు తీసింది.కవరేజీ కోసం హడావుడి పడింది.హిడ్మా ఎన్ కౌంటర్ టైంలోనే పట్టుబడ్డాడా.? ఎస్ఐబీ పోలీసుల అదుపులో ఉన్నాడా.? రేపు ఎప్పుడైనా ఎన్ కౌంటర్ చేస్తారా? అసలేం జరుగుతోందని సర్వత్రా చర్చనీయాంశమైంది.!

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..
గురువారం 20 నవంబర్ 2025 | కరీంనగర్ | 7



# రెండో టెస్టులో గిల్ ఆడతాడా?

## నవంబర్ 22న గౌహతిలో ప్రారంభం

### గిల్ అందుబాటులో లేకపోతే కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ కెప్టెన్

భారత్, సౌత్ ఆఫ్రికా మధ్య రెండవ టెస్ట్ నవంబర్ 22న గౌహతిలో ప్రారంభం కానుంది. అంతకుముందు టీమిండియాకు పెద్ద ఎదురుదెబ్బ తగిలే అవకాశం ఉంది. ఈ టెస్టులో టీమ్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఆడటం దాదాపుగా కష్టమని తెలుస్తోంది. కోల్‌కతా టెస్టు సందర్భంగా అతనికి నెక్ స్ప్యాజమ్ వచ్చింది. దీని వల్ల గిల్ ఆసుపత్రిలో కూడా చేరాడు. తొలి టెస్టు తొలి ఇన్నింగ్స్ లో బ్యాటింగ్ మధ్యలోనే రిటైర్డ్ హర్ట్‌గా వెళ్లిపోయిన గిల్ రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు దిగలేదు. ఇప్పుడు గిల్ నవంబర్ 18న ఈడెన్ గార్డెన్స్ ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొనలేదు. కెప్టెన్ కోలుకోవడానికి ఇంకా 5 నుండి 7 రోజులు పట్టవచ్చని తెలుస్తోంది. గిల్ కోలుకుంటున్నాడని తెలిపిన బోర్డు.. రెండో టెస్టులో ఆడటంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. ప్రస్తుత సమాచారం ప్రకారం, శుభ్‌మన్ గిల్ జట్టుతో గౌహతికి వెళ్లాడు అని బీసీసీఐ తెలిపింది. కానీ జట్టుతో పాటు గౌహతికి వెళ్లినా కూడా రెండో టెస్టులో గిల్ ఆడకపోవచ్చు. తనకు ఇప్పుడు విశ్రాంతి అవసరం. రెండో టెస్టులో గిల్ ఆడటంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని బోర్డు పేర్కొంది. గిల్ ఆడకపోతే, రిషబ్ పంత్ రెండో టెస్టులో కెప్టెన్‌గా వ్యవహరించే అవకాశం ఉంది. టీమ్ మేనేజ్‌మెంట్ పరిస్థితిని బట్టి నిర్ణయం తీసుకుంటుంది. అయితే భారత్ ప్లేయింగ్ XIలో పెద్ద మార్పులు చేసేందుకు సిద్ధంగా ఉందని సంకేతాలు స్పష్టంగా ఉన్నాయి. యువ ఆల్ రౌండర్ నితీష్ కుమార్ రెడ్డిని అధికారికంగా టెస్ట్ జట్టులోకి చేర్చుకుంది. ఈడెన్ గార్డెన్స్ టెస్టుకు ముందు నితీష్ ను రిలీజ్ చేసింది. తద్వారా అతను ఇండియా A జట్టులో భాగం అయ్యాడు. గౌహతి టెస్టులో గిల్ అందుబాటులో ఉండటం అనుమానంగా మారడంతో సెలెక్టర్లు వెంటనే నితిష్ రెడ్డిని తిరిగి పిలిపించారు.నవంబర్ 18న జట్టు ప్రత్యామ్నాయ శిక్షణా శిబిరంలో నితిష్ రెడ్డి పాల్గొన్నాడు. అతడు జట్టులో చేరడంతో భారత్ ప్లేయింగ్ ఎలెవన్ లో మార్పులు చేయడం ఖాయం. గిల్ ఆడకపోతే నితీష్ రెడ్డికి నేరుగా ప్లేయింగ్ XIలో అవకాశం లభిస్తుంది. సీనియర్లు సైతం ఇదే అభిప్రాయంతో ఉన్నారు.నితీష్ రెడ్డి తన టెస్ట్ కెరీర్‌లో 9 మ్యాచ్‌లు ఆడి 386 పరుగులు చేశాడు. ఇందులో ఒక అద్భుతమైన సెంచరీ ఉంది. అది కూడా ఆస్ట్రేలియాపై చేయడం విశేషం. బౌలింగ్‌లో 8 వికెట్లు తీశాడు. 2024లో అద్భుత ప్రదర్శన చేసిన తర్వాత ఈ తెలుగు తేజం నిరంతరం భారత క్రికెట్ జట్టు సెలక్షన్ కమిటీ ఫోకస్‌లో ఉన్నాడు. గిల్ అందుబాటులో లేకపోతే కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు. లేనిపక్షంలో రాహుల్‌కు తాత్కాలిక కెప్టెన్సీ బాధ్యత అప్పగించే అవకాశం లేకపోలేదు.

# చరిత్ర సృష్టించిన డారిల్ మిచెల్

## వన్డేల్లో నంబర్-1 బ్యాటర్‌గా రికార్డు

అంతర్జాతీయ క్రికెట్ మండలి బుధవారం మధ్యాహ్నం వన్డే, టెస్టు ఫార్మాట్‌లకు సంబంధించిన తాజా ఆటగాళ్ల ర్యాంకింగ్స్‌ను విడుదల చేసింది. ఈ ర్యాంకింగ్స్‌లో ఒక చారిత్రక మార్పు జరిగింది. భారత కెప్టెన్ రోహిత్ శర్మ మూడు వారాల పాటు కొనసాగిన నంబర్-1 వన్డే బ్యాటర్ స్థానాన్ని కోల్పోయాడు. న్యూజిలాండ్‌కు చెందిన డాషింగ్ బ్యాట్స్‌మెన్ డారిల్ మిచెల్ అగ్రస్థానానికి చేరుకోవడంతో 46 ఏళ్ల తర్వాత న్యూజిలాండ్‌కు చెందిన ఒక ఆటగాడు వన్డేల్లో నంబర్-1 బ్యాటర్‌గా నిలిచాడు. మరోవైపు టెస్టు బౌలర్ల ర్యాంకింగ్స్‌లో మాత్రం టీమిండియా స్టార్ జస్‌ప్రీత్ బుమ్రా తన అగ్రస్థానాన్ని పదిలం చేసుకున్నాడు.న్యూజిలాండ్ మిడిల్ ఆర్డర్ బ్యాటర్ డారిల్ మిచెల్, వెస్టిండీస్‌తో నవంబర్ 16న జరిగిన మొదటి వన్డే మ్యాచ్‌లో 119 పరుగుల అద్భుతమైన సెంచరీతో అదరగొట్టాడు. ఈ ప్రదర్శన అతనికి ర్యాంకింగ్స్‌లో భారీగా కలిసొచ్చింది. మిచెల్ ఏకంగా నంబర్-1 స్థానానికి చేరుకోవడం ద్వారా 1979లో గ్లెన్ టర్నర్ తర్వాత ఈ ఘనత సాధించిన తొలి న్యూజిలాండ్ బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. దురదృష్టవశాత్తు, మిచెల్ నడుము నొప్పి కారణంగా ఈ సిరీస్‌లోని మిగిలిన మ్యాచ్‌లకు దూరమయ్యాడు. మరోవైపు, పాకిస్తాన్ కెప్టెన్ బాబర్ ఆజం శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో 102 పరుగులు చేయడం వలన, ఆరు స్థానానికి చేరుకోగా, మహ్మద్ రిజ్వాన్ 22వ స్థానానికి, ఫఖర్ జమాన్ 26వ స్థానానికి ఎగబాకారు.వన్డే ఫార్మాట్‌లో బౌలర్ల ర్యాంకింగ్స్‌లో ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన స్పిన్ మాంత్రికుడు రషీద్ ఖాన్ తన నంబర్-1 స్థానాన్ని కొనసాగించాడు. పాకిస్తాన్ లెగ్ స్పిన్నర్ అబ్రార్ అహ్మద్ శ్రీలంకతో జరిగిన రెండో వన్డేలో 3 వికెట్లు పడగొట్టి 11 స్థానాలు ఎగబాకి ఏకంగా 9వ స్థానానికి చేరుకున్నాడు.



అలాగే, పాకిస్తాన్ పేసర్ హారిస్ రవూఫ్ 5 స్థానాలు మెరుగుపరుచుకుని 23వ స్థానంలో ఉన్నాడు. వెస్టిండీస్‌కు చెందిన జాయ్‌డెన్ సీల్స్, రోస్టన్ చేజ్ కూడా ర్యాంకింగ్స్‌లో మెరుగుదల సాధించారు.టెస్టు ర్యాంకింగ్స్‌లో భారత ఫాస్ట్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా తన అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నాడు. సౌతాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో బుమ్రా మొత్తం 6 వికెట్లు పడగొట్టడం వలన ఈ స్థానం పదిలమైంది. భారత స్పిన్నర్లలో కూడా మంచి పురోగతి కనిపించింది. కుల్‌దీప్ యాదవ్ రెండు స్థానాలు పైకి వచ్చి తన కెరీర్‌లో అత్యుత్తమంగా 13వ స్థానాన్ని చేరుకోగా, ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా నాలుగు స్థానాలు ఎగబాకి 15వ స్థానంలో ఉన్నాడు. సౌతాఫ్రికా ఆఫ్ స్పిన్నర్ సైమన్ హార్మర్ ఈడెన్ గార్డెన్స్‌లో 8 వికెట్లు తీయడంతో 20 స్థానాలు పైకి వచ్చి 24వ స్థానంలో నిలిచాడు.

# కామెరాన్ గ్రీన్‌పై కన్నేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్

సన్ రైజర్స్ హైదరాబాద్.. మినీ వేలంలో పోటీకి సిద్ధమైంది. కెప్టెన్ ప్యాట్ కమిన్స్ కోరుతున్న ఆ ప్లేయర్ కోసం గట్టిగా పోటీ పడనుంది. ఐపీఎల్ ఫ్రాంచైజీలన్నీ కూడా తమ కోర్ టీంపై నమ్మకాన్ని ఉంచాయి. ముఖ్యంగా బెంచ్‌కే పరిమితమైన ప్లేయర్స్, నిలకడలేమి ఆటగాళ్లకు గుడ్ బై చెప్పేయడానికి సిద్ధమయ్యాయి. ఇక సన్‌రైజర్స్ హైదరాబాద్ విషయానికొస్తే.. ట్రావిస్ హెడ్‌ను ముంబై టీంకు ట్రేడ్ చేసి.. రోహిత్ శర్మను తీసుకుంటుందని.. అలాగే హెన్రిచ్ క్లాసెన్‌ను వేలంలోకి వదిలేసి.. మళ్లీ కొనుగోలు చేస్తుందని టాక్ వినిపించింది. అయితే వీటన్నింటినీ పటాపంచలు చేస్తూ కావ్యపాప.. తన కోర్ టీంపై మళ్లీ భరోసాతో ముందుకు వెళ్తోంది. కావ్యా పాప కోర్ టీం విషయానికొస్తే.. ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ కచ్చితంగా మరోసారి ఓపెనింగ్ బ్యాటర్లుగా బరిలోకి దిగనున్నారు. అలాగే మిడిలార్డర్‌లో ఇషాన్ కిషన్, హెన్రిచ్ క్లాసెన్ ఉండకనే ఉన్నారు. ఆ తర్వాత నితీష్ కుమార్ రెడ్డి, అనికేట్ దిగనుండగా.. వీరికంటే ముందు మరో ఆల్‌రౌండర్- కమ్ ఫినిషర్ రోల్ కోసం ఓ ప్లేయర్‌ను వేలంలో కొనుగోలు చేయడానికి హైదరాబాద్ యాజమాన్యం ఆసక్తిగా చూస్తోంది. కెప్టెన్ ప్యాట్ కమిన్స్ కూడా అతడి కోసం కోట్లు అయినా ఖర్చు చేయాలని చెప్పాడట. అతడెవరో కాదు.. కామెరాన్ గ్రీన్. గాయం నుంచి కోలుకున్న



ఈ ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్.. అటు వన్డేలు, ఇటు టీ20ల్లో దుమ్ములేపుతున్నాడు. అలాగే మరికొన్ని రోజుల్లో యాషెస్ టెస్ట్ సిరీస్ ప్రారంభం అవుతుండటంతో.. అందరి ఫోకస్ అతడిపైనే పడింది. ఇక్కడ కామెరాన్ గ్రీన్ కోసం హైదరాబాద్‌కు మినీ వేలంలో గట్టి పోటీ ఎదురయ్యేలా కనిపిస్తోంది. అటు కేకేఆర్, చెన్నై కూడా ఈ ఆల్‌రౌండర్ కోసం పోటీ పడుతున్నాయి. మరి ఎవరికి దక్కుతాడో చూడాలి.



# భారత్‌కు ఘోర పరాజయం..!

## 2-1తో భారత్-ఏ జట్టు సిరీస్ కైవసం

సౌతాఫ్రికా-ఏతో అనధికార మూడు వన్డేల సిరీస్‌లో భారత్-ఏకు ఘోర పరాజయం ఎదురైంది. రాజ్‌కోట్ వేదికగా బుధవారం జరిగిన ఆఖరి మ్యాచ్‌లో తిలక్ వర్మ సారథ్యంలోని భారత్-ఏ జట్టు 72 పరుగుల తేడాతో చిత్తయ్యింది. ఈ మ్యాచ్‌లో ఓడినా ఈ సిరీస్‌ను భారత్-ఏ జట్టు 2-1తో కైవసం చేసుకుంది. ఆఖరి అనధికార వన్డేలో ముందుగా బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా-ఏ నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్లకు 325 పరుగుల భారీ స్కోర్ చేసింది. లుహాన్ డ్రీ ప్రిటోరియస్(98 బంతుల్లో 9 ఫోర్లు, 6 సిక్స్‌లతో 123), రివల్డో మూన్‌సమీ(130 బంతుల్లో 13 ఫోర్లు, 2 సిక్స్‌లతో 107) సెంచరీలతో రాణించారు. భారత్-ఏ బౌలర్లలో ఖలీల్ అహ్మద్, ప్రసిధ్ కృష్ణ, హర్షిత్ రాణా రెండేసి వికెట్లు తీసారు.అనంతరం భారత్ 49.1 ఓవర్లలో 252 పరుగులకు ఆలౌటైంది. ఆయుష్ బదోని(66 బంతుల్లో 8 ఫోర్లతో 66), ఇషాన్ కిషన్(67 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 53) హాఫ్ సెంచరీలతో రాణించగా మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. కెప్టెన్ తిలక్ వర్మ(11), అభిషేక్ శర్మ(11), రుతురాజ్ గైక్వాడ్(25) దారుణంగా విఫలమయ్యారు. సౌతాఫ్రికా బౌలర్లలో పీటర్(4/48) నాలుగు వికెట్లు తీయగా.. మోరెకి(2/56) రెండు వికెట్లు పడగొట్టాడు. సౌతాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్‌కు సన్నాహకంగా ఈ మూడు అనధికార వన్డేలను నిర్వహించారు. ఈ టోర్నీలో రాణించిన ఆటగాళ్లకు భారత వన్డే జట్టులో చోటు దక్కే ఛాన్స్ ఉంది. ఈ సిరీస్‌లో రుతురాజ్ గైక్వాడ్ 117, 68 పరుగులతో రాణించాడు. అతనికి సౌతాఫ్రికాతో జరిగే వన్డే సిరీస్‌లో అవకాశం దక్కవచ్చు. ఈ మూడు వన్డేల్లో తిలక్ వర్మ, అభిషేక్ శర్మ తీవ్రంగా నిరాశపర్చారు. నవంబర్ 30 నుంచి భారత్, సౌతాఫ్రికా మధ్య మూడు వన్డేల సిరీస్ ప్రారంభం కానుంది. తొలి వన్డే రాంచీ వేదికగా జరగనుండగా.. రెండో వన్డే డిసెంబర్ 3న రాయ్‌పూర్, డిసెంబర్ 6న వైజాగ్ వేదికగా మూడో వన్డే జరగనుంది.

# అండర్ 14, 16 క్రీడా టోర్నీలను రద్దు చేయండి

## ప్రభుత్వాన్ని ఆదేశించిన సుప్రీం కోర్టు



దేశ రాజధాని న్యూఢిల్లీలో అండర్ 14, 16 క్రీడా టోర్నీలను రద్దు చేయాలని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రస్తుతం ఢిల్లీలో నెలకొన్న వాయు కాలుష్యంపై చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కే వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.అండర్ 16, అండర్ 14 ఇంటర్ జోనల్ క్రీడా టోర్నీలను నిర్వహించేందుకు సిద్ధమవుతున్న ఢిల్లీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా న్యాయవాది అపరాజితా సింగ్ వేసిన పిటిషన్‌ను బీఆర్ గవాయ్-కే వినోద్ చంద్రన్ ధర్మాసనం బుధవారం విచారించింది.ఈ కాలుష్యం మధ్య క్రీడా టోర్నీలు నిర్వహిస్తే.. పిల్లలను గ్యాస్ చాంబర్స్‌లో పెట్టినట్లవుతుందని, వారి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని కోర్టు వ్యాఖ్యానించింది. కాలుష్యం తగ్గేవరకు పాఠశాలల్లో క్రీడా టోర్నీలు నిర్వహించవద్దని, సురక్షిత ప్రాంతాల్లో ఈ టోర్నీలు నిర్వహించాలని సూచించింది. అవసరమైతే కాలుష్యం తగ్గే వరకు టోర్నీలను వాయిదా వేయాలని పేర్కొంది. ఈ మేరకు ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ కమిషన్‌కు సుప్రీం ధర్మాసనం కీలక ఆదేశాలు జారీ చేసింది. కాలుష్యం తీవ్రంగా ఉండే నవంబర్, డిసెంబర్ నెలల్లో ఎలాంటి క్రీడా ఈవెంట్స్ నిర్వహించవద్దని పేర్కొంది.

# నంబర్ 1 స్థానం కోల్పోయిన రోహిత్ శర్మ

భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, హిట్‌మ్యాన్ రోహిత్ శర్మకి అంతర్జాతీయ క్రికెట్ మండలి తాజాగా విడుదల చేసిన వన్డే ర్యాంకింగ్స్‌లో స్వల్ప షాక్ తగిలింది. కేవలం మూడు వారాల పాటు నంబర్-1 స్థానంలో కొనసాగిన రోహిత్ శర్మ, ఆ కిరీటాన్ని ఇప్పుడు కోల్పోయాడు. ఆస్ట్రేలియా పర్యటనలో హాఫ్ సెంచరీ, సెంచరీ ఇన్నింగ్స్‌ల ద్వారా నంబర్-1 స్థానానికి చేరుకున్న రోహిత్, తాజా ర్యాంకింగ్స్‌లో రెండో స్థానానికి పడిపోయాడు. అయితే రోహిత్ శర్మను వెనక్కి నెట్టిన ఆ న్యూజిలాండ్ బ్యాటర్, అతడి కంటే కేవలం ఒక్క పాయింట్ మాత్రమే ముందుండటం విశేషం. ఐసీసీ తాజాగా విడుదల చేసిన వన్డే ర్యాంకింగ్స్‌లో న్యూజిలాండ్ మిడిల్ ఆర్డర్ బ్యాటర్ డారిల్ మిచెల్ అగ్రస్థానానికి చేరుకున్నాడు. వెస్టిండీస్‌తో జరిగిన మొదటి వన్డేలో మిచెల్ సెంచరీ (119 పరుగులు, 118 బంతులు) చేయడంతో, ఈ ప్రదర్శన అతడికి ర్యాంకింగ్‌లో బాగా కలిసొచ్చింది. అంతకుముందు మూడో స్థానంలో ఉన్న మిచెల్, ప్రస్తుతం 782 రేటింగ్ పాయింట్స్ తో నంబర్-1 స్థానాన్ని దక్కించుకున్నాడు. రోహిత్ శర్మ ఇప్పుడు 781 రేటింగ్ పాయింట్స్ తో రెండో స్థానానికి పడిపోయాడు. ఆఫ్ఘనిస్తాన్ ఆటగాడు ఇబ్రహీం జద్రాన్ మూడో స్థానంలో ఉన్నాడు. డారిల్ మిచెల్ అగ్రస్థానానికి చేరుకోవడం న్యూజిలాండ్ క్రికెట్ చరిత్రలో ఒక అరుదైన రికార్డు. ఎందుకంటే సుమారు 47 సంవత్సరాల తర్వాత న్యూజిలాండ్‌కు చెందిన ఒక బ్యాటర్ వన్డే ర్యాంకింగ్స్‌లో నంబర్-1 స్థానాన్ని దక్కించుకోవడం ఇదే తొలిసారి. ఇంతకుముందు 1979 సంవత్సరంలో గ్లెన్ టర్నర్ నంబర్-1 వన్డే బ్యాటర్‌గా నిలిచాడు. డారిల్ మిచెల్ ఈ



ఏడాది (2025) అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. ఈ సంవత్సరం 16 ఇన్నింగ్స్‌లలో 54.35 సగటుతో 761 రన్స్ చేశాడు. రోహిత్ శర్మ వన్డే ర్యాంకింగ్‌లో కేవలం ఒక్క పాయింట్ తేడాతో వెనుకబడటం వలన నంబర్-1 స్థానాన్ని తిరిగి దక్కించుకోవడానికి అతనికి వెంటనే ఒక చక్కటి అవకాశం ఉంది. నవంబర్ 30 నుంచి భారత్, సౌతాఫ్రికాతో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో తలపడనుంది. ఈ సిరీస్‌లోని మూడు మ్యాచ్‌లలోనూ రోహిత్ శర్మ మంచి ప్రదర్శన చేస్తే, డారిల్ మిచెల్‌ను దాటి మళ్లీ అగ్రస్థానాన్ని సొంతం చేసుకోవడం ఖాయం. రోహిత్ శర్మ ప్రస్తుతం టీ20, టెస్ట్ ఫార్మాట్‌ల నుంచి రిటైర్మెంట్ తీసుకుని కేవలం వన్డేలు మాత్రమే ఆడుతున్నాడు. ఐసీసీ వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో డారిల్ మిచెల్ (782), రోహిత్ శర్మ (781) మొదటి రెండు స్థానాల్లో ఉన్నారు. ఆ తర్వాత, ఇబ్రహీం జద్రాన్ (764), శుభమాన్ గిల్ (745), విరాట్ కోహ్లీ (725) వరుసగా మూడు, నాలుగు, ఐదు స్థానాల్లో కొనసాగుతున్నారు. భారత బ్యాటర్లలో శ్రేయస్ అయ్యర్ రెండు స్థానాలు మెరుగుపరుచుకుని ఎనిమిదో స్థానానికి చేరుకున్నాడు. శ్రీలంక ఆటగాడు చరిత్ అసలంక 3 స్థానాలు దిగజారి తొమ్మిదో స్థానానికి పడిపోవడం వలన బాబర్ ఆజం (ఆరో స్థానం) ప్రయోజనం కలిగింది.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..
8 కరీంనగర్ గురువారం 20 నవంబర్ 2025

# డిసెంబర్ 31 నుంచి నటనకు ఇక స్వస్తి

### సినీ ప్రస్థానానికి గుడ్‌బై చెప్పిన నటి తులసి


ప్రముఖ నటి తులసి తన దశాబ్దాల సినీ ప్రస్థానానికి ముగింపు పలికారు. డిసెంబరు 31 నుంచి అధికారికంగా రిటైర్‌మెంట్ తీసుకుంటున్నట్లు సోషల్ మీడియాలో ప్రకటించారు. తన రిటైర్‌మెంట్ జీవితాన్ని షిరిడీ సాయిబాబాకు అంకితం చేస్తున్నట్లు ఆమె తెలిపి అభిమానులను భావోద్వేగానికి గురిచేశారు. 1967లో బాలనటిగా రంగప్రవేశం చేసిన తులసి ఇప్పటి వరకు సుమారు 300కు పైగా తెలుగు, తమిళ్, కన్నడ, మలయాళం, భోజ్‌పురి చిత్రాల్లో నటించి ప్రత్యేక గుర్తింపు సాధించారు. ఇటీవలి వరకు ఆమె అనేక సినిమాల్లో క్యారెక్టర్ పాత్రలు వేసి మెప్పిస్తూ వచ్చారు. డిసెంబరు 31న షిరిడీ దర్శనానికి వెళ్తున్నానని, ఆ రోజు నుంచే తన రిటైర్‌మెంట్ ఉంటుందని ప్రకటించారు. ఈ మేరకు ఆమె సోషల్ మీడియాలో ఓ పోస్టు పెట్టారు. రిటైర్‌మెంట్ జీవితాన్ని సాయిబాబాకు అంకితం చేస్తున్నట్లు పేర్కొన్నారు. 1967లో తులసి సినీ రంగ ప్రవేశం చేశారు. 1974లో బాలచందర్ దర్శకత్వంలో వచ్చిన తమిళ చిత్రం 'ఆరంగేట్రం'లో బాలనటిగా ఆమెకు మంచి గుర్తింపు వచ్చింది. తెలుగు, తమిళ్, కన్నడ, మలయాళం, భోజ్‌పురి భాషల్లో సుమారు 300 చిత్రాల్లో నటించారు. కన్నడ దర్శకుడు శివమణిని వివాహం చేసుకున్న తర్వాత కొంతకాలం నటనకు విరామం ఇచ్చారు. ఆనంతరం క్యారెక్టర్ ఆర్టిస్టుగా రీ ఎంట్రీ ఇచ్చారు. విశ్వనాథ్ సినిమాల్లో ఎక్కువగా నటించిన తులసికి బాలనటిగా శంకరాభరణం ఎనలేని కీర్తిని తీసుకు వచ్చింది. ఆ తర్వాత చిరంజీవి హీరోగా వచ్చిన శుభలేఖ సినిమాలో సుధాకర్‌కు జోడీగా మెప్పించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.






## ఆంధ్రా కింగ్ తాలూకా ట్రైలర్ విడుదల

టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని హీరోగా దర్శకుడు పి. మహేష్ బాబు దర్శకత్వంలో తెరకెక్కుతున్న మాస్ ఎంటర్‌టైనర్ 'ఆంధ్రా కింగ్ తాలూకా'. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై రవిశంకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. వివేక్-మెర్విన్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం నవం ఓబర్ 28న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ ట్రైలర్ చూస్తుంటే ఈ చిత్రంలో రామ్.. ఒక సూపర్ స్టార్‌కి వీరాభిమానిగా కనిపించను ఓన్నారు. కన్నడ స్టార్ ఉపేంద్ర గారు పోషించిన 'ఆంధ్రా కింగ్' పాత్రకు రామ్ ఎంతటి డైహార్డ్ ఫ్యాన్ అనే అంశాన్ని ట్రైలర్ హైలైట్ చేసింది. రామ్ పోతినేని ఎనర్జీ, మాస్ డైలాగ్స్ టీజర్‌కు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. రామ్ సరసన భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తుండగా, ఉపేంద్ర కీలక పాత్ర పోషిస్తున్నారు. రావు రమేష్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ వంటి ప్రముఖ నటులు ఇతర ముఖ్యపాత్రల్లో కనిపిస్తున్నారు.




## నిన్న అదితి.. నేడు శ్రియా

### నకిలీ వాట్సప్ క్రియేట్ చేసిన దుండగులు

నటి అదితిరావు హైదరి పేరుతో ఇటీవల నకిలీ వాట్సప్ క్రియేట్ చేసి ఒక వ్యక్తి ఫొటోగ్రాఫర్లకు మెసేజ్ చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మరో నటి శ్రియ శరణ్ ఈ నకిలీ వాట్సప్ బారినపడ్డారు. ఈ విషయాన్ని తెలుపుతూ ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు. అభిమానులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ వాట్సప్ ఎవరిదో నాకు తెలియదు. దయచేసి ఇలాంటివారితో చాట్ చేసి మీ విలువైన సమయాన్ని వృథా చేసుకోకండి. ఇలా జరగడం నాకు బాధగా ఉంది. ఇది నేను కాదు.. ఈ నంబర్ నాది కాదు. దురదృష్టం ఏంటంటే.. ఈ వ్యక్తి నా సన్నిహితులను నేను కలిసి వర్క్ చేయనున్న వారికి మెసేజ్‌లు చేస్తున్నాడు. అందరూ అప్రమత్తంగా ఉండండి అంటూ శ్రియ తెలిపారు. తన పేరు, ఫొటో వినియోగిస్తూ ఓ వ్యక్తి ఫొటోగ్రాఫర్లను మోసం చేస్తున్నాడని, అలాంటి ఫేక్ అకౌంట్ నుంచి జాగ్రత్తగా ఉండాలంటూ నటి అదితిరావు హైదరి ఇటీవల విజ్ఞప్తి చేశారు. 'నా పేరుతో పాటు ఫొటోను ప్రొఫైల్‌గా పెట్టుకొని.. ఫొటోషూట్స్ పేరిట పలువురు ఫొటోగ్రాఫర్లకు మెసేజ్ చేస్తున్నట్టు తెలిసింది. ఫొటోషూట్ లాంటి వాటికోసం ఎవరినైనా కాంటాక్ట్ అవ్వాలన్నా.. నేను వ్యక్తిగత ఫోన్ నంబరు వాడను. నా టీమ్ ద్వారానే వారిని సంప్రదిస్తుంటా. ఒకవేళ మీకు ఇలాంటి మెసేజ్‌లు వస్తే.. మా ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా తెలియజేయండి' అని పేర్కొన్నారు.




## వారణాసి నుంచి రణకుంభ పాట విడుదల

దిగ్గజ దర్శకుడు రాజమౌళి, మహేశ్ బాబు కాంబినేషన్‌లో రాబోతున్న తాజా చిత్రం వారణాసి. ఈ సినిమాకు కేఎల్ నారాయణ నిర్మాతగా వ్యవవహరిస్తుండగా ఎంఎం కీరవాణి సంగీత అందించబోతున్నాడు. ప్రియాంక చోప్రా కథానాయికగా నటిస్తుండగా.. పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్‌గా కుంభ అనే పాత్రలో కనిపించబోతున్నాడు. అయితే ఇటీవలే ఈ మూవీ గ్లోబ్ ట్రాటర్ పేరుతో ఈవెంట్‌ను జరుపుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఇందులో పాడిన పృథ్వీరాజ్‌కి సంబంధించిన 'రణ కుంభ' పాటను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. 'ప్రళయం ప్రళయం' అంటూ సాగే ఈ పాట గూస్‌బంప్స్ తెప్పించేలా ఉంది. 'వారణాసి' సినిమాకు సంబంధించి ఇటీవలే రామోజీ ఫిల్మ్ సిటీలో గ్లోబ్ ట్రాటర్ అనే పేరుతో ఈవెంట్‌ను నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ వేడుక మొదట ప్రముఖ ఓటీటీ వేదిక జియో హాట్‌స్టార్‌లో మాత్రమే స్ట్రీమింగ్ అయ్యింది. అయితే తాజాగా ఈ వేడుకకు సంబంధించిన మొత్తం వీడియోను చిత్రబృందం యూట్యూబ్ వేదికగా వదిలింది. గంట 37 నిమిషాల నిడివి కలిగిన ఈ వీడియో ప్రస్తుతం డిజిటల్ వేదికగా వైరల్‌గా మారింది. కాగా ఈ వేడుకకు సంబంధించిన వీడియోకు వీక్షకుల సంఖ్య కూడా పెరుగుతోంది.

## మరో వివాదంలో ధనుష్

### టీవీ నటి మాన్యా ఆనంద్ సంచలన వ్యాఖ్యలు





నిత్యం ఏదో ఓ వార్తలో ప్రధానంగా నిలిచే తమిళ స్టార్ హీరో ధనుష్ పై మరో కొత్త వివాదం రేగింది. ఈసారి ప్రముఖ టీవీ నటి మాన్యా ఆనంద్ చేసిన సంచలన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆమె వెల్లడించిన విషయాలు ఇప్పుడు తమిళ సినీ పరిశ్రమలో పెద్ద కలకలం రేపుతున్నాయి. వివరాల్లోకి వెళితే.. ధనుష్ హీరోగా చేస్తున్న ఓ సినిమాలో ముఖ్యమైన పాత్ర ఇస్తామని చెప్పి ఆయన మేనేజర్ శ్రేయాస్ తనను సంప్రదించాడని, నేను కూడా 'ఒక మంచి అవకాశం వస్తుందని నిజంగా నమ్మాను. కానీ రోజులు గడిచేకొద్దీ వాళ్లు అడిగిన మాటలు, ప్రవర్తన చూసి నేను షాక్ అయ్యానని పేర్కొంది. 'పాత్ర కోసం కొన్ని కమిట్‌మెంట్‌లు ఇవ్వాలి' అని సూచిస్తూ, ధనుష్‌తో 'అడ్జస్ట్మెంట్' చేయాలని ఒత్తిడి తెచ్చినట్లు ఆమె ఆరోపించింది. వారి అసలు ఉద్దేశం త్వరగానే తెలుసుకుని నేను జాగ్రత్త పడ్డానని కానీ పాత్ర కోసం మహిళలపై ఇలాంటి ఒత్తిడి తేవడం చాలా తప్పని మాన్యా ఇంటర్వ్యూలో తెలిపింది. ఆ విషయం నన్ను తీవ్రంగా కలచివేసిందని వివరించింది. ఇంకా మాన్యా మాట్లాడుతూ..ఇలాంటి ఒత్తిళ్లు, 'అడ్జస్ట్మెంట్' పేరుతో జరిగే అనైతిక డిమాండ్లు చిత్రపరిశ్రమలో ఇంకా కొనసాగుతున్నాయని, కొత్తగా వచ్చే నటీమణులు ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొన్నప్పుడు భయంతో బయట పెట్టలేరని, ఈ విషయాలు బహిరంగంగా చెప్పడానికి చాలా ధైర్యం కావాలని, తనలాంటి వారు మాట్లాడితేనే మార్పు వస్తుందని ఆమె అన్నారు. అయితే.. అమె ఈ ఘటన ఎప్పుడు జరిగింది, ఏ సినిమా విషయంలో చోటు చేసుకున్నది, ఇప్పుడే ఎందుకు బయట పెట్టిందనే విషయాలు మాత్రం చెప్పలేదు. అయితే అయితే ధనుష్, లేదా ఆయన టీమ్, మేనేజర్ శ్రేయాస్ ఈ ఆరోపణలపై ఇప్పటి వరకు ఎవరూ స్పందించలేదు. అయితే.. వైరల్‌గా మారిన ఈ వివాదంపై అరోపణలు చేసిన నటి మాన్యా ఆనంద్ స్పందించి ఇన్స్టాలో ఓ న్యూస్ షేర్ చేసుకుంది. నా ఇంటర్వ్యూ అధారంగా చాలా ఛానళ్లు ధనుష్‌పై తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్నాయని స్పష్టం చేసింది. దయచేసి ఒరిజినల్ వీడియోను చూసి ఓ నిర్ణయానికి వచ్చి మట్లాడండి అని కోరింది. నన్ను సంప్రదించిన వ్యక్తి తన పేరు శ్రేయాస్ అని చెప్పుకుంటూ సినిమాకి అవకాశాలు ఇస్తానని మాట్లాడిన వ్యక్తి నిజమైనవాడు కాకపోవచ్చని నేను ఆ వీడియోలో స్పష్టంగా పేర్కొన్నానని, ఆ నంబర్‌ను ధనుష్ సర్ టీమ్‌కు పంపించి నిజానిజాలు తెలుసుకుంటానని కూడా చెప్పానని వివరించింది. అందరూ దయచేసి తప్పుడు వార్తలు వైరల్ చేయవద్దని వేడుకుంది..ట్రోలింగ్, వైరల్ చేసే ముందు ఒరిజినల్ వీడియోను చూడండి అని కోరింది. మాన్య గతంలో తెలుగులో జెమిని టీవీలో వచ్చిన భాగ్య రేఖ అనే సీరియల్‌లోనూ నటించింది.

Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: **9119949944, 966605221**

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
20 నవంబర్ 2025


# కేంద్రాన్ని ఒత్తిడి చేయడం లో కాంగ్రెస్ పార్టీ విఫలం

- రేపటి శాంతియుత ధర్నా రాస్తారోకోని విజయవంతం చేయండి
- బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ రూపునర్ రమేష్

**నేటి సాక్షి, కొమురం భీం ఆసిఫాబాద్ :** రానున్న రోజుల్లో బీసీ రిజర్వేషన్ కోసం ఉధృతంగా ఉద్యమిస్తాం బీసీ రిజర్వేషన్ అమలు కోసం కేంద్ర ప్రభుత్వంపై పోరాడాల్సిన కాంగ్రెస్ పార్టీ వెనకడుగు వేసిందని బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ రూపునర్ రమేష్ అన్నారు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి బీసీ రిజర్వేషన్ల చట్టానికి ఆమోదం తెలపకుండా బీసీలకు అన్యాయం చేస్తుందని కేంద్రం పై పోరాడాల్సిన రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ వెనుకడుగు వేయడం సిగ్గుచేటు అన్నారు రేపు కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద ఉదయం 10 గంటలకు రాస్తారోకో నిర్వహించనున్నట్లు ఈ రాస్తారోఖోను, శాంతియుత ధర్నాను జిల్లాలోని బీసీలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు డిసెంబరు ఒకటి నుండి జరిగే పార్లమెంట్ సమావేశాలను వేదికగా చేసుకొని కాంగ్రెస్ పార్టీ కేంద్రంపై పోరాడాలని అన్నారు, కేంద్ర ప్రభుత్వం తక్షణమే రిజర్వేషన్ల చట్టాన్ని పార్లమెంటులో రాజ్యాంగ సవరణ చేసి ఆమోదిం చాలన్నారు బీసీలతో చెలగాటం ఆడితే ఊరుకునేది లేదని రానున్న రోజుల్లో ఓట్ల ద్వారా బీసీ వ్యతిరేక పార్టీలకు బుద్ధి చెప్తాం అన్నారు ఈ సమావేశంలో బీసీ జేఏసీ జిల్లా కోఆర్డినేటర్ ఆవిడపు ప్రణయ్ కుమార్, బీసీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వైరాగడే మారుతి, బీసీ సంక్షేమ సంఘం అసిఫాబాద్ మండల అధ్యక్షుడు సిరికొండ సాయికృష్ణ, సంజీవ్ తదితరులు ఉన్నారు



# న్యాయం కోసం వాటర్ ట్యాంక్ ఎక్కిన మహిళ

- తొర్రూర్‌లో అలజడి- వారసత్వ భూమిపై న్యాయం కోసం వాటర్ ట్యాంక్ ఎక్కిన మహిళ !
- ఎస్సై ఉపేందర్‌పై చర్యలు తీసేవరకు దిగేది లేదన్న అంబేద్కర్ కాలనీవాసి మంగళపల్లి యాకంత

**నేటి సాక్షి - మహబూబాబాద (భూక్యా రవి నాయక్) ఎ నవంబర్ 19 :**తొర్రూర్ పట్టణం ఈ ఉదయం ఒక్కసారిగా జనసంచారం, అరుపులు, అల్లర్లు, పోలీసుల రాకపోకలతో కిక్కిరిసిపోయింది. సాధారణంగా నిశ్శబ్దంగా ఉండే అంబేద్కర్ కాలనీ పరిసరాలు ఈ రోజు వాటర్ ట్యాంక్ పైన ప్రారంభమైన యాకంత ఆందోళనతో గందరగోళాన్ని తలపించాయి. అంబేద్కర్ కాలనీకి చెందిన మంగళపల్లి యాకాంత , తన కుటుంబానికి సొంతంగా రావాల్సిన వారసత్వ భూమి విషయంలో పోలీసు అధికారులు సహకరించడం లేదని ఆరోపిస్తూ ఉదయం తొలిగంటల్లోనే పట్టణ మధ్యలో ఉన్న భారీ వాటర్ ట్యాంక్ ఎక్కి, పై నుండి మైఖ్ లాగా అరుస్తూ ఆందోళన మొదలెట్టాడు."ఎస్సై ఉపేందర్ కావాలనే నా భూమి రాకుండా అడ్డుకుంటున్నాడు! న్యాయం జరిగే వరకు దిగేది లేదు" ం యాకంత గర్జన పై నుంచి యాకంత ఘాటుగా చేసిన ఆరోపణలు, వ్యాఖ్యలు, నినాదాలు అక్కడికి చేరుకున్న ప్రజలను ఒక్కసారిగా షాక్‌కు గురిచేశాయి.ఏకాంత మాట్లాడుతూ 'నాకు రావాల్సిన భూమిని ఎవరి ఒత్తిడికో భయపడి అడ్డుకుంటున్నారు!"" ఎస్సై ఉపేందర్‌ను వెంటనే సస్పెండ్ చేసి విచారణ చేయాలి!""ప్రజల హక్కులు లాఠీలతో కాదు, న్యాయంతో ఇవ్వాలి!""నా సమస్యను పరిష్కరించే వరకు నేను ట్యాంక్ దిగను!" అంటూ నినాదాలు చేయడంతో మొత్తం ప్రాంతం హోరెత్తిపోయింది.ప్రజల రద్దీ, ఉద్రిక్తతుట్యాంక్ కింద పోలీసు, రెవెన్యూ, అగ్నిమాపక దళాల హడావిడి అతని చర్యతో ఒక్కసారిగా హైఅలర్ట్ ప్రకటించిన అధికారులు స్థానిక పోలీసు బలగం రెవెన్యూ అధికారులు అగ్నిమాపక సిబ్బంది మునిసిపల్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఏకాంత ఎత్తైన వాటర్ ట్యాంక్‌పై నిలచి ఉండడంతో, ఎలాంటి ప్రమాదం జరగకుండా అధికారులు తాళాలు తెచ్చి భద్రతా ఏర్పాట్లు చేపట్టారు.కాలనీ ప్రజలు, స్థానికులు సంఘటన స్థలానికి చేరి మద్దతు యక్కంత ఆరోపణలు క్షణాల్లోనే పట్టణమంతా వ్యాపించడంతో స్థానికులు, అంబేద్కర్ కాలనీ వాసులు, యువత, కుటుంబ సభ్యులు ఘటనా స్థలానికి చేరుకున్నారు.అందరూ ఏకాంత చర్యకు మద్దతిస్తూ "ఎస్సై దుర్వినియోగం వెంటనే ఆపాలి!","వారసత్వ భూమిపై న్యాయం జరగాలి!" అంటూ నినాదాలు చేశారు.అధికారుల చర్చలు, ఒత్తిడి ం కానీ ఏకాంత మొండిగా 'చర్యలు తీసేవరకు దిగను' అధికారులు ఎన్నోసార్లు పిలుస్తూ, అర్థం చెబుతూ ప్రయత్నించినా, ఏకాంత మాత్రం ఎస్సైపై అధికారిక చర్యల ప్రకటన వచ్చే వరకు దిగేది లేదని పట్టు పట్టాడు.పట్టణంలో పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో, పెద్ద సంఖ్యలో పోలీసులు మొహరించబడ్డారు. భూమి వివాదం ఎందుకు? ప్రజల్లో చర్చ యకంత కుటుంబానికి వచ్చిన భూమి పత్రాలు ఇస్తున్న ప్రక్రియలో:ప్రభావశీలుల ఒత్తిడి? పోలీసు అధికారుల జోక్యం? రెవెన్యూ శాఖ నిర్లక్ష్యం? అన్న అనుమానాలు ప్రజల్లో చర్చకు దారితీస్తున్నాయి."ఒక కుటుంబం భూమి కోసం వాటర్ ట్యాంక్ ఎక్కాల్సిన పరిస్థితి వచ్చిందంటే- ఇది సిస్టమ్ వైఫల్యం!" అంటూ పలువురు ఘాటుగా వ్యాఖ్యానిస్తున్నారు.



### పోలీసు శాఖ స్పందన కోసం ఎదురుచూపులు

యాకంత చేసిన ఆరోపణలు తీవ్రతరం కావడంతో జిల్లాలోని ఉన్నతాధికారులు కూడా దృష్టి సారించాల్సి వచ్చింది.ఎస్సై ఉపేందర్‌పై విచారణ జరుగుతుందా? యాకంత కుటుంబానికి న్యాయం ఎప్పుడు? అనే ప్రశ్నలతో తొర్రూర్ ప్రజలు ఎదురు చూస్తున్నారు.తొర్రూర్ పట్టణం ఇప్పటివరకు ఎప్పుడూ చూసినట్లులేని పెద్ద హంగామా పెద్ద సంఖ్యలో ప్రజలు చేరడంతో పట్టణంలో ట్రాఫిక్ నిలిచిపోయింది.సోషల్ మీడియాలో ఫోటోలు, వీడియోలు వైరల్ అయ్యాయి.స్థానికంగా ఈ సంఘటన ఒక పెద్ద చర్చ, దుమారం రేపింది.

# ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

- మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలు...
- ఉక్కు మహిళా ఇందిరమ్మ...
- మార్కెట్ చైర్మన్ రూప్ల నాయక్

**నేటి సాక్షి, ధర్మారం (నవంబర్ 19) :** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ఆవరణలో బుధవారం రోజున మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మార్కెట్ చైర్మన్ రూప్ల నాయక్ వారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారతదేశానికి మొట్టమొదటి ప్రధానమంత్రిగా ఎన్నికై దేశానికి ఎనలేనని సేవలు చేసి, దేశవ్యాప్తంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, పక్కా ఇల్లు నిర్మించి, భూమి లేని నిరుపేదలకు భూములు పంచి నిరుపేదల గుండెల్లో చిరస్థాయిగా ఇందిరమ్మగా నిలిచిపోయిందని ఆమె సేవలను కొనియాడారు. ఉక్కు మహిళా ఇందిరమ్మ పేద ప్రజలకు అండగా నిలిచిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చెర్మెన్ ఆరిగే లింగయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, నంది మేడారం గ్రామ శాఖ అధ్యక్షుడు ఉత్తెం రాజయ్య, యూత్ అధ్యక్షులు సోగాల తిరుపతి, ఓరేం చిరంజీవి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, హమాలీలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# బొల్లారంలో ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



**నేటి సాక్షి (జిన్నారం) :** బొల్లారం మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ కాలనీలో ఉన్న ఇందిరా గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండ్ల మహేందర్ రెడ్డి, స్థానిక బాలాజీ నగర్ వాసుల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గుండ్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశపు కీర్తిని ప్రపంచం నలుమూలల చాటిచెప్పిన ఉక్కు మహిళా ఇందిరాగాంధీ. ఈ సందర్భంగా కొనియాడారు.ఆమె రాజకీయ, వ్యక్తిగత జీవితంలో ఎన్నో ఒడుదొడుకులను ఎదుర్కొని శక్తివంతమైన నాయకురాలిగా భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది అని అన్నారు. భారతదేశ మొట్ట మొదటి మహిళా ప్రధానిగా భాద్యతలు స్వీకరించినా మహిళా ఇందిరాగాంధి అని గుర్తు చేసారు. ఇందిరాగాంధీ ప్రధానిగా భాద్యతలు స్వీకరించిన తర్వాత ఎన్నో విప్లవాత్మమైన మార్పులకు శ్రీకారం చుట్టారని తెలిపారు. భారతదేశ ప్రధానిమంత్రిగా రెండుసార్లు భాద్యతలు చేపట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీను సెట్ సందీప్ రెడ్డి, సుధాకర్ ప్రభు,మని చెందన్ రాజు, వికాస్ సోను కార్తీక్ రెడ్డి, పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మధుమేహ పరీక్షలు




**నేటి సాక్షి, గన్నేరువరం,(బుర్ర అంజయ్య గౌడ్) :** గన్నేరువరం మండలం కేంద్రం లో బుధవారం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ డిస్టిక్ 320 జి గవర్నర్ సింహరాజు కోదండరాం నేతృత్వంలో మధుమేహ పరీక్షలు నిర్వహించారు .లయన్స్ క్లబ్ ప్రతి సంవత్సరం నవంబర్ మాసంలో 2018 నుండి 2025 సంవత్సరం వరకు లయన్స్ క్లబ్ ద్వారా ప్రజలకు ఉచిత మధుమేహ బిపి పరీక్షలు నిర్వహిస్తున్నానమని , గన్నేరువరం హై స్కూల్ వద్ద రైతులకు పరీక్షలు చేసి మధుమేహం ఎక్కువ ఉన్నవారికి తగిన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగిందని తెలిపారు .ఈ కార్యక్రమంలో రూరల్ డయాబెటిక్ మెంబర్ లయన్ బూర శ్రీనివాస్, సెక్రటరీ లయన్ జీల ఎల్లయ్య ,ట్రెజరర్ లయన్ తెల్ల భాస్కర్ మరియు,బుర్ర అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి కృప ప్రజలందరిపై ఉండాలి- నడికుడ శివ

### కుటుంబ సమేతంగా అయ్యప్ప స్వామి పూజలో పాల్గొన్న కార్మిక శాఖ అధ్యక్షులు నడుకుల శివ



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 19 :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లో.. కార్మిక శాఖ అధ్యక్షులు నడికుడ శివ మాట్లాడుతూ.. అయ్యప్ప స్వామి కృప ప్రజలందరి పైన ఉండాలని కొనియాడారు అయ్యప్ప స్వామి పూజ కార్యక్రమంలో కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించి అనంతరం నిష్టగా 41 రోజు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి భక్తులందరూ శబరిమలై యాత్రకు బయలుదేరే ప్రతి ఒక్కరు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా.. ప్రతి ఒక్కరిని వేడుకోవడం జరిగింది అని మహేశ్వరం నియోజకవర్గం కార్మిక శాఖ అధ్యక్షులు నడికుడ శివ తెలియజేశారు

# ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ప్రభుత్వ హాస్పటల్లో పండ్ల పంపిణీ

### మహేశ్వరం నియోజకవర్గం కార్మిక శాఖ అధ్యక్షుడు నడికుడ శివ



**నేటిసాక్షి ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 19:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని.. కార్మిక శాఖ అధ్యక్షులు నడకుడ శివ మాట్లాడుతూ.. ఇంద్ర గాంధీ జయంతి సందర్భంగా మహేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వైద్యులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది ఇందిరమ్మ రాజ్యంలో.. మహిళలకు పెద్దపీట వేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చీరల పంపిణీ చేయడం జరిగిందని తెలియజేస్తూ.. ఇందిరమ్మ రాజ్యం అంటేనే పేదల పక్షాన ప్రజల సంక్షేమం కొరకై ప్రతినిత్యం ప్రజల్లో ఉండే ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు రిజర్వేషన్లతో పాటు మహిళలకు సంఘాలకు జీరో వడ్డీ రుణాలు పెట్రోల్ బంకులు అప్పగించడం 500 కి గ్యాస్ సిలిండర్ ఆర్టీసీలో ఉచిత ప్రయాణం సౌకర్యం కాకుండా బస్సులకు యజమాన్యాలను కూడా ఆడబిడ్డలను చేశాం సోలార్ పవర్ ప్లాంట్ అందించడానికి ప్రత్యేక కార్యచరణలో ముందుకు వెళ్తున్నామని ఇందిరాగాంధీ జయంతి వేడుక సందర్భంగా ఘన నివాళి అర్పించిన మహేశ్వరం నియోజకవర్గం కార్మిక శాఖ అధ్యక్షులు నడకుడా శివ

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
10
గురువారం
20 నవంబర్ 2025

# మహిళలు గ్రంథాలయాలపై అవగాహన కలిగి ఉండాలి



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి నవంబర్ 19 :**మహిళలు గ్రంథాలయాలపై అవగాహన కలిగి ఉండాలని వెలుగు ఏటీఎం సుబ్రహ్మణ్యం అన్నారు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా బుధవారం స్థానిక వెలుగు కార్యాలయంలో మహిళలకు ముగ్గులు పాటల పోటీలు నిర్వహించారు ఇందులో గెలుపొందిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందించారు సుమారు 50 మంది మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు వాటి ప్రాముఖ్యతపై ప్రముఖులు వివరించారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి సోమశేఖర్ వెలుగు సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు

# ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



**నేటి సాక్షి,నారాయణపేట, నవంబర్ 19 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో భారత తొలి మహిళా ప్రధాని ,భారతరత్న,ఉక్కు మహిళగా పేరుగాంచిన స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ గారి 108 వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నారాయణపేట జిల్లా నాయకులు ఎస్.సూర్య మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు ఈ సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరాగాంధీ గారి హాయంలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చి బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే రాబోయే రోజులలో కూడా ప్రజలకు, అట్టడుగునా ఉన్న ప్రతి ఒక్కరికి కూడా మరిన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మరికల్ మండల అధ్యక్షులు వీరన్న , జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు గొల్ల కృష్ణయ్య , మరికల్ పట్టణ అధ్యక్షులు హరీష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కె.ఆంజనేయులు,పోలేమోని రామకృష్ణ,గోవర్ధన్,గొల్ల రాజు, రామకృష్ణారెడ్డి జె రవి,టైసన్ రఘు, పి రఘు, బొంత మొగులయ్య,అంజి రెడ్డి, దామోదర్ రెడ్డి,ఏం రఘు, పి.శ్రీనివాసులు,వి.నాగరాజు,గొల్ల ఆంజనేయులు,ె క.రాజు, మల్లారెడ్డి,చెన్నారెడ్డి, కురుమన్న,చెన్నప్ప ,గొల్ల విజయ్,అల్లబక్ష్, హనీఫ్, షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

# జాజాపూర్ లో ఆకట్టుకున్న 55 మంది ఝాన్సీరాణులు

**సాహసానికి సంకేతం వీరనారి లక్ష్మీబాయి జీవితం....**




**నేటి సాక్షి,నారాయణపేట, నవంబర్ 19 :** వీరనారి లక్ష్మీబాయి జయంతి సందర్భంగా జాజాపూర్ ఉన్నత పాఠశాలలో 55 మంది బాలికలు వీరనారి వేషధారణ ధరించి మణికర్ణిక నృత్యాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం వీరోచితంగా పోరాడి బ్రిటిష్ వారిని గడగడలాడించి అతి చిన్న వయసులో దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన ఝాన్సీరాణి లక్ష్మీబాయి జీవితం అందరికీ ఆదర్శమని అన్నారు. పిల్లల్లో ధైర్య సాహసాలు నింపడం కోసమే ఝాన్సీ రాణి వేషధారణ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. బాల బాలికలు ఆమెను ఆదర్శంగా తీసుకొని క్రమశిక్షణతో, ధైర్యంతో ఎదగాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఈ మధుసూదన్ భాను ప్రకాష్ మంగళ శ్రీదేవి పి శిరీష టీ నిర్మల శశిరేఖ ఏ ప్రతాప్ నర్సింలు రఘురామేశ్వర్ రెడ్డి మాణిక్యప్ప మరియు వెంకటేష్ పాల్గొన్నారు.

# ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా హస్పటల్లో పంపిణీ

- **కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం మండల్ అధ్యక్షులు ఆవుల యాదయ్య**



**నేటిసాక్షి ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 19:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో.. ఇందిరాగాంధీ 108వ జయంతి సందర్భంగా మహేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రిలో కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం మండల్ అధ్యక్షులు ఆవుల యాదయ్య ఆధ్వర్యంలో..రోగులకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది ముందుగా పార్టీ ఆఫీస్ దగ్గర ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు నిర్వహించిన అనంతరం ఆవుల యాదయ్య మాట్లాడుతూ భారతదేశపు మొదటి మహిళా ప్రధానమంత్రిగా ఇందిరా గాంధీ మన దేశం కోసం అహర్నిశలు కృషి చేశారని తెలియజేస్తూ ఆమె తీసుకున్న నిర్ణయాలు భారత రాజకీయాలలో కీలకమైనవి దేశ సమగ్రత మరియు అభివృద్ధికి ఆమె చేసిన కృషిని ఈ సందర్భంగా స్మరించుకున్నారు అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు.. ఇందిరమ్మ రాజ్యం అంటే పేదల రాజ్యం అని తెలియజేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో పాటు 500 కే గ్యాస్ 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ లాంటి పథకాలు ఎన్నో ఇందిరమ్మ రాజ్యంలో కొనసాగుతున్నాయని అలాగే ప్రతి పేదవాడికి ఇందిరమ్మ పేరుతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం లాంటి పథకాలు నిర్వహించడం ఇందిరమ్మకి ఘన నివాళిగా తెలియజేస్తూ ఈ యొక్క కార్యక్రమంలో.. కాకి ఈశ్వర్, ఎడమ మోహన్ రెడ్డి, అల్లే కుమార్, శివగంగా టెంపుల్ చైర్మన్, మార్కెటింగ్ వైస్ చైర్మన్ గ్రామ శాఖ అధ్యక్షుడు లాజర్ మార్కెట్ డైరెక్టర్ అల్లి బిక్షపతి నడికుడి శివ ఎన్ ఎస్ యు మంత్రి బాలరాజ్ బలెప్పగా కుమార్ యాదవ్ ఏపూరి నరసింహ గొల్లూరి రాజు యూత్ ప్రెసిడెంట్ పాండు నాయక్ మాజీ ఎంపీటీసీ రవీంద్రనాథ్ గ్రామ అధ్యక్షులు మరియు కాంగ్రెస్ నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని ఘన నివాళి అర్పించడం జరిగింది

# దేశానికి ఇందిర సేవలు చిరస్మరణీయం..




- **జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్,మాజీ మున్సిపల్ చైర్పెర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, గిరి నాగభూషణం**

**నేటి సాక్షి - జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :**జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇందిరా గాంధీ జయంతిని నిర్వహించారు., ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వీర వనిత ఇందిరా గాంధీ అని కొనియాడారు. దేశం కోసం చేసిన సేవలు మరవలేనివన్నారు. ఇందిరా గాంధీ ప్రధానిగా దేశానికి చేసిన సేవలు మరువలేనివని స్ఫూర్తిదాయకమైన పాలన అందించారని దేశానికే కాదు ఇందిరాగాంధీ ప్రపంచానికి ఆదర్శప్రాయులని ఎమ్మెల్యే అన్నారు. ఇందిరాగాంధీ భారతీయ మహిళా శక్తికి ధైర్య సాహసాలకు ప్రత్యేక అని తెలిపారు. ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుని భారతదేశాన్ని ప్రపంచ పటంలో శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దారు అని తెలిపారు. దేశ మాజీ ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ చేసిన సంస్కరణలు అందరికీ ఆదర్శంగా నిలుస్తాయని మాజీ మున్సిపల్ ఛైర్పెర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. ఇందిరాగాంధీ నాయకత్వంలో భారతదేశం అంతర్జాతీయ వేదికలపై సత్తా చాటిందని, ప్రపంచ దేశాలు భారతదేశాన్ని గౌరవించే స్థాయికి చేర్చిందని ఎమ్మెల్యే అన్నారు. ప్రజల సంక్షేమం, దేశ అభివృద్ధి కోసం నిరంతరం కృషిచేసిన ఇందిరా గాంధీ సేవలను తరతరాలు గుర్తు చేసుకుంటూ నడుచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, అనుచరులు పాల్గొన్నారు.

# జాగృతి జనం బాటలో భాగస్వామ్యం

- **జాగృతి జనం బాటలో భాగస్వామ్యం కండిఎకప్పటి పాండురంగారెడ్డి**
- **21న మహేశ్వరం నియోజకవర్గం లో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు పర్యటన**

**నేటిసాక్షి ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 19:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లో జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ…జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న 'జనం బాట' పర్యటనకు రంగారెడ్డి జిల్లాలో ఏర్పాట్లు ఊపందుకున్నాయి. ప్రజల్లోకి నేరుగా వెళ్లి వారి సమస్యలను అర్థం చేసుకోవడమే లక్ష్యంగా కవిత ఈ నెల 20, 21 తేదీల్లో జిల్లాలోని కీలక నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు. 20న శేరిలింగంపల్లి, మదల, రాజేంద్రనగర్, చేవెళ్ల, షాద్‌నగర్ నియోజకవర్గాల్లో%ూ% 21న మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, ఎల్బీ నగర్ నియోజకవర్గాల్లో పర్యటన నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో పార్టీ నాయకులు రూట్‌మ్యాప్‌ను సిద్ధం చేస్తూ ఏర్పాట్లపై పర్యవేక్షణ చేస్తున్నారు. ఈ సందర్భంగా జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ, జనం బాట ప్రజల వాస్తవకమైన జీవన పరిస్థితులను తెలుసుకునే వేదికగా మారిందన్నారు. గ్రామాలు, బస్తీలు తిరుగుతూ ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుంటూ కవిత ముందుకు వచ్చిన తీరు ప్రశంసనీయం అని ఆయన పేర్కొన్నారు. జనం బాట కార్యక్రమం ద్వారా ప్రజల్లో జాగృతి, అవగాహన మరింత పెరుగుతోందని, ప్రజల స్పందన ఉత్సాహభరితంగా ఉ ందని తెలిపారు. ఈ పర్యటనతో జిల్లాలోని సమస్యలు స్పష్టంగా బయటపడతాయని, వాటి పరిష్కారానికి జాగృతి ప్రయత్నాలు కొనసాగుతాయన్నారు. కప్పాటి పాండు రంగారెడ్డి తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు. రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్



# పోలీసుల నిర్లక్ష్యం- సర్కారు వైఫల్యం!

- **కర్రె రాజశేఖర్ కుల దురహంకార హత్యతో రాష్ట్రం మండి పోతోంది**
- **కుల దురహంకార హత్యలతో రాష్ట్రం కుదిపేసిన ఎల్లంపల్లి!**
- **పోలీసులు వినకపోతే ప్రాణాలే పోతాయి.... ఇది రాష్ట్రంలో దళితుల పరిస్థితి!**




**నేటి సాక్షి మహబూబాబా ద్ (భూక్యా ravi నాయక్) నవంబర్ 19 :** నరసింహుల పేట మండల కేంద్రంలో నిరసన రంగారెడ్డి జిల్లా ఎల్లంపల్లిలో దళిత యువకుడు కర్రె రాజశేఖర్‌పై జరిగిన దారుణ హత్య రాష్ట్రవ్యాప్తంగా ఆగ్రహాన్ని రగిలిస్తోంది. అర్ధరాత్రి కిడ్నాప్ చేసి, క్రూరంగా హత్య చేసి, శవాన్ని దహనం చేసిన ఘటనపై నరసింహులపేటలోని అంబేద్కర్ విగ్రహం ముందు కేవీపీఎస్ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం జరిగింది. నిరసనలో పాల్గొన్న కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకూబ్ తీవ్రంగా మండిపడి మాట్లాడుతూ ు "ఈ హత్య వెనుక ప్రభుత్వ వైఫల్యం, పోలీసుల నిర్లక్ష్యం, దళితులపై పెరుగుతున్న కుల ఉ న్మాదం స్పష్టంగా కనిపిస్తున్నాయి" అని తెలిపారు. నెల పాటు బాధితురాలైన భార్య ఫిర్యాదులు చేసినా పోలీసులు కేసుని విచారించకపోవడం, బాధిత కుటుంబానికే బెదిరింపులు రావడం, ప్రేమ వివాహం అంశాన్ని సీరియస్‌గా తీసుకోకపోవడయిఅల్ ఇవే రాజశేఖర్ ప్రాణాల్ని బలిగొన్నాయని యాకూబ్ స్పష్టం చేశారు. య- ువతి తండ్రి వెంకటేష్ స్వయంగా మృతుడి ఇంటికి వెళ్లి బయటకు తీసుకెళ్లినప్పటికీ, అది వరకు కూడా పోలీసులు స్పందించకపోవడం వ్యవస్థ యొక్క అసలు బట్టలు విప్పిందని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. "తమ్ముడు ప్రేమ పేరుతో అన్నను పోలీసులు వేధించడం, మరోవైపు కులవాదులు ప్రాణాలు తీసేయడయిఇది దళితులపై జరుగుతున్న పద్ధతిపూర్వక దాడుల భాగం. రాష్ట్రవ్యాప్తంగా కుల దురాహంకార హత్యలు పెరుగుతున్నాయి, ప్రభుత్వం మాత్రం మౌనం వహిస్తోంది. దళితులను రక్షించడంలో పోలీసుల వైఫల్యాన్ని ఇక ప్రజలు సహించరు" అని యాకూబ్ గట్టిగా హెచ్చరించారు. శాసనసభలో ప్రత్యేక చర్చ నిర్వహించి కులాంతర వివాహితుల రక్షణ చట్టం వెంటనే తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. కాకపోతే రాష్ట్రంలోని ప్రతి పోలీస్ స్టేషన్ ముందు కూర్చుని ముట్టడించడానికి కూడా వెనుకాడమని స్పష్టం చేశారు. రాజశేఖర్ కుటుంబానికి 50 లక్షల పరిహారం, ఆయన భార్యకు ప్రభుత్వ ఉద్యోగం, అలాగే కుటుంబానికి ప్రత్యేక పోలీసు రక్షణ ఇవ్వాలని అధికారులను డిమాండ్ చేశారు. "దళితుల ప్రాణాలు చౌక కాదు. నిందితులను కఠినంగా శిక్షించకపోతే రాష్ట్రంలో భారీ ప్రజా ఉద్యమం తలెత్తుతుంది. దళితులపై కుల హింసకు ఇక మేము లొంగం, పోరాటమే మార్గం" అని యాకూబ్ ఘాటుగా ప్రకటించారు. ఈ నిరసన కార్యక్రమంలో చిర్ర సతీష్, బానోత్ సర్వన్, వెంకన్న, నరేష్ తదితరులు దళితులు గిరిజన సంఘాలు పాల్గొన్నారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
20 నవంబర్ 2025
11

# ఘనంగా వీర నారి ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలు

- **స్ఫూర్తిదాయకం- వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి సాహసం- రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ -ACS రాజు**

**నేటి సాక్షి - జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి సందర్భంగా భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తా వద్ద ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు . నాయకులు మాట్లాడుతూ భారతదేశాన్ని ఆక్రమించిన శత్రువులను గడగడలాడించిన వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి సాహసం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని,ఆమె జీవితం నుంచి మనం ఎన్నో విషయాలు నేర్చుకోవాల్సి ఉందని తెలిపారు. శత్రువెంత బలవంతుడైనా మొక్కవోని ధైర్యంతో స్వాభిమానం కోసం అంతిమశ్వాస వరకు పోరాడటం%ా % ఆమె ఈ సమాజానికిచ్చిన సందేశంగా తెలిపారు. మహిళలు రణరంగంలో విజృంభిస్తే అపరకాళీ అవతారమే అని నిరూపించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ %ాజూ% రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీనాదం, కార్యదర్శి సింగం గంగాధర్ ఉపాధ్యక్షులు వేముల పోచమల్లు సమరసత వేదిక జిల్లా అధ్యక్షులు చిట్ల గంగాధర్ కిసాన్ సంగ్ జిల్లా అధ్యక్షులు గంద్ర ప్రసాద్ రావు కొత్తకొండ బాలన్న,మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్,ఎడమల వెంకట్ రెడ్డి,నరేందుల శ్రీనివాస్,బాశెట్టి ప్రభాకర్ ,బొందుకూరి శ్రీనివాస్,గాదాసు భూమన్న,సిరిపురం గంగారాం, కె ఆర్ కృష్ణ,రాయికల్ రామచంద్రం,మారిశెట్టి సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# దేశానికి ఇందిరా సేవలు చిరస్మరణీయం -సిహెచ్ యాదయ్య



- **మహేశ్వరం నియోజకవర్గం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య**

**నేటిసాక్షి ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 19 :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ.. ఇందిరా గాంధీ జయంతిని నిర్వహించారు., ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య మాట్లాడుతూ భారత దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వీర వనిత ఇందిరా గాంధీ అని కొనియాడారు. దేశం కోసం చేసిన సేవలు మరవలేనివన్నారు. ఇందిరా గాంధీ ప్రధానిగా దేశానికి చేసిన సేవలు మరువలేనివని స్ఫూర్తిదాయకమైన పాలన అందించారని దేశానికే కాదు ఇందిరాగాంధీ ప్రపంచానికి ఆదర్శప్రాయులని ఎమ్మెల్యే అన్నారు. ఇందిరాగాంధీ భారతీయ మహిళా శక్తికి ధైర్య సాహసాలకు ప్రత్యేక అని తెలిపారు. ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుని భారతదేశాన్ని ప్రపంచ పటంలో శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దారు అని తెలిపారు. దేశ మాజీ ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ నాయకత్వంలో భారతదేశం అంతర్జాతీయ వేదికలపై సత్తా చాటిందని, ప్రపంచ దేశాలు భారతదేశాన్ని గౌరవించే స్థాయికి చేర్చిందని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యాదయ్య అన్నారు. ప్రజల సంక్షేమం, దేశ అభివృద్ధి కోసం నిరంతరం కృషిచేసిన ఇందిరా గాంధీ సేవలను తరతరాలు గుర్తు చేసుకుంటూ నడుచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, అనుచరులు పాల్గొన్నారు.

# ఇందిరా గాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలి

- **మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి**

**నేటి సాక్షి - జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :**ఇందిరా భవన్ లో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు జరిపారు. తదనంతరం పాత బస్టాండ్ వరకు ర్యాలీగా వెళ్ళి ఇందిరమ్మ విగ్రహానికి పూల మాలు వేసి నివాళులు అర్పించారు. తన ఇంటినీ ఇందిరా భవన్ గా మార్చి, ఇందిరా గాంధీ ఆశయ సాధన కోసం జీవన్ రెడ్డి నాలుగు దశాబ్దాలుగా కృషి చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు అన్నారు., ఆహార కొరతను తీర్చేందుకు హరిత విప్లవం తీసుకొచ్చిన ఘనత ఇందిరా గాంధీ కి దక్కిందన్నారు.



## మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ

దేశ స్వతంత్ర్యం కోసం ఎందరో ప్రాణాలు త్యాగం చేస్తే, స్వతంత్ర్యం అనంతరం దేశ సమగ్రత, ఐక్యత కోసం తన ప్రాణాలు త్యాగం చేసిన ఘనత ఇందిరా గాంధీ. చివరి రక్తం బొట్టు వరకు దేశ సమగ్రత కోసం కృషి చేశారు., ప్రతి గ్రామ గ్రామాన భూసేకరణ చేసి, ఇందిరమ్మ గృహ నిర్మాణం చేపట్టి ఇల్లు నిర్మించి ఆత్మ గౌరవం కాపాడారు., దున్నే వాడిదే భూమి అనే నినాదం తో భూములు పంపిణీ చేశారు., నిరుపేదల ముంగిటకు బ్యాంకు సేవలను తీసుకువచ్చేందుకు బ్యాంకులను జాతీయం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే ప్రతి కార్యక్రమానికి ఇందిరా గాంధీ పథకాలు ఆదర్శం., గత ప్రభుత్వం పాలనలో గృహ నిర్మాణ కార్యక్రమం కనుమరుగు అయింది., కాంగ్రెస్ పాలనలో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేస్తూ, నిరుపేదలకు అండగా నిలుస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత రవాణా సౌకర్యం ఉచిత గృహ విద్యుత్ అందించి అండగా నిలిచింది. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ ఆశయ సాధనకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలి అని జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు.

# ఆడబిడ్డలందరికీ ప్రభుత్వ చీరెలు ఇస్తాం



- **ఇందిరమ్మ జయంతి నుంచి డిసెంబర్ 9 వరకు పంపిణీ.**
- **మహిళల ఉన్నతి- తెలంగాణ ప్రగతి- ఇందిరా మహిళాశక్తి**
- **మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి**

**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 19:** మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ కేఎల్ఆర్ మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా ఆడపడుచులందరికీ చీరెలు పంచాలని తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్ గారు నిర్ణయం తీసుకోవటం హర్షనీయమని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఇందిరాగాంధీ 108వ జయంతి సందర్భంగా చీరెల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారని... డిసెంబర్ 9 (తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం) వరకు కొనసాగుతుందని కిచ్చెన్న తెలిపారు. తెల్ల రేషన్ కార్డులు ఉన్న వారందరికీ మహిళా సమాఖ్య ద్వారా ప్రతీ ఆడబిడ్డకు చీరెలు అందిస్తామని లక్ష్మారెడ్డి తెలిపారు. ఇప్పటికే మహిళలకు రూ.27వేల కోట్ల వడ్డీ లేని రుణాలను అందించామని గుర్తు చేశారు. ఉచిత బస్సు ప్రయాణం, సన్నబియ్యం, విద్యుత్, రూ.500 గ్యాస్ సిలెండర్ సహా సోలార్ పవర్, ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకులు ఇలా ప్రభుత్వం మహిళా సాధికారత కోసం కృషి చేస్తుందని కేఎల్ఆర్ గుర్తు చేశారు. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో అనేక పథకాల్లో భాగస్వామ్యం చేస్తున్నామని కిచెన్ అన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు.

# నాలాల పనులలో వేగం పెంచాలి

## అధికారులను ఆదేశించిన సబితా ఇంద్రారెడ్డి



**నేటిసాక్షి ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 19 :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని జలపల్లి మున్సిపాలిటీ నబిల్ కాలనీలో నత్తనడకన జరుగుతున్న ఎస్ఎన్డిపి నాలా పనులను పరిశీలించారు మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి . ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి అధికారులతో మాట్లాడుతూ :- ఎస్ ఎన్ డి పి నాలా పనులు ఎందుకు నత్తనడక నడుస్తున్నాయని,త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు ఉపశమనం కల్పించాలని ఈ కాలనీలోని ప్రజలు చాలా కాలంగా మురుగు,వర్షపు నీటి సమస్యల కారణంగా తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని. పనులు ఇంకా ఎందుకు పూర్తి కాలేదో సమగ్రంగా సమీక్ష చేసి, తక్షణమే సిబ్బందిని పెంచి పనులను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జలపల్లి మున్సిపాలిటీ కమిషనర్ వెంకటరామ్, డీఈ, ఏఈ, ఎస్ఎన్డిపి విభాగాధికారులు, బిఆర్ఎస్ నాయకులు సుర్రెడ్డి కృష్ణారెడ్డి, అబ్దుల్లా, నబిల్ కాలనీ నివాసులు తదితరులు పాల్గొన్నారు.

# దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగడానికీ....

## శ్రీమతి స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ పరిపాలన విధానం

## ధన్వాడ పట్టణ అధ్యక్షుడు జట్రం లక్ష్మయ్య గౌడ్.....



**నేటి సాక్షి,నారాయణపేట నవంబర్ 19 :** మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ధన్వాడ మండల కేంద్రంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకుడు చిట్టెం మాధవ రెడ్డి గారు మరియు గాజుల శివకుమార్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. గాజుల శివకుమార్ గారు మాట్లాడుతూ దేశం నేడు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుంది అంటే మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ పరిపాలన విధానం అన్నారు. ప్రధానిగా బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. రాజభరణాల రద్దు, బ్యాంకుల రూపాయి మూల్యంకణం లాంటి అనేక సంచలన నిర్ణయాలు తీసుకోవడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల, వెదురుకుప్పంలో స్పాట్ అడ్మిషన్లు



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** డాక్టర్ వైఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, వెదురుకుప్పం మండలంలోని డిగ్రీ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరమునకు గాను స్పాట్ అడ్మిషన్లు ప్రారంభమవుతున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.అన్నపూర్ణ శారద బుధవారం ప్రకటనలో తెలిపారు. కళాశాలలో డిగ్రీ ప్రవేశ ప్రక్రియ ప్రారంభమైందని, కళాశాలలోని ఇంటర్మీడియెట్ తత్సమానమైన అర్హత కలిగిన విద్యార్థులు కళాశాలలో చేరేందుకు విద్యా శాఖాధికారులకు విన్నవించామని తెలిపారు. కోర్సులలో చేరాలనుకొనే వారు 21-11-2025 లోపు సంప్రదించాలని కోరారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2025 -2026 విద్యా సంవత్సరానికి గాను కళాశాలలో అందుబాటులో ఉండే వివిధ కోర్సులు, బీఏ హానర్స్ ఎకనామిక్స్, బీకాం, కంప్యూటర్ అప్లికేషన్స్, బీఎస్సీ కెమిస్ట్రీ, బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ గ్రూపులన్నీ అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు. కళాశాలలో చేరదలిచిన వారు సంబంధించిన సర్టిఫికెట్లన్నీ (టీసీ, స్టడీ, బోనాఫైడ్, బర్త్ సర్టిఫికెట్, క్యాస్ట్ సర్టిఫికెట్,) ఒరిజినల్తో పాటు రెండు సెట్లు జిరాక్స్ కాపీలతో కళాశాలలో ఈ నెల 21వ తేదీ లోపు సంప్రదించాలన్నారు. వివరాలకు.. భరణి నాథ్ రెడ్డి 9885125771, నరేంద్ర బాబు 7702917803, భీమ మోహన రావు 9704425888 సంప్రదించాలని కోరారు. నెంబర్లకు

# యువకుడి బ్యాగ్ మిస్సింగ్ పాస్‌పోర్ట్ కోసం ఆందోళన






**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** హైదరాబాద్ నుంచి కోరుట్లకు వస్తున్న బస్సులో ఓ యువకుడి బ్యాగు మాయమైంది. గల్ఫ్ వెళ్లేందుకు సిద్ధమవుతున్న అతనికి అసలైన ఇబ్బంది ఇప్పుడు మొదలైంది.

### బస్సులో నిద్ర-బ్యాగ్ ఎక్కడ పోయిందో తెలియనే లేదు

కోరుట్ల పట్టణానికి చెందిన విజయ్ అనే యువకుడు హైదరాబాద్ నుంచి కోరుట్లకు శుక్రవారం రాత్రి బస్సులో ప్రయాణిస్తున్నాడు. బస్సు బాగా రద్దీగా ఉండడంతో లగేజీని సీట్ 'పైనున్న స్టీల్ ర్యాక్'లో పెట్టుకున్నాడట. ప్రయాణమంతా నిద్రలో ఉండటంతో, బ్యాగ్ ఎప్పుడు– ఎక్కడ పోయిందో తాను గమనించలేకపోయానని చెప్పారు. పాస్‌పోర్ట్, ఆధార్‌తో పాటు ముఖ్య పత్రాలన్నీ.! మిస్సైన బ్యాగ్‌లో పాస్‌పోర్ట్, ఆధార్ కార్డు, గల్ఫ్ వెళ్లడానికి అవసరమైన కొన్ని విలువైన ఒరిజినల్ పత్రాలు కూడా ఉన్నాయని చెప్పారు. 'ఇప్పుడు ఆ పత్రాలు తిరిగి పొందకపోతే తన ప్రయాణం ఆగిపోతుందని విజయ్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఎవరికైనా దొరికితే సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి బ్యాగ్ ఎక్కడైనా కనిపించినా ఎవరికైనా చేతికి చిక్కినా తనకు వెంటనే సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఎవరికైనా దొరికితే ఈ 8897666309 నెంబర్‌లో సంప్రదించండని అభ్యర్థించారు.

# ప్రభుత్వ పాఠశాలకు రెగ్యులర్ ఉపాధ్యాయుని నియమించండి


### పేట డీఈఓ కు వినతి....



**నేటి సాక్షి,నారాయణపేట,, నవంబర్ 19 :** నారాయణపేట జిల్లా మరికల్ మండలంలోని ఇబ్రహీంపట్నం గ్రామంలో ప్రభుత్వ మండల పరిషత్ పాఠశాల కు పర్మినెంట్ టీచర్ కావాలని బుధవారం నారాయణపేట జిల్లా విద్యాశాఖ అధికారికి బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఈసీ నెంబర్ సోషల్ మీడియా ఇన్చార్జి దాసరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.అందుకు గాను ఎంఈఓ గారు వెంటనే స్పందించి మరికల్ ఎంఈఓ గార్కి ఫోన్ చేసి నాకు రేపటి వరకు ఇబ్రహీంపట్నం కు పర్మినెంట్ టీచర్ కావాలని చెప్పారు...ఇబ్రహీంపట్నం పాఠశాలకు రేపటి నుంచి పర్మినెంట్ టీచర్ వస్తారు అని డిఈఓ హామీ ఇచ్చారు.

# కోరుట్ల మున్సిపాల్టీ వాహనాల వినియోగంపై ఆర్‌టీఐ

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య )** :కోరుట్ల పురపాలక సంఘంలో వాహనాల వినియోగం, ఇంధన ఖర్చులు, బిల్లుల విధానంపై పూర్తిస్థాయి స్పష్టత ఇవ్వాలని కటుకం.చంద్రశేఖర్ అనే ఔత్సాహికుడు బుధవారం ఆర్‌టీఐ దరఖాస్తు ద్వారా అధికారులను కోరారు. సమాచార హక్కు చట్టం%–%2005 ప్రకారం సమర్పించిన ఈ విన్నపం మున్సిపాల్టీ వ్యవహారాలపై కొత్త చర్చకు తావిస్తోంది.


తేది 19-11-2025
సమాచారం కోసం విన్నపము

### వాహనాల సంఖ్య-ఇంధన వాడకంపై లెక్కలు చెప్పాలంటూ..

దరఖాస్తుదారు కటుకం చంద్రశేఖర్, 2025 జూన్ 27 నుంచి మున్సిపల్ కమీషనర్ గా రవిందర్ బాధ్యతలు చేపట్టిన నాటినుండి తాము అడిగిన వివరాలు కావాలని విన్నవించుకున్నారు.మున్సిపాల్టీ వద్ద ప్రస్తుతం ఎన్ని వాహనాలు ఉన్నాయో, వాటి వినియోగానికి 2025 జూన్ 27 నుంచి ఇప్పటివరకు ఎంత పెట్రోలు, డీజిల్ వాడారో పూర్తి లెక్కలతో వెల్లడించాలని అభ్యర్థించారు. ప్రతి వాహనానికి జరిగిన మరమ్మత్తుల వివరాలు, ఖర్చుల రికార్డులను కూడా అందించాలని చెప్పారు.

### మాన్యువల్ బిల్లులపై సందేహం- వివరణ కోరుతూ..

ఇంధన కొనుగోలుకు కంప్యూటర్ బిల్లులు అందుబాటులో ఉన్నప్పటికీ, మున్సిపాల్టీ ఎందుకు మాన్యువల్ బిల్లులనే తీసుకుంటుందో స్పష్టత ఇవ్వాలని దరఖాస్తులో ప్రశ్నించారు. దీనిపై మున్సిపల్ అధికారులు ఏ ప్రక్రియను అనుసరిస్తున్నారో ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

### ట్రాక్టర్లు, ఆటోలు, స్వీపింగ్ మెషిన్ల లెక్కలు తెలియాలి.!

పురపాలక సంఘం వద్ద ఉన్న ట్రాక్టర్లు, ఆటోలు, స్వీపింగ్ మెషిన్లు ఎన్ని ఉన్నాయో స్పష్టమైన లెక్కలు ఇవ్వాలని ఆయన కోరారు. పట్టణ శుభ్రత, చెత్త నిర్వహణలో కీలకమైన ఈ వాహనాల లభ్యతపై వివరాలు తెలియకపోవడంతో పౌరుల్లో సందేహాలు ఉత్పన్నమవుతున్నాయని పేర్కొన్నారు.ఈ ఆర్‌టీఐకి సంబంధించిన సమాధానాలను పారదర్శకంగా ప్రకటించాలని చంద్రశేఖర్ కోరారు.

# ఆరోగ్య భీమా ప్రతి ఒక్కరి జీవితానికి ధీమానిస్తుంది






- పేట అదనపు ఎస్పీ ఎండి పేటరియాజ్ హుల్ హక్.....
- హోమ్ గార్డ్ ల సంక్షేమానికి కృషి.....

**నేటి సాక్షి, నారాయణపేట, నవంబర్ 19 :** హెచ్డిఎఫ్సి,యాక్సిస్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో హోం గార్డ్ సిబ్బందికి ఆరోగ్య భీమాపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.నారాయణపేట: హోం గార్డ్ సిబ్బంది ఆరోగ్య, ప్రమాద బీమా దృష్ట్యా ఏదైన అనారోగ్య సమస్య ఏర్పడితే విధి నిర్వహణలో అనుకోని సంఘటనలో ప్రమాదం జరిగేతే వారి కుటుంబానికి ఆర్థిక బీమా,ఆరోగ్య బీమాకు సంబందించి జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ సూచలన మేరకు హెచ్.డి.ఎఫ్.డి, యాక్సిస్ బ్యాంక్ వారి ఆధ్వర్యయంలో అడిషనల్ ఎస్పీ MD రియాజ్ హుల్ సమక్షంలో జిల్లా పోలీస్ కార్యాలయంలో హోం గార్డ్ సిబ్బందికి ఆరోగ్య, ప్రమాద బీమా సౌకర్యల పైన అవగాహనా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంబంధిత బ్యాంక్ అధికారులు మాట్లాడుతూ హెచ్డిఎఫ్సి యాక్సిస్ బ్యాంకులలో ఖాతా కలిగిన సిబ్బంది ప్రతి సంవత్సరానికి 11,650/– రూపాయలు ఆరోగ్య బీమా ప్రీమియం చెల్లిస్తే కుటుంబంలోని నలుగురు( భార్య ఇద్దరు పిల్లలకు)33 లక్షల వరకు ఆరోగ్య భీమా వర్తిస్తుందని తెలిపారు. అలాగే హెచ్డిఎఫ్సి,యాక్సస్ బ్యాంకులలో శాలరీ అకౌంట్ కలిగి ఉండి ప్రతి నెల డెబిట్ కార్డు వినియోగిస్తే అనుకోని సంఘటనలో ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబ సభ్యులకి 30 లక్షల వరకు ఆర్థిక భీమా వర్తిస్తున్నదని తెలిపారు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ... ప్రస్తుత కాలంలో ఆరోగ్య బీమా అనేది ప్రతి ఒక్కరికి ఎంతో అవసరం అని తెలిపారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పైన దృష్టి సరించాలని ఏదైనా అనుకోని సంఘటనలు జరిగిన, ఆరోగ్య సమస్యవస్తే ఇలాంటి బీమాలు ఎంతో దోహదపడుతాయన్ని తెలిపారు. అలాగే ఆర్థిక భద్రత పైన దృష్టి సరించాలని, సులువుగా లోన్ ఇస్తామని ఆశ చూపే యాప్ లలో లోన్లు తీసుకోవడం వల్ల అదిక వడ్డీలు వసూలు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తారని, అలాంటి యాప్ లలో లోన్లు తీసుకోని ఇబ్బందులకు గురి కాకూడదని తెలిపారు. ప్రతి ఒక్కరు ఇలాంటి బీమాలు ఎంచుకోవడం వల్ల మీరు మీ పైన ఆధారపడిన కుటుంభం సభ్యులకు ధీమా కలిగి ఉ ంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో హోంగార్డు ఇంచార్జ్ ఆర్ ఎస్సై మద్దయ్య, లు శ్వేత, శిరీష, హెచ్డిఎఫ్సి బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్ అధికారులు, సిబంది, హోం గార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

# దళారుల చేతిలో మోసపోకూడదు

- దళారుల చేతిలో మోసపోకూడదు
  మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్



**నేటి సాక్షి నల్లబెల్లి ప్రతినిధి నవంబర్ 19:** దళారుల చేతిలో మోసపోకండి అంటూ నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ రైతులకు సూచనలు ఇచ్చారు.నల్లబెల్లి మండలం నారక్కపేట, రాంపూర్,మేడిపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏపీఎం సుధాకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను బుధవారం నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పలాయి.శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను ప్రభుత్వ నిర్ధారిత మద్దతు ధరకు విక్రయించుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద తూకం, చెల్లింపు ప్రక్రియ పారదర్శకంగా జరగాలని అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. రైతులు దళారులను నమ్మి మోస పోవద్దని, వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఏపిఎం సుధాకర్ మాట్లాడుతూ రైతులకు మంచినీటి సౌకర్యం, టార్పాలిన్ కవర్లు, వడ్లను మ్యాచర్ చూసి వెంటనే కాంట వేసి గోదాములకు తరలిస్తామని పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలిగిన వెంటనే తనను సంప్రదించాలని ఏపిఎం సుధాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్,ఇస్తారు శేఖర్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జ్యోతి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పురుషోత్తం సురేష్,మురళి, ఉపేందర్ రెడ్డి, జంగిలి మోహన్ జంగిలి మోహన్, శ్రీపతి సుమన్, ఏఈఓ మహేందర్, మహిళా సంఘం సభ్యులు,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మా జర్నలిస్టుల ప్రాణాలు పోతున్నాయి..కాపాడండి



- మంత్రి శ్రీధర్ బాబు, మండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ లకు విన్నపించిన రంగారెడ్డి జర్నలిస్టులు

**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 19:** రంగారెడ్డి జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు హెల్త్ కార్డు, అక్రిడిటేషన్ కార్డు మరియు ఇళ్ల స్థలాల మంజూరు చేయాలనీ టీయూడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా శాఖ డిమాండ్ చేసింది.రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఎండీ సలీమ్ పాషా ల నెత్రుత్వంలో బుధవారం మణికొండ లో మంత్రి శ్రీధర్ బాబు, మండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ లకు విన్నపించారు.రంగారెడ్డి జిల్లా పరిధిలో వివిధ ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో ఎన్నో సంవత్సరాలుగా అంకిత భావంతో పని చేస్తున్న జర్నలిస్టులు సామాజిక సమస్యలు, ప్రభుత్వ పథకాలు, ప్రజల సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు, అత్యవసర పరిస్థితులు వంటి అంశాలను ఎల్లప్పుడూ ముందుండి ప్రజలకు చేరవేస్తున్నారు. ప్రజలతో ప్రభుత్వం మధ్య వారధి పాత్రను భాధ్యతగా నిర్వహిస్తున్నారు. అయితే, జిల్లా అంతట పనిచేస్తున్న అనేక మంది జర్నలిస్టులు హెల్త్ కార్డులు (హెల్త్ కార్డ్స్), ప్రభుత్వ గుర్తింపు కార్డులు (అక్రిడిటేషన్ కార్డ్స్) నూతనంగా రాకపోవటంతో మరియు ఇళ్ల స్థలాలు/హౌసింగ్ ప్లాట్లు వంటి మౌలిక ప్రయోజనాలు లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని వారికి వివరించారు.జిల్లాలో ఇప్పటికే పలువురు జర్నలిస్ట్ లు సరైన వైద్య సదుపాయాలు అందకా ప్రాణాలు కోల్పోతున్నారని, హెల్త్ కార్డులతో పాటు, భీమా సౌకర్యం కల్పించాలని కోరారు.ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరవేసే బాధ్యత వహిస్తున్న జర్నలిస్టులు కూడా సామాజిక భద్రత, వైద్య సౌకర్యాలు మరియు స్థిరమైన నివాసం వంటి మౌలిక సదుపాయాలు పొందాల్సిన అవసరం చాలాకాలంగా ఉందని ఆ దిశగా ప్రభుత్వం చొరవ చూపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారించాలని కోరారు.హెల్త్ కార్డ్ పని చేయక పోవడం వలన రిపోర్టర్స్ ఇబ్బంది పడు తున్నారన్నారు. ఇటీవలే షాబాద్ మండలానికి చెందిన రిపోర్టర్ రాములు గుండె పోటుతో మృతి చెందారు.వారి కుటుంబానికి ప్రభుత్వం సహాయం అందించాలని కోరారు.వీటిపై మంత్రి సా నుకూలంగా స్పందించారు. మంత్రిని కలిసిన వారిలో జిల్లా దాడుల నివారణ కమిటీ సభ్యులు భీమయ్య, సీనియర్ నేతలు సూర్యనారాయణ, రాజేందర్ రెడ్డి, రాజు, విష్ణు ల, రాము, శేఖర్ రెడ్డి,నరేందర్,బాలు, లక్ష్మినారాయణ,ఎం విజయ్, తదితరులు ఉన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర..

### అదనపు కలెక్టర్ గడ్డం నగేష్..



**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్):** రైతులు తాము కష్టపడి పండించిన పంట ఉత్పత్తులను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సూచించారు. చందుర్తి మండలం మర్రిగడ్డ, కట్టలింగంపేట, లింగంపేట, సనుగుల, కోనరావుపేట మండలంలోని అజ్మీరా తండా, భూక్యా రెడ్డి తండా, గొల్లపల్లి, గోవిందరావుపేట తండా, జై సేవాలాల్ తండాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 గా నిర్ణయించిందని తెలిపారు. రైతులు తమ సమీపంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి, మద్దతు ధర పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని వసతులు కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు. సరైన తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి, కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు.

# ఆడ బిడ్డలకు సారే, చీర, పెట్టడం తెలంగాణ సాంప్రదాయం






- రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి
- త్వరలో కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ
- రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు,ఆయ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

**నేటి సాక్షి రంగారెడ్డి నవంబర్ 19:**ఆడబిడ్డలకు సారె, చీర పెట్టడం తెలంగాణ సంప్రదాయమని,కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించమని గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకాటి శ్రీహరి, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులతో కలిసి ఇందిరమ్మ చీరల పంపిణీ పై వివిధ జిల్లాల కలెక్టర్లు, మహిళా సమాఖ్య సభ్యులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ స్వర్గీయ ఇందిరాగాంధీ 108వ జయంతి సందర్భంగా రాష్ట్రంలో కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించుకున్నామని తెలిపారు. ఆడబిడ్డలకు సారె, చీర పెట్టడం తెలంగాణ సంప్రదాయమని, ఇందులో భాగంగా ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలను పంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియకు సంబంధించి ప్రతీ నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని, నియోజకవర్గాల్లోని అన్ని మండల కేంద్రాల్లో విడతల వారీగా ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టాలన్నారు.చీరల పంపిణీ కార్యక్రమం ఒక పండగ వాతావరణంలో చేపట్టాలని సూచించారు.మహిళల ఉన్నతి– తెలంగాణ ప్రగతి కార్యక్రమం పేరుతో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టండని, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించడమే కాదు, వాటికి మహిళలను యజమానులను చేశామని అన్నారు. స్కూల్స్ లో యూనిఫారం కుట్టే కుట్టుపని బాధ్యత మహిళా సంఘాలకే అప్పగించాం, ఇందిరమ్మ క్యాంటీన్లు, శిల్పారామంలో 3 ఎకరాల్లో ఇందిరా మహిళా శక్తి బజార్ ఏర్పాటు చేశామని, ఆన్ లైన్ మార్కెట్ కోసం అమెజాన్ తో సంప్రదింపులు చేస్తున్నామని తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు గుర్తింపు తెచ్చే ప్రయత్నం చేస్తున్నాం, కోటి మంది మహిళలలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతోందని, పూర్తి వివరాలతో ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరలు అందేలా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని మహిళా సమాఖ్య సభ్యులకు వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇవాల్టి నుంచి డిసెంబర్ 9 వరకు ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుందని,మార్చి 1 నుంచి 8 వరకు పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుంది కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, వివాదాలకు తావు లేకుండా ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లాల కలెక్టర్లకు, సంబంధిత అధికారులకు, మహిళా సమాఖ్య సభ్యులకు సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రంగారెడ్డి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణారెడ్డి, పిడి డిఆర్డిఎ శ్రీలత, డిపిఓ సురేశ్ మోహన్, మున్సిపల్ కమిషనర్లు, పిడి మెప్మా వెంకట నారాయణ, జిల్లాలోని వివిధ మండలాల మహిళా సమాఖ్య సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులు, మహిళా సమాఖ్య సభ్యులతో మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి వారి ఆదేశాల మేరకు జిల్లాలో ఉన్న ప్రతి మహిళా సమాఖ్య సభ్యులకు ఇందిరమ్మ చీరలు అందించే విధంగా ప్రణాళికను సిద్దం చేసుకొని పంపిణీ చేయాలని, చీరల పంపిణీ కార్యక్రమం విషయం స్థానిక ప్రజాప్రతినిధులకు ముందస్తు సమాచారం అందించి వారిని తప్పనిసరిగా భాగస్వామ్యం చేయాలని, ఎలాంటి వివాదాలకు తావు లేకుండా చీరల పంపిణీ చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

# నెంబర్ ప్లేట్' నిబంధనల ఉల్లంఘనపై స్పెషల్ డ్రైవ్

- 3,325 వాహనాలు సీజ్.
- జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, .







**నేటి సాక్షి వికారాబాద్:** వికారాబాద్ జిల్లాలో సరైన నెంబర్ ప్లేట్లు లేని, టాంపరింగ్ చేయబడిన లేదా అక్రమ నెంబర్ ప్లేట్లతో తిరుగుతున్న వాహనాలపై పోలీసులు చేపట్టిన ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా 2025 అక్టోబర్ నెలలో మొత్తం 3,325 వాహనాలను సీజ్ చేసినట్లు జిల్లా ఎస్పీ శ్రీ కె. నారాయణ రెడ్డి వెల్లడించారు. రోడ్డు భద్రత, నేరాల నియంత్రణ శాంతి భద్రతల పరిరక్షణ లక్ష్యంగా ఈ తనిఖీలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ స్పష్టం చేశారు. జిల్లాలోని మూడు సబ్–డివిజన్ల పరిధిలో నమోదైన కేసుల వివరాలను పరిశీలిస్తే, పరిగి సబ్–డివిజన్‌లో అత్యధికంగా 1,843 వాహనాలను సీజ్ చేశారు. ఇందులో పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలో 575 వాహనాలు, చేన్గుముల్‌లో 512, కుల్కచర్లలో 204, దోమలో 189, బొంరాస్‌పేటలో 158, దౌల్తాబాద్‌లో 69, దుద్యాల్‌లో 73 వాహనాలు ఉన్నాయి. వికారాబాద్ సబ్–డివిజన్‌లో మొత్తం 1,085 వాహనాలు సీజ్ అయ్యాయి. వీటిలో వికారాబాద్ పోలీస్ స్టేషన్‌లో 639 వాహనాలు, కోట్పల్లిలో 84, బంట్వారంలో 87, ధారూర్‌లో 69, నవాబ్‌పేట్‌లో 67, మార్పల్లిలో 65, మరియు మోమిన్‌పేట్‌లో 74 వాహనాలు ఉన్నాయి. ఇక తాండూర్ సబ్–డివిజన్‌లో 397 వాహనాలు సీజ్ చేయడం జరిగింది. వీటిలో కారన్‌కోట్‌లో 130, తాండూర్‌లో 119, బషీరాబాద్‌లో 99, పెద్దేముల్‌లో 44, యాలాల్‌లో 5 వాహనాలు ఉన్నాయి.ఎస్పీ కె. నారాయణ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి వాహనదారుడు ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా సరైన నెంబర్ ప్లేట్‌ను తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే, ప్రత్యేక తనిఖీలు నిర్వహించి వాహనాలు సీజ్ చేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లు ప్రతి నెలా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో కొనసాగుతాయని తెలిపారు. ప్రజలందరూ పోలీసులకు సహకరించి, చట్టాలను గౌరవించాలని ఎస్పీ తెలిపారు.

# పాడి క్లీనర్ల వినియోగంతో నాణ్యమైన ధాన్యం

- ఆధునిక పాడి క్లీనర్లతో వరి సేకరణ రైతులకు లాభాలు, నాణ్యతకు హామీలి
- 1.40 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ 186.40 కోట్ల చెల్లింపులు



**నేటి సాక్షి (భూమయ్య మెదక్ జిల్లా. మెదక్ :** కౌడిపల్లి మండలం రాయిలాపూర్ వరి కొనుగోలు కేంద్రాన్ని బుధవారం కలెక్టర్ సందర్శించారు. కౌడిపల్లి మండలం రాయిలాపూర్ గ్రామం లో ఫ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తాసిల్దార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సందర్శించి కేంద్రంలో జరుగుతున్న కార్యకలాపాలను పరిశీలించారు. రైతులకు పారదర్శకంగా, నష్టాలు లేకుండా ధాన్యం కొనుగోలు చేసే విధానంపై సూచనలు సలహాలు అందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల్లో వరి సేకరణ ప్రక్రియ కీలక భూమిక పోషిస్తోంది. అని వివరించారు జిల్లాలో ధాన్యం కొనుగోలు వేగంగా జరుగుతున్నాయన్నారు.గత సంవత్సరం ఇదే నెలలో 16,060 మంది రైతుల నుంచి 90.728 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ 56.12 కోట్ల చెల్లించగా...ప్రస్తుత సీజన్ కి... ఇప్పటివరకు 37,117 మంది రైతుల నుండి 1.40 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ 186.40 కోట్ల చెల్లింపులు జరిగాయన్నారు. గతంలో కంటే మెరుగ్గా ధాన్యం కొనుగోలు జరుగుతుండడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. రైతులు తెచ్చిన వడ్లను ప్యాడి క్లీనర్ ద్వారా శుద్ధి చేసి తూకం వేయడం జరుగుతోందని, ఈ విధానం వల్ల ధాన్యంలో ఉన్న ధూళి, ఇతర అశుద్ధ పదార్థాలు తొలగిపోయి రైతులకు తూకం నష్టాలు గణనీయంగా తగ్గుతున్నాయని కలెక్టర్ తెలిపారు. ఇప్పటి వరకు 37,117 మంది రైతుల నుండి మొత్తం1.40 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి సేకరించిన ధాన్యాన్ని లారీల ద్వారా రైస్ మిల్లులకు పంపినట్లు ధాన్య రుసుములు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్యాడి క్లీనర్ ద్వారా శుద్ధి చేయడం వల్ల రైతులకు ప్రతీ క్వింటాలు పై 1 కిలో 500 గ్రాముల వరకు ఆదా అవుతుందని అన్నారు.ఈ సందర్భంగా ఈ విధానం అత్యంత ప్రయోజనకరమని పేర్కొని, ప్రతి రైతు తప్పనిసరిగా (ప్యాడి క్లీనర్ వినియోగం) చేయాలని సూచించారు.పాడి క్లీనర్ ద్వారా శుద్ధి చేసేందుకు రైతులు మరింత ముందుకు రావాలని కోరారు.ప్రభుత్వ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా శుభ్రమైన ధాన్యం అందుబాటు వంటి ప్రయోజనాలు లభిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# బగళాముఖీ ఆలయానికి ఐ ఎస్ ఓ ఇంటర్నేషనల్ అవార్డు

**అవార్డును ఆలయం కమిటీ సభ్యులకు అందజేస్తున్న ఎమ్మెల్యే నరేంద్ర వర్మ**



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన ప్రముఖ శక్తి క్షేత్రాలలో ప్రఖ్యాతిగాంచిన శ్రీ బగలాముఖి అమ్మవారి ఆలయానికి ఇంటర్నేషనల్ ఐఎస్ఓ 9001 అవార్డు రావడం బాపట్ల జిల్లాకే తలమానికమని ఈ అవార్డు తన చేతుల మీదుగా ఆలయానికి ఇవ్వటం తన అదృష్టంగా భావిస్తున్నానని గౌరవబాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మ విలేకరుల సమావేశంలో తెలియపరిచారు. ముందుగా వేద స్వస్తితో హైమ్ ఇంటర్నేషనల్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఆలపాటి శివయ్య మాట్లాడుతూ తమ సంస్థ దేశ విదేశాలలో లండన్ ప్రధాన ఆఫీసుగా ప్రాంతీయ కార్యాలయం హైదరాబాదులో ఉన్నదని తమని సంప్రదించినవారి సమస్త వివరాలు తెలుసుకొని విచారణ జరిపి అన్ని విధాల యోగ్యమని తెలిసిన తర్వాతే అవార్డు ఇవ్వడం జరుగుతుందని అందులో భాగంగా చందోలు బగలాముఖి ఆలయం చరిత్ర ప్రసిద్ధిగాంచినదని దేశవ్యాప్తంగా ఆలయానికి విశేష పేరు ప్రఖ్యాతలు ఉన్నాయని తెలుసుకున్న తర్వాత ఈ సర్టిఫికెట్ ఇస్తున్నామని తెలియపరిచారు. ముందుగా ఆలయ మర్యాదలతో వేద ఆశీస్సులతో తొలుత శాసనసభ్యులు వారిని సత్కరించి వేద స్వస్తితో హైమ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆలపాటి శివయ్య ని సత్కరించారు.

# అగ్ని బాధితులకు 20 వేలు రూపాయలు ఆర్థిక సాయం

**అందజేసిన టీడీపీ యువ నాయకుడు నిజామ్**



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (ఛందోలు) :** సేవే మార్గం, సేవే లక్ష్యం గా పేదలకు అండగా భరోసా కలిపిస్తున్న నిజామ్ నిరుపేదలకు సాయం చేయటమే తన జీవిత ధ్యేయంగా పనిచేస్తూ అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారు చందోలు గ్రామస్తుడు, టీడీపీ యువ నాయకుడు నిజామ్. ఆదివారం జుల్ఫా లాంఫా లో విద్యుదాఘాతంతో బాజీ బేగ్ పూరిల్లు పూర్తిగా దగ్ధం అయింది. ఈ సంఘటనతో కట్టు బట్టలతో అన్నీ కోల్పోయి వారు బయట పడ్డారు. తినటానికి తిండి లేక, ఉండటానికి గూడు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు.విషయం తెలుసుకున్న టీడీపీ యువ నాయకులు నిజామ్ బాధిత కుటుంబానికి20000ఆర్థిక సాయం చేసి భరోసా కలిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కష్టాలు తీర్చటమే నా జీవిత ఆశయం అన్నారు. ఇలాంటి సంఘటన జరగటం చాలా బాధాకరం అన్నారు. సేవా తత్పరులు వీరి లాంటి వారికి సాయం చేయాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు, నాయకులు షేక్ బాజి, అమీరా, సలీం,అన్వర్ బేగ్,గౌస్ బేగ్, జాకీర్,తాజూ,తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలి

**చనిపోయిన కుటుంబాలకు ప్రమాద బీమా ఇన్సూరెన్స్ ఉద్యోగం కల్పించాలి.**



**నేటి సాక్షి వికారాబాద్:** వికారాబాద్ జిల్లా కేంద్రం లో సీపీఎం పార్టీ అధ్యర్యంలో స్పీకర్ క్యాంప్ ఆఫీస్ ముందు ధర్నా వీఆర్ఏ సిఐటియూ యూనియన్ గతంలో ప్రభుత్వం వీఆర్ఏలకు ఇచ్చిన హామీలు జీవోలు అమలు చేయాలని వీఆర్ఏ వారసులకు చనిపోయిన వీఆర్ఏ కుటుంబాలకు ఉద్యోగాలు ఇన్సూరెన్స్ ప్రమాద బీమా వెంటనే ఇవ్వాలని పెండింగ్లో ఉన్న డి ఏ లు వెంటనే ఇవ్వాలని ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ నేడు రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఎమ్మెల్యేలు క్యాంపు కార్యాలయం ముందు నిర్వహించి ఆఫీస్ లో మెమొరండం ఇవ్వడం జరిగింది. ఈ నెల 21 న కలెక్టర్ కార్యాలయం ముట్టడి జయప్రదం చేయండి. అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ మహిపాల్, విఆర్ఏల సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ జిల్లా కార్యదర్శి జనార్ధన్, ఉపాధ్యక్షులు మండల నాయకులు రాజు సంగమేష్ శ్రీనివాస్ రమేష్ గోపాల్ నర్సింలు అనంతయ్య సంగమేష్ మోహన్ సూర్యనారాయ శ్రీనివాస్ హనుమంతు అశోక్ శివ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# మహిళా అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ కృషి

- జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి
- నారీ మహిళా ఆరోగ్య సంకల్పంలో భాగంగా సానిటరీ న్యాప్ కిన్స్ పంపిణి



**నేటి సాక్షి - జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు)** :రాష్ట్రంలోని మహిళ సోదరిమణుల అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్రం లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి అన్నారు. ఇందిరా గాంధీ జన్మదినం సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక భగినీ నివేదిత ఆశ్రమంలో ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్క లంబ, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి మొగిలి సునీత రావు ఆదేశాల మే-రకు నారీ మహిళా ఆరోగ్య సంకల్పం ప్రియదర్శిని ఉడాన్ ( సానిటరీ ) కార్యక్రమం లో భాగంగా బుధవారం ఆశ్రమ విద్యార్థులకు మహిళా కాంగ్రెస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సానిటరీ న్యాప్ కిన్స్ ని పంపిణి చేశారు.

## విజయలక్ష్మి మాట్లాడుతూ

ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లంబా గారు మహిళా కాంగ్రెస్ సభ్యత్వం నమోదు ఏర్పాటు చేసి, తద్వారా వచ్చిన ఆదాయంతో ప్రియదర్శిని ఉడాన్ పేరుతో విద్యార్థులకు, మహిళలకు న్యాప్ కిన్స్ పంపిణి చెయ్యాలనే ఉద్దేశ్యంతో కార్యక్రమంకు శ్రీకారం చుట్టరన్నారు. ఈ సభ్యత్వం నమోదు లో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ముందు వరుసలో నిలిచిందని, ఆ ఘనత రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీత రావు కే దక్కిందన్నారు. మహిళా సంక్షేమం, అభివృద్ధి దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఇందులో భాగంగానే ఇంటిని చక్కదిద్దే ఇల్లాలు అయిన మహిళా పేరు మీదనే ప్రతి పథకంను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. నిరుపేదలకు నిలువ నీడ అందించేందుకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టి, వాటిని సైతం మహిళల పేరు మీదనే అందిస్తున్నరన్నారు. మహిళా సంఘాల సభ్యులకు ఆర్థిక తోడ్పాటు అందించేందుకు రుణాలు కల్పించి మహిళా ఆర్థిక సాధికారత, స్వాలంభన దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందని, రాష్ట్రం లో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చెయ్యడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతున్నారు. ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, సబ్సిడీ సిలిండర్ లు, 200 యూనిట్ల ఉచిత కరెంట్ లాంటి అనేక పథకాలను మహిళల ప్రయోజనార్థం అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మహిళా పక్షపాతిగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు అనిత కాంగ్రెస్ నాయకురాలు రూప తదితరులు ఉన్నారు.

# మంచిర్యాలలో ఇటుక ట్రాక్టర్ బోల్తా




**నేటి సాక్షి (మంచిర్యాల)** :మంచిర్యాలలోని ఐబి చౌరస్తా వద్ద గురువారం సాయంత్రం ఇటుక ట్రాక్టర్ బోల్తా పడింది పాత మంచిర్యాల నుండి ఓవర్ బ్రిడ్జి వైపు వెళ్తున్న ట్రాక్టర్ ap 01 y 8442 వెనక టైర్ ఓడిపోవడంతో ప్రమాదం జరిగింది అని స్థానికులు తెలిపారు ప్రమాదంలో ఎవరికి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు ట్రాఫిక్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు

# చీరల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నేటిసాక్షి, నల్లగొండ :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో "ఇందిర మహిళ శక్తి చీరల పంపిణీ" కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, హైదరాబాద్ నుండి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, సహచర మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావుల తో కలిసి ఇందిర మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమం పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు అన్ని రకాలుగా అవకాశాలు కల్పిస్తున్నదని, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు ఐక్యతతో ఉండి వాటిని సద్వినియోగం చేసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఇందిర మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలన సమిష్టి బాధ్యత




**నేటి సాక్షి, నారాయణపేట, నవంబర్ 19 :** జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలన అందరూ సమిష్టిగా కృషి చేసి బాల్య వివాహ రహిత జిల్లాగా నారాయణపేటను మార్చాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. మహిళాభివృద్ధి- శిశు సంక్షేమ శాఖ-జిల్లా బాలల సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో జిల్లాలో బాల్యవివాహాల నిర్మూలనే లక్ష్యంగా బాలల రక్షణ పట్ల, వారి విద్య , సంరక్షణ,ఎదుగుదల, జిల్లా ఆకృతిని ప్రతిబింబించేలా రూపొందించిన లోగోను కలెక్టర్ తన ఛాంబర్ లో బుధవారం ఆవిష్కరించారు. బాల్య వివాహాలను అరికట్టేందుకు అందరూ సహకరించాలని, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను క్షేత్రస్థాయిలో అందరికీ అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సంచిత్ గాంగ్వర్, శ్రీను, ఆర్డీఓ రామ్ చందర్, డిప్యూటీ కలెక్టర్లు శ్రీరామ్ ప్రణీత్, ఫణి కుమార్, డీ పీ ఆర్ వో రషీద్, భగీరథ ఈ ఈ రంగా రావు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ శ్రీధర్, కోస్గి తహసిల్దార్ బక్క శ్రీనివాస్, జిల్లా బాలల సంరక్షణ అధికారిని కరిష్మా పాల్గొన్నారు.

# మహిళల ఉన్నతి-తెలంగాణ ప్రగతి





- ఆడబిడ్డ లకు సారె గా.. ఇందిరమ్మ చీర
- రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి

**నేటి సాక్షి (భూమయ్య మెదక్ :** ఇందిరమ్మ చీరల పంపిణి కార్యక్రమం పైన..సచివాలయం నుండి బుధవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, మహిళా సమాఖ్య సభ్యులతో ప్రారంభమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా.. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకాటి శ్రీహరి, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు ఈ సందర్భంగా.. వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీని ప్రారంభించుకున్నామన్నారు ఆడబిడ్డలకు సారె, చీర పెట్టడం తెలంగాణ సంప్రదాయం ఇందులో భాగంగా ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలను పంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియకు సంబంధించి ప్రతీ నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలన్నారు నియోజకవర్గాల్లోని అన్ని మండల కేంద్రాల్లో విడతల వారీగా ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టాలన్నారు ఒక పండగ వాతావరణంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టాలన్నారు మహిళల ఉన్నతి- తెలంగాణ ప్రగతి కార్యక్రమం పేరుతో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టండన్నారు మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించడమే కాదు.. వాటికి మహిళలను యజమానులను చేశామన్నారు స్కూల్స్ లో యూనిఫారం కుట్టే కుట్టుపని బాధ్యత మహిళా సంఘాలకే అప్పగించామన్నారు ఇందిరమ్మ క్యాంటీన్లు, శిల్పారామంలో 3 ఎకరాల్లో ఇందిరా మహిళా శక్తి బజార్ ఏర్పాటు చేశాం ఆన్ లైన్ మార్కెట్ కోసం అమెజాన్ తో సంప్రదింపులు చేస్తున్నాం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు గుర్తింపు తెచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతోందన్నారు పూర్తి వివరాలతో ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరలు అందేలా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలన్నారు గ్రామీణ ప్రాంతాల్లో ఇవాల్టి నుంచి డిసెంబర్ 9 వరకు ఇందిరమ్మ చీరల పంపిణీ ఉ ంటుందన్నారు మార్చి 1 నుంచి 8 వరకు పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుందన్నారు కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు వీసీ అనంతరం లికలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులతో... మహిళా సమాఖ్య వారితో మాట్లాడుతూ.... జిల్లా లో ఉన్న 13 వేల స్వయం సహాయక సంఘాలలో 1, లక్ష 35 వేల మంది సభ్యులు ఉన్నారని. ఇందిరమ్మ చీరల పంపిణీ జరగాలన్నారు. ముందుగా గ్రామీణ ప్రాంతాల్లో జరిగే ఇందిరమ్మ చీరల పంపిణి కార్యక్రమాన్ని పండుగ వాతావరణం లో జరుపుకోవాలన్నారు మండల స్థాయి, గ్రామ స్థాయి లో ఒక కమిటీ ని ఏర్పాటు చేసి చీరల పంపిణి సజావుగా జరగాలన్నారు ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక అధికారిని నియమిస్తా మన్నారు ప్రతీ గ్రామం లో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను,ప్రతీ గోదాం కి ఇంచార్జి లను పెట్టాలన్నారు చీరల పంపిణీ చేయగానే సంబంధిత మహిళ అక్విటెన్స్ ను, ఫేషియల్ రికగ్నైజేషన్ వివరాలని పంపించాలని జిల్లా, మండల మహిళా సమాఖ్య అధ్యక్షులకు కలెక్టర్ తెలిపారు ఈ వీసీ లో డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, డిపిఓ యాదయ్య డీపీఎం లు, ఏపీఎం లు, జిల్లా,మండల సమాఖ్య అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

# రైతు పక్షాన నిలబడే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం



- అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం రైతులకు రెండో విడత జమ
- మంత్రి కొలుసు పార్థసారధి
- రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది
- ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (బాపట్ల రూరల్) :** రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుందని ఎందుకే రైతులుకి కష్టం లేకుండా చేయడమే లక్ష్యంగా కుటుంబ ప్రభుత్వం పని చేస్తుందన్నారు.బాపట్ల మండలం ఈస్ట్ బాపట్ల రైతు సేవ కేంద్రం వద్ద అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం కింద రైతులకు రెండో విడత ఆర్థిక సహాయం పంపిణి కార్యక్రమంలో అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారధి , బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వాసుదేవ వినోద్ కుమార్ తో కలిసి బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొన్నారు. మంత్రి పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు సంక్షేమం అభివృద్ధి కొరకే టిడిపి కూటమి ప్రభుత్వం పని రైతులకు ఏ కష్టం లేకుండా అహర్నిసులు రైతుల పక్షాన నిలబడే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని అన్నారు.తదుపరి ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు. రాష్ట్రంలోని 46.86 లక్షలమంది రైతన్నలకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని అన్నారు. ఒక్కో రైతు బ్యాంక్ అకౌంట్ లో రెండో విడత రూ.7వేలు జమ అవుతాయని తెలిపారు. ఈ ఏడాది ఆగస్ట్ 2వతేదీన తొలి విడత నిధులు విడుదల కాగా, రెండో విడత నిధులను రైతన్నల ఖాతాలకు బదిలీ చేయడం జరుగుతుందని అన్నారు. రైతుల తలసరి ఆదాయం పెంచడమే కూటమి ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని అన్నారు. సాగు భూమి ఉన్న ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవం పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలు, కేంద్ర ప్రభుత్వం రూ.6 వేలు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జయప్రకాష్ నారాయణ, ఎంపీడీవో ఎమ్మార్వో ,సచివాలయం సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు..

# నేటి సాక్షి


తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

గురువారం
20 నవంబర్ 2025




# రైతులకు వరం 'అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్'

- మార్కెట్ యార్డ్ లో ప్రకృతి సేద్యం స్టాల్స్ ను పరిశీలించిన ఏలూరి
- ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఏలూరి
- ఆయిల్ ఫామ్ సాగు దిశగా రైతులు కదలాలి
- జగన్ వంచనలతో మోసపోయిన రైతుకు.. కూటమితో నిజమైన భరోసా
- అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఏలూరి



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (పర్చూరు) :** రైతు జీవితానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న 'అన్నదాత సుఖీభవ%-%పీఎం కిసాన్' పథకాలు వేలాది కుటుంబాలకు వరంగా మారాయని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. బుధవారం మార్టూరు మార్కెట్ యార్డ్‌లో అన్నదాత సుఖీభవ%-%పీఎం కిసాన్ పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు రైతులతో ముచ్చటించారు.

### రైతే రాజు నినాదం నిజం చేస్తున్న కూటమి సర్కార్

చంద్రబాబు నాయుడు తీసుకువచ్చిన అన్నదాత సు-ఖీభవ పథకం రైతు జీవితానికి నిజమైన అండ అని గత ప్రభుత్వం చేసినట్లుగా కేవలం పేరుకు భరోసాలు ఇవ్వకుండా, నేరుగా రైతు చేతికి సాయం అందించడమే మా ధ్యేయం" అని ఎమ్మెల్యే ఏలూరి అన్నారు.రైతే రాజు నినాదాన్ని కూటమి సర్కార్ నిజం చేస్తుందన్నారు.

ప్రకృతి సేద్యం స్టాల్స్ పరిశీలించిన ఎమ్మెల్యే ఏలూరి మార్కెట్ యార్డ్‌లో ఏర్పాటుచేసిన ప్రకృతి సేద్యం అవగాహన స్టాల్స్‌ను ఎమ్మెల్యే ఏలూరి పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఆకుకూరల కూరగాయల స్టాల్ ని పరిశీలించి, ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో మాట్లాడారు. రసాయన ఎరువుల వినియోగం తగ్గించి ప్రకృతి పద్ధతులను ప్రోత్సహించాల్సిన అవసరాన్ని ఎమ్మెల్యే ఏలూరి వివరించారు.

### రైతులకు మినీ ట్రాక్టర్ అందజేత

సబ్సిడీపై రైతుకు మినీ ట్రాక్టర్ అందజేసిన ఎమ్మెల్యే ఏలూరి స్వయంగా ట్రాక్టర్ నడిపారు.జొన్నతాలి గ్రామానికి చెందిన రైతు జాంగ్రజుపల్లి యేసునాదం కి మినీ ట్రాక్టర్ ను సబ్సిడీలో అందించినట్లు తెలిపారు.రూ.5,24,879 విలువ కలిగిన ట్రాక్టర్ ను, రూ. 2,45,000 సబ్సిడీని ప్రభుత్వం అందించినట్లు ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.

### ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ఆధ్వర్యంలో సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ఏలూరి ప్రారంభించారు.మొక్కజొన్న పంటకు మద్దతు ధర ఉందని, రైతులు అధైర్య పడకుండా సాగు చేయాలన్నారు.

### రైతు బాగుంటేనే దేశం

నియోజకవర్గంలో 37,861 మంది రైతులకు గాను, రూ.25.83 కోట్ల రూపాయలు ఈ పథకం ద్వారా లబ్ధి జరిగిందని తెలిపారు. రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని అన్నదాత సుఖీభవబిపీఎం కిసాన్ పథకం ఇవ్వటం జరిగిందని, ప్రభుత్వం ఎంతో పవిత్రంగా బాధ్యతగా ఈ ప్రోగ్రాం చేస్తుందని తెలిపారు.రైతుల కష్టాలు కొంతైనా తీర్చేందుకు రైతులకు చెదోడు వాదోడుగా ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. రైతు బాగుంటేనే దేశం, రాష్ట్రం బాగుంటుందని ఎమ్మెల్యే తెలిపారు.రైతు కష్టాలు తెలిసిన వ్యక్తి సీఎం చంద్రబాబు అని అందువల్లే రూ.100 కోట్ల విలువ చేసే పొగాకును ప్రభుత్వమే కొనుగోలు చేసేలా చొరవ చూపారని ఎమ్మెల్యే ఏలూరికి తెలిపారు. ఇంకా మిగిలిన కొంత పొగాకును కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. గోడౌన్ లలో ఖాళీ లేకపోవడం వల్ల ఈ సమస్య తలెత్తిందని తెలిపారు. త్వరలోనే ఈ సమస్య పరిష్కారం అవుతుందన్నారు.

### ఆయిల్ ఫామ్ సాగు దిశగా అడుగులు

రానున్న రోజుల్లో ఆయిల్ ఫామ్ పంటకు బంగారు భవిష్యత్తు ఉంటుందని అందుకు మార్టూరు, బల్లికురవ మండలాలు ఈ పంటకు అనుకులంగా ఉన్నాయన్నారు. మన ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రభుత్వానికి ప్రతిపాదనలు చేశామని ప్రభుత్వం సానుకూలంగా స్పందించి మార్టూరు మండలానికి ఆయిల్ ఫామ్ పంటకు ప్రోత్సహకం ఇచ్చేలా అనుమతులు ఇచ్చిందన్నారు.ఆయిల్ ఫామ్ మొక్కలు ఇవ్వటంతో పాటు,90% డ్రిప్ ఇరిగేషన్ కు సబ్సిడీ ఇవ్వటం,50% ట్రాక్టర్ సబ్సిడీ ఇవ్వటం జరుగుతుందని తెలిపారు.మొంథా తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులకు న్యాయం చేస్తామని, వ్యవసాయ అధికారులు రికార్డ్ చేసి ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు.రైతు ఒక్కరు కూడా నష్టపోకుండా కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకట్రావు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి లవన్న, మార్క్ఫెడ్ డిఎం కరుణ శ్రీ, ఏడీఏలు సుదర్శన్ రావు, ప్రవీణ , ఎంఆర్ఓ ప్రశాంతి, ఎంపీడీవో శ్రీనివాసరావు, హార్టికల్చర్ ఆఫీసర్ హనుమంతు నాయక్, మండల పార్టీ అధ్యక్షులు తాటి నాగేశ్వరరావు, రంగయ్య చౌదరి, నాయుడు హనుమంతరావు, పిఎసిఎస్ చైర్మన్ హనుమంతరావు దాసరి, నాయకులు ఆదినారాయణ రజాక్ జనార్ధన్, ఫారుక్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# జైర్డ్స్ చైర్మన్ అంగడి ఆనంద్‌కుమార్‌కు 'తెలంగాణ రత్న సేవా పురస్కార్'



**నేటి సాక్షి - మేడిపల్లి ( రాధారపు నర్సయ్య ) :** 18 ఏళ్లుగా సేవా కార్యక్రమాల్లో నిలకడగా ముందంజలో ఉన్న జైర్డ్స్ (JIRDS) స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ అంగడి ఆనంద్‌కుమార్‌కు ప్రతిష్టాత్మక 'తెలంగాణ రత్న సేవా పురస్కార్-2025' లభించింది. తెలుగు సాంస్కృతిక మహోత్సవాల సందర్భంగా విజయవాడలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఈ అవార్డును ప్రదానం చేశారు.

### మెట్రోపాలిటన్ స్పెషల్ మేజిస్ట్రేట్ చేతుల మీదుగా పురస్కారం

విజయవాడ వెలదండుల హనుమంతరావు గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో మెట్రోపాలిటన్ స్పెషల్ మేజిస్ట్రేట్ దేవ్ నరసింహరావు స్వయంగా ఆనంద్‌కుమార్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఆర్జెడి CH.V.S.N . కుమార్, తెలంగాణ యూనివర్సిటీ కూచిపూడి మాజీ ప్రిన్సిపాల్ వేదాంత రామలింగ శాస్త్రి, సంస్థ సభ్యులు, గడగండ్ల విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

### సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా అవార్డు

భీమారం మండలం, వెంకట్రావుపేట గ్రామానికి చెందిన అంగడి ఆనంద్‌కుమార్, జైర్డ్స్ సంస్థ ద్వారా గత 18 సంవత్సరాలుగా ఆరోగ్య శిబిరాలు, విద్యా సహాయం, పేదలకు మద్దతు, విపత్తుల సహాయ కార్యక్రమాలు వంటి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ నిరంతర సేవాభావం, సామాజిక రంగంలో చూపిన అంకిత భావానికి గుర్తింపుగా అఖిల భారత తెలుగు సాంస్కృతిక సమైక్య మరియు తెలుగు సాంస్కృతిక మహోత్సవం సంయుక్తంగా ఈ పురస్కారాన్ని ప్రదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

# ఘనంగా అన్నపూర్ణ అమావాస్య అన్నప్రసాద సేవ

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో కార్తీక అమావాస్య పర్వదినం సందర్భంగా బుధవారం కోరుట్లలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం విశేషంగా నిర్వహించారు. అంగడి శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం ఎదుట ఉన్న ఐబీ రోడ్డులో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



### అన్నపూర్ణ మాత పూజలతో ప్రారంభం- 1500 మందికి అన్నప్రసాదం

ఈకార్యక్రమం ప్రారంభానికి ముందు అన్నపూర్ణ మాత, గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ ప్రారంభమైంది. సుమారు 1500 మంది భక్తులు ఈ సేవా కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ప్రతీ అమావాస్య రోజున వివిధ కూడళ్లలో ఇదే విధంగా సేవను కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు.



### పర్యావరణ హితం కోసం ప్లాస్టిక్‌కు నో- స్టీల్ ప్లేట్లు, గ్లాసులతో సేవ

ఈ కార్యక్రమ ప్రత్యేకతగా ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించి స్టీల్ ప్లేట్లు, గ్లాసులు ఉపయోగించడం విశేషం. దీనికి సుమారు 250 మంది సభ్యులు సమిష్టిగా సహకరించినట్లు తెలిపారు.అన్నదానం మహాదానం%ౌ% పితృదేవతల అనుగ్రహంతో సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం పెరుగాలని తాము ఆకాంక్షిస్తున్నామని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్షుడు మంచాల జగన్, ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ, కోశాధికారి రేగుంట రాజారాం, అన్నప్రసాద సేవ చైర్మన్ వనపర్తి చంద్రమోహన్, కన్వీనర్ గంప శివకుమార్, నిర్వాహకుల్లో మంచాల రమేష్, పల్లెర్ల మహేందర్, కట్కం రంజిత్, సడిగే మహేష్, ఎలిమి బుచ్చన్న, మంచాల రాజలింగం, రాచమడుగు శ్రీనివాసరావు, శ్రీపతి రమేష్ తదితరులు పాల్గొన్నారు. మహిళా సేవాదళంలో కట్కం సునీత, పడాల లత, వడ్లకొండ జయశ్రీ, బోగ సత్తెమ్మ తదితరులు సేవ అందించారు. పురుష సేవాదళంలో కూరగాయల శేఖర్, వడ్లకొండ అశోక్, దొంతుల రమేష్, దాసరి నరేష్, ఎలిమి శంకర్, తాటికొండ కృష్ణప్రహ్లాద్, కొత్త గణేష్, యాంసాని శంకర్, లోకేష్, నవీన్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది

### ఐకెపి కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు.నియోజకవర్గ పరిధిలోని అడవిదేవులపల్లి మండలం ఉల్సాయిపాలెం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐకెపి కేంద్రాన్ని బుధవారం ఎమ్మెల్యే బిఎల్ఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉల్సాయి పాలెం గ్రామ రైతులు ఈ అవకాశాన్ని సధ్వినియోగం చేసుకోవాలని అన్నారు. అలాగే సన్న వడ్లకు రూ.500ల బోనస్ తీసుకోవాలి సూచించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని, రుణమాఫీ, రైతు భరోసా పథకాల ద్వారా రైతన్నలకు అండగా నిలిచిందని అన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు స్కైలాబ్ నాయక్, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మరికల్ గ్రామ ప్రజలు సహకరించండి

### మరికల్ విద్యుత్ శాఖ అధికారులు .....



**నేటి సాక్షి నారాయణపేట నవంబర్ 19 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో గురువారం ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం2:00గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని మరికల్ గ్రామ ప్రజలు గమనించగలరని విద్యుత్ శాఖ అధికారులు కోరారు. మరికల్ మండల ప్రజలకువిజ్ఞప్తి చేయడం ఏమనగా ఆత్మకూరు రోడ్డు లో ఉన్న 132/33kv సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సౌకర్యం నిలిపివేయబడుతున్నది ఇట్టి గ్రామాలకు తీలేర్ పల్లె గడ్డ ఇబ్రహీంపట్నం పసుపుల ఎల్లిగండ్ల గ్రామాలకు విద్యుత్ సౌకర్యం నిలిపివేయబడుతున్నది ఇట్టి గ్రామలా ప్రజలు యువకులు పెద్దలు , రైతులు వినియోగదారులు విద్యుత్ అధికారులకు సహకరించవలసిందిగా కోరుతున్నారు.

# టిడబ్ల్యూజెఎఫ్ యూనియన్ తోనే సమస్యల పరిష్కారం

### జర్నలిస్టుల హక్కుల సాధన కోసం రంగారెడ్డి కలెక్టరేట్‌లో ఆధ్వర్యంలో నిరసన

### త్వరలోనే న్యాయం చేస్తామని కలెక్టర్ హామీ



**నేటి సాక్షి శంకర్‌పల్లి: నవంబర్ 19:** జర్నలిస్టుల హక్కుల సాధన కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూ జె ఎఫ్) యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం రంగారెడ్డి కలెక్టరేట్ వద్ద పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. తమ సమస్యలను పరిష్కరించాలని, తక్షణమే న్యాయం చేయాలని కోరుతూ జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన జర్నలిస్టులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. యూనియన్ నాయకులు మరియు జర్నలిస్టులు తమ ప్రధాన డిమాండ్లను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. వీటిలో సంక్షేమ పథకాల అమలు వంటి కీలక అంశాలు ఉన్నాయి. నిత్యం క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువస్తున్న జర్నలిస్టులకు తగిన భద్రత, గుర్తింపు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. జర్నలిస్టుల వినతిని స్వీకరించిన జిల్లా కలెక్టర్, సమస్యలన్నింటినీ సావధానంగా విన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలు తన దృష్టికి వచ్చాయని, వారి న్యాయమైన డిమాండ్లను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. "కొద్ది రోజుల్లోనే జర్నలిస్టులకు న్యాయం చేసేందుకు కృషి చేస్తాం. ప్రభుత్వ పరంగా అందాల్సిన అన్ని సౌకర్యాలు అందేలా చూస్తాం," అని కలెక్టర్ స్పష్టం చేశారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం కలెక్టర్ ఇచ్చిన హామీపై టిడబ్ల్యూజెఎఫ్ నాయకులు, సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీని త్వరగా నెరవేర్చాలని వారు కోరారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


# పురాతన కోట, బురుజుల పరిరక్షణ కోసం అఖిల పక్ష ధర్నా నిర్ణయం

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** కోరుట్ల పట్టణ చారిత్రక అస్తిత్వానికి చిహ్నంగా నిలిచిన పురాతన కోట బురుజులు, మెట్ల బావి (కోనేరు) తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్న నేపథ్యంలో వాటి పరిరక్షణ కోసం అఖిల పక్షాలు, ప్రజా సంఘాలు కలసి ఈనెల 22న ధర్నా చేపట్టాలని నిర్ణయించాయి. ఈ అంశంపై బుధవారం సి. ప్రభాకర్ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. కార్యక్రమంలో కన్వీనర్ చెన్న విశ్వనాథం అధ్యక్షత వహించారు.



**చాళుక్య-కాకతీయ యుగపు కోనేరు శిథిలావస్థలోనని ఆందోళన**

ఈ సమావేశంలో పాల్గొన్న నేతలు మాట్లాడుతూ, 10వ శతాబ్దం చాళుక్య%-%కాకతీయ కాలానికి చెందిన కోనేరు ప్రస్తుతం పూర్తిగా శిథిల స్థితికి చేరిందని ఆవేదన వ్యక్తం చేశారు. చుట్టుపక్కల ప్రాంతాలు నిర్లక్ష్యంతో చెత్త కుప్పలుగా మారిపోయాయని, చారిత్రక ముఖ్యత కలిగిన ఈ ప్రదేశం రోజురోజుకు కనుమరుగైపోతుందని పేర్కొన్నారు. కోరుట్ల కాల్వగడ్డకు ప్రతీకగా నిలిచిన కోట బురుజులు కూడా ప్రభుత్వం, పురపాలక అభివృద్ధి అధికారుల నిర్లక్ష్యం వల్ల కూలిపోయే ప్రమాదంలో ఉన్నాయని నేతలు ఆందోళన వ్యక్తం చేశారు.

**నవంబర్ 22న ధర్నా-చారిత్రక వారసత్వ పరిరక్షణకు ప్రజా ఉద్యమం**

కోట బురుజులు, వాటి స్థలాలు, కోనేరు సంరక్షణకు అఖిల పక్షాలు, ప్రజా సంఘాలు కలసి ఈ శనివారం 22 నవంబర్ 2025న ధర్నా నిర్వహించాలని సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ చారిత్రక నిర్మాణాల పునరుద్ధరణ, పరిరక్షణపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని నేతలు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో చెన్న విశ్వనాథం (సిపిఐ జిల్లా కార్యదర్శి), పేట భాస్కర్ (ప్రజా సంఘాల జెఎసి అధ్యక్షుడు), మహమ్మద్ ముజాహిద్ (సమాజ్‌వాది పార్టీ రాష్ట్ర కార్యదర్శి %ఢ% యునైటెడ్ ముస్లిం మైనారిటీ రైట్స్ ఆర్గనైజేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్), తుమ్మనపల్లి శ్రీనివాస్ బాబు (టిడిపి అడహక్ మెంబర్), పోతని సత్యం (బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు), ఎం.డి. అన్వర్, భూపెల్లి నగేష్, రాస భూమయ్య, ఎఐటియుసి నేత సుతారి రాములు, ముక్రం, రాసకొండ పెద్ద దేవన్న తదితరులు పాల్గొన్నారు. కోరుట్ల చారిత్రక వారసత్వాన్ని కాపాడేందుకు ప్రజలందరూ ముందుకు రావాలని నేతలు పిలుపునిచ్చారు.

# రోడ్ల ఆక్రమణపై ఎస్ఐ కఠిన హెచ్చరిక



**నేటి సాక్షి, బెజ్జంకి:** బెజ్జంకి మండల కేంద్రంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా రోడ్లపై వాహనాలు నిలపడం, వ్యాపారులు రోడ్లను ఆక్రమించి వస్తువులు నిల్వ చేసుకోవడం వంటి అక్రమాలకు చెక్ పెట్టనున్నట్లు ఎస్ఐ బి.సౌజన్య తెలిపారు. రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహించినా, వాహనాలు నిలిపినా రూ.15 వేల జరిమానా విధించబడుతుందని ఆమె స్పష్టం చేశారు. ఈ మేరకు వ్యాపారులు, భవన యజమానులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి సూచనలు జారీ చేశారు. గురువారం నుంచి పంచాయతీ కార్యదర్శి ద్వారా ఆక్రమణలపై తక్షణమే చర్యలు తీసుకుని జరిమానాలు విధించాలని సూచించినట్లు ఎస్ఐ తెలిపారు.

# మరుగుదొడ్లు వాడదాం-ఆరోగ్యాన్ని రక్షించుకుందాం

**విద్యార్థులతో మరుగుదొడ్డి పై అవగాహన ర్యాలీ**

**ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో, ఎమ్మార్వో**




**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (కర్లపాలెం) :** మరుగుదొడ్డి శుభ్రంగా ఉంచుకోవాలి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి అది మన బాధ్యత అని మండల అధికారులు ఎంపీడీవో, ఎంఆర్ఓ అన్నారు. ప్రతి ఏటా నవంబర్ 19న ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా బాపట్ల జిల్లా, బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండలం లోని కర్లపాలెం ఎన్ని రోజు పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుమరుగుదొడ్డిలపై అవగాహన కార్యక్రమం ఈ కార్యక్రమానికి మండల అధికారులు ఎంపీడీవో, ఎమ్మార్వో పాల్గొని మరుగు దొడ్లు శుభ్రంగా ఉంచుకునే విధంగా టాయిలెట్ స్ శుభ్రంగా ఉంచుకోండి ఆరోగ్యాన్ని కాపాడుకో అంటూ వంటి నినాదాలతో విద్యార్థులు గ్రామంలో పలు రోడ్డులో పాఠశాల ప్రాంగణంలో ర్యాలీలు నిర్వహించవచ్చు. తదుపరి స్కూల్ ప్రాంగణంలో విద్యార్థులకు మరుగుదొడ్డి పై ఏ విధంగా శుభ్రం గా ఉంచుకోవాలో వాటి ప్రాముఖ్యతను తెలియజేసేలా పోస్టర్ చూపిస్తూ అవగాహన కల్పించారు.టాయిలెట్లు లేకపోవడం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, ముఖ్యంగా పిల్లల్లో అతిసార వంటి వ్యాధులు, పోషకాహార లోపం గురించి చెప్పడం తెలియజేశారు. అదేవిధంగా గ్రామాలలో తమ ఇంటి వద్ద మరుగుదొడ్లు లేకుండా ఉంటే వెంటనే తెలియజేసి మరుగుదొడ్లు కట్టించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థి విద్యార్థులు తదితరులు ఉన్నారు..

# సీ ఎం.ఆర్.ఎఫ్ చెక్కును అందజేసిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్



**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి నవంబర్ 19 :** కాగజ్ నగర్ పట్టణం లోని ఎమ్మెల్సీ దండే విఠల్ .నివాసం లో పెంచికలపేట్ గ్రామానికి చెందిన సుంకరి భాగ్య .కి కాగజ్ నగర్ వార్డ్ నెంబర్ 9 కు చెందిన సమీర్ కు పోతరాజుల కవిత కు సీఎం సహాయనిధి చెక్కును ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ .మాట్లాడుతూ సీఎం సహాయనిధి పథకం వల్ల పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు.ఆపద సమయంలో సంజీవినీలా పని చేస్తోందని పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందనీ తెలిపారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ చైర్మన్ షేక్ దస్తగిర్ ,యూసుఫ్ ఖాన్ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శేష జీవితాన్ని ఆనందంగా గడిపేందుకు తోడ్పాటు అందివ్వాలి



- **వయో వృద్ధులు తమ శేష జీవితాన్ని ఆనందంగా గడిపేందుకు తోడ్పాటు అందివ్వాలి**

**నేటి సాక్షి, నారాయణపేట, నవంబర్ 19 :** వయోవృద్ధుల పట్ల ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ చూపాలని, వారు తమ శేష జీవితాన్ని ఆనందంగా గడిపేందుకు మనందరం వారికి తోడ్పాటు అందివ్వాలని నారాయణ పేట ఆర్డీఓ రామచంద్రనాయక్ కోరారు.అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాలలో భాగంగా బుధవారం మహిళా, శిశు,దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీఓ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ వయోవృద్ధుల వేడుకలు -2025 కార్యక్రమంలో పాల్గొన్న ఆర్డీఓ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ ఇంట్లో ఉన్న వయోవృద్ధుడు ఒక జ్ఞాన భాండాగారమని పేర్కొన్నారు. ముసలోళ్ళు అయిపోయారు వాళ్ళేకేం తెలుసులే అనే ధోరణి అందరిలో ఉంటుందని, ఈ అభిప్రాయాన్ని తాను ఏకీభవిస్తానని అన్నారు. కానీ వారి అనుభవం నేర్పిన పాఠాల ముందు మనం దేనికి సరి తూగం అన్నారు. కుటుంబంలో తల్లి తండ్రి, కొడుకు,కోడలు, మనవడు, మనవరాలు ఇలా అందరూ కలసి ఉండటంలో ఉన్న ఆనందం వేరేలా ఉంటుందని ఆయన అభిప్రాయ పడ్డారు. వయోవృద్ధులకు కూడా కొన్ని హక్కులు ఉన్నాయని, వాటిపై అవగాహన పెంచుకోవాలని ఈ సందర్భంగా ఆర్డీఓ సూచించారు. వయో వృద్ధులైన తల్లిదండ్రులను పట్టించుకోని వారిపై చర్యలు తీసుకునే అధికారం సిటిజన్ యాక్ట్ లో ఉందని ఆయన చెప్పారు. పిల్లలకు ఇచ్చిన ఆస్తిని కూడా వయో వృద్ధులు తిరిగి తాము పొందే అవకాశం ఆ యాక్ట్ కల్పిస్తుందని తెలిపారు. అలాగని అందరూ అలా ఉంటారని తాను అనుకోవడం లేదన్నారు. ఒకవేళ వయో వృద్ధులను పట్టించుకోకుండా, వారి పోషణ భారం చూసుకోకుండా ఉండే వారిపై ఆర్డీఓ కార్యాలయంలో ఫిర్యాదు చేస్తే విచారించి వయోవృద్ధులకు తగిన న్యాయం చేస్తామని ఆర్డీఓ భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ కలెక్టర్ ఫణి కుమార్ మాట్లాడుతూ.. మీకు, మీ వయసుకు ఉన్న అనుభవం ముందు ఏమీ మాట్లాడలేను అన్నారు. వయోవృద్ధులు తమ శక్తి మేరకు చిన్న చిన్న ఆరోగ్య చిట్కాలు, వ్యాయమం, నడక వంటివి చేయాలని, జిల్లా కేంద్రంలో వయోవృద్ధుల కోసం ప్రత్యేకంగా ఒక పార్కు కూడా ఉందని గుర్తు చేశారు. వయోవృద్ధులు తమకు ఎలాంటి సమస్య ఉన్నా ఎల్డర్ లైన్ 14567 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి చెప్పాలని కోరారు.సీనియర్ సిటిజన్స్ ఆత్మారాం ఏడికే, సుదర్శన్ రెడ్డి సీనియర్ సిటిజన్స్ యాక్ట్ గురించి క్లుప్తంగా వివరించారు. ఒకరిద్దరు సీనియర్ సిటిజన్స్ జిల్లా కేంద్రంలో ఏదైనా ప్రభుత్వ స్థలం ఉంటే అందులో వయోవృద్ధుల సంక్షేమ భవనాన్ని నిర్మించే ఏర్పాటు చేయాలని ఆర్డీఓను కోరారు. అనంతరం వయోవృద్ధుల వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు అతిథులందరూ బహుమతులను అందజేశారు. కార్యక్రమ అనంతరం వయోవృద్ధులకు భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శైలజ, డిపిఆర్ఓ ఎం. ఏ. రషీద్, ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు డా. మల్లికార్జున్, డీ డబ్ల్యు ఓ ఉద్యోగులు సాయి, డిసిపివో కరిష్మా, చైల్డ్ లైన్ సమన్వయకర్త నర్సింలు, భారతి, సఖి కేంద్రం, వృద్ధాశ్రమం సిబ్బంది, అంగన్ వాడీ సూపర్ వైజర్లు, టీచర్లు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి-కోరుట్ల యార్డుల్లో ఎమ్మెల్యే సంజయ్ పర్యటన

- **ధాన్యం నిల్వలు, యార్డు పరిస్థితులు స్వయంగా పరిశీలన**

**నేటి సాక్షి - మెట్‌పల్లి/కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో కొనసాగుతున్న ధాన్య కొనుగోలు పరిస్థితులను బుధవారం కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ ప్రత్యక్షంగా ఆరా తీశారు. మెట్‌పల్లి, కోరుట్ల యార్డుల్లో నిల్వ ఉంచిన మొక్కజొన్న ధాన్యాన్ని పరిశీలిస్తూ రైతులతో మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో పనితీరు, యార్డుల్లోని గోదాములు, పారిశుధ్యం, తూకం యంత్రాలుఇవన్నీ ఎమ్మెల్యే స్వయంగా చూసి అధికారులకు తగిన సూచనలు చేశారు.



**చెల్లింపుల జాప్యంతో తీవ్ర ఇబ్బందులు**

రైతులు పంట విక్రయం చేసి 20 రోజులు దాటినా చెల్లింపులు రావడం లేదు అని ఎమ్మెల్యేకు నివేదించుకున్నారు. తాజాగా అమల్లోకి వచ్చిన విధానాల కారణంగా వేలిముద్రలు వేసుకోలేకపోవడం, డిజిటల్ ఎంట్రీలు ఆలస్యం కావడం, సిబ్బంది కొరత వంటి కారణాలతో చెల్లింపులు నిలిచిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల రోజువారీ ఖర్చులకు కూడా సవాలు అవుతున్నట్లు తెలిపారు. రైతుల సమస్యలను ఓపికగా విని, ప్రతి అంశాన్ని నోట్ చేసుకున్నారు ఎమ్మెల్యే సంజయ్.

**వెంటనే చర్యలు తీసుకోండి: అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు**

వేలిముద్ర విధానం వల్ల రైతులు పడుతున్న ఇబ్బందులు తొలగించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులు కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన సిబ్బంది, యంత్రాలు పెంచాలని, ధాన్యం కొలిచిన వెంటనే డిజిటల్ ఎంట్రీలు పూర్తి చేసి చెల్లింపులు వేగవంతం చేయాలని ఆదేశించారు. రైతులకు నష్టమయ్యే విధానాలని పునఃసమీక్షించాల్సిన అవసరం ఉందని సూచించారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం తాను ఉన్నతాధికారులతో వెంటనే మాట్లాడతానని సంజయ్ హామీ ఇచ్చారు.

# బాలల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలి

**జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్...**

**నేటి సాక్షి,నారాయణపేట, నవంబర్ 19 :** జిల్లాలోని బాలల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు అన్నారు.మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ-జిల్లా బాలల సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా బుధవారం కలెక్టరేట్ లో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా స్థానిక సంస్థ హాజరై స్ఫూర్తిదాయక అభిప్రాయంతో సంతకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. బాలల హక్కుల సంరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గాంగ్వర్, డిప్యూటీ కలెక్టర్లు శ్రీరామ్ ప్రణీత్, ఫణి కుమార్, ఎస్. డీ.సీ రాజేందర్ గౌడ్, మిషన్ భగీరథ ఈ ఈ రంగారావు,డీ పీ ఆర్ వో ఎం.ఏ. రషీద్, ఇతర శాఖల జిల్లా అధికారులు, డిసిపివో కరిష్మా , చైల్డ్ హెల్ప్ లైన్ సమన్వకర్త నర్సింహులు, జిల్లా బాలల సంరక్షణ సిబ్బంది, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది, సఖి సిబ్బంది ఈ సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.



నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
20 నవంబర్ 2025



# విద్యార్థినిలకు సానిటరీ ప్యాడ్స్, బిస్కెట్స్ పంపిణీ



- ఇందిరాగాంధీ జన్మదినోత్సవం సందర్భంగా విద్యార్థినిలకు సానిటరీ ప్యాడ్స్, కార్పెంట్ లు , బిస్కెట్స్ పంపిణీ
- మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సమత ప్రకాష్

**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 19:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడలో సమత ప్రకాష్ మాట్లాడుతూ.. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడ హైస్కూల్ లో ఇందిరాగాంధీకి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించిన రంగా రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్ ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశం కోసం సర్వస్వం ధారపోసిన మహనీయురాలు రాజభరణాల రద్దు, బ్యాంకుల జాతీయీకరణ వంటి విప్లవాత్మక నిర్ణయాలతో దేశ ప్రగతికి, పేదల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేసిన భారత దేశ తొలి మహిళా ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ లిఇందిరా గాంధీ అని కొనియాడారు.ఈ సందర్భంగా మహేశ్వరం మండలం తుక్కుగూడ హై స్కూల్ విద్యార్థినిలకు బ్లాంకెట్స్ మరియు జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు బిస్కెట్స్ , సానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేశారు.ఈ యొక్క కార్యక్రమంలోబడంగ్పేట్ అధ్యక్షురాలు అమృత నాయుడు ప్రభావతి నజీం బేగం సహిత బస్సు మీనాక్షి స్కూల్ యాజమాన్యం తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# పిఎం కిసాన్ రెండో విడత నిధులు విడుదల



- రైతు కుటుంబానికి పెట్టుబడి సాయం పీఎం కిసాన్
- జిల్లా జాయింట్ కలెక్టర్ భావన
- రైతులకు వెన్ను దన్నుగా కూటమి ప్రభుత్వం:అనగాని శివప్రసాద్
- అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ నిధులు చెక్కులు రైతులకు అందజేత
- అందజేస్తున్న జిల్లా జాయింట్ కలెక్టర్ భావన, టిడిపి సీనియర్ నాయకులు అనగాని శివప్రసాద్

**నేటి సాక్షి,బాపట్ల జిల్లా(చెరుకుపల్లి):** రైతు కుటుంబానికి పెట్టుబడి విధంగా పెట్టుబడి సాయం అందించేందుకు ప్రభుత్వం పీఎం కిసాన్ నిధులు విడుదల చేయడం రైతులకు ఒక వరం అని జిల్లా జాయింట్ కలెక్టర్ భావన అన్నారు. రేపల్లె నియోజక వర్గ స్థాయి లో అన్నదాత సుఖీభవ %ీ% పీఎం కిసాన్ రెండవ విడత నిధుల విడుదల కార్యక్రమం చెరుకుపల్లి ఆర్యవైశ్య కళ్యాణ మండపం, లో అధికారులు నిర్వహించటం జరిగింది.ఈ కార్యక్రమం నకు జిల్లా జాయింట్ కలెక్టర్ భావన, రెవిన్యూ మంత్రి వర్యులు అనగాని సత్య ప్రసాద్ .సోదరులు అనగాని శివ ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనగాని శివప్రసాద్ మాట్లాడుతూ రైతులకు వెన్ను దన్నుగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, రైతులకు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం రైతులకు ఒక వరమని అనగాని శివప్రసాద్ అన్నారు.ఈ కార్యక్రమం లో ఏడిఏపి లక్ష్మి మాట్లాడుతూ రేపల్లె నియోజకవర్గం స్థాయిలో 28 634 మంది రైతులకు లబ్ది చేకూరుతుందని అన్నారు మొత్తం అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం కింద. 1881, కోట్లు, నగదు విడుదల కావడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో యన్ రామలక్ష్మి, ఎమ్మార్వో పద్మావతి , లక్ష్మి , పంపానని మురళీ ధర రావు, కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ అనురాధ,వెంకట పావని జెడ్పీటీసీ, చెరుకుపల్లి మండల టిడిపినాయకులు, వ్యవసాయ శాఖ సిబ్బంది,అభ్యుదయ రైతులు, రైతులు పాల్గొన్నారు.

# బాపట్ల పట్టణ ప్రజలకు సమస్య లేకుండా చేస్తా



- బాపట్ల పట్టణంలో డ్రైనేజ్ సమస్యలకు చెక్ పెడుతావ్
- బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (బాపట్ల టౌన్):** బాపట్ల పట్టణ ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు అహర్నిశలు కృషి బాపట్ల మున్సిపల్ కమిషనర్ ఈ రఘునాథరెడ్డి అన్నారు.బాపట్ల పురపాలక సంఘం, కమిషనర్ జి.రఘునాథ రెడ్డి జి.బి.సి. రోడ్ మరియూ వార్డుల నందు పర్యటన నిర్వహించారు. తన పరిశీలనలో భాగంగా పారిశుధ్య కార్మికుల తో ప్రత్యక్షంగా మాట్లాడి వార్డుల్లో ప్రతిరోజూ చేయాల్సిన పారిశుధ్య పనులపై స్పష్టమైన సూచనలు ఇచ్చారు. చెత్త సేకరణ, రోడ్ల శుభ్రపరచడం, డ్రైనేజ్ నిర్వహణ వంటి పనులను సమయానికి నిరంతరం చేయాలని కమిషనర్ ఆదేశించారు. తరువాత కమిషనర్ కృష్ణ మందిరం ప్రాంతం (34వ వార్డ్) నందు పర్యటించారు.అక్కడ ప్రజలు ఏళ్లగా డ్రైనేజ్ లేక ఇబ్బందులు పడుతున్న విషయం, మురుగునీరు పారుదల లేక పోవడం వల్ల సమస్యలు ఎక్కువగా ఉన్న విషయం ఆయన గమనించారు. వెంటనే డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌ను పిలిచి, ఆ ప్రాంతంలో డ్రైనేజ్ వ్యవస్థ నిర్మాణానికి తక్షణమే సరైన అంచనా సిద్ధం చేసి, అత్యవసరంగా పనులను చేపట్టే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు.పట్టణ ప్రజల సమస్యలపై త్వరితంగా స్పందిస్తూ, ఎక్కడైనా శానిటేషన్ లేదా డ్రైనేజ్ లోపాలు కనిపిస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని కమిషనర్ స్పష్టం చేశారు. ప్రజారోగ్య రక్షణ కోసం పురపాలక సంస్థ అన్ని చర్యలు కట్టుదిట్టంగా అమలు చేస్తుందని తెలిపారు. అనంతరం 3 వ వార్డు రాజీవ్ గాంధీ కాలనీ ఏరియా నందు మురుగు నీరు చెరువు పూడ్చు పనులను నేరుగా పరిశీలించారు. చెరువు ప్రక్కన ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా త్వరితగతిన చెరువును పూడ్చాలని ఆదేశించారు. ఈ పర్యటనలో వారి వెంట డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యస్. యస్.ఆర్. కృష్ణా రెడ్డి మరియు పురపాలక సంఘ సిబ్బంది ఉన్నారు.

# అన్నదాత సుఖీభవ డబ్బులు జమ-ఆనందంలో రైతులు



- డాక్టర్ గ్లోరి యానెట్ సాపాటి, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (పిట్టల వాని పాలెం):** ఆంధ్రప్రదేశ్ రైతులకు ఏపీ ప్రభుత్వం ఒక శుభవార్త చెప్పింది అదేమిటంటే అన్నదాత సుఖీభవ పథకం రెండో విడత నిధులు విడుదల చేసింది. వైఎస్సార్ కడప జిల్లాలో జరిగిన కార్యక్రమంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవ పథకం డబ్బులు విడుదల చేశారు.గౌరవ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ సందిరాజుతోట రైతు సేవా కేంద్రం నందు లాంఛనంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్నదాత సుఖీభవ పథకం కింద ఏపీలో 47 లక్షల మంది రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.3200 కోట్ల నిధులు విడుదల చేసింది. ఒక్కో రైతుకు రూ.7000చొప్పున జమ చేశారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.5000 కాగా కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ యోజన కింద రూ.2000 అందిస్తోంది. అన్నదాత సుఖీభవ పథకం నిధులు విడుదలతో ఇది మంచి ప్రభుత్వం – ఇది మన ప్రభుత్వం అని గ్రామాల్లో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రైతు సేవా కేంద్రాలలో ఎల్ఈడి స్క్రీన్ ద్వారా అన్నదాత సుఖీభవ ప్రారంభ కార్యక్రమాన్ని డాక్టర్ గ్లోరి, కోమలి సొసైటి ప్రెసిడెంట్ ఉయ్యూరి వెంకటేశ్వరరావు, సంగుపాలెం గ్రామ సర్పంచ్ శివ కుమారి కోడూరు సర్పంచ్ శ్రీనివాసరావు, అగ్రికల్చర్ అసిస్టెంట్ సునీత మరియు ధన్యత, గ్రామ సచివాల సిబ్బంది, రైతులు మరియు గ్రామస్తులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ గ్లోరి మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ అమలులో భాగంగా తొలివిడత కింద రూ.7000, రెండో విడత కింద రూ.7000 అందించారు. మూడో విడత కింద రూ.6000 రైతుల బ్యాంక్ ఖాతాల్లో 2026 జనవరి ఆఖరు లేదా ఫిబ్రవరి నెలలో జమ చేసే అవకాశం ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు. సూపర్ సిక్స్ - సూపర్ హిట్ అని కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చటలో చిత్తశుద్ధి కలిగి ఉంటుందని ఈ సందర్భంగా మాట్లాడారు. కార్యక్రమంలో రైతులు గ్రామ సచివాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే సత్యం- రైస్ మిల్లర్ యాజమాన్య సమావేషం



**నేటికి సాక్షి, కొడిమ్యాల నవంబర్ 19 :** నాచుపల్లి జేఎన్టీయూ లో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కొడిమ్యాల,మల్యాల,రైస్ మిల్లర్ యాజమాన్యంతో బుధవారం ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. వరి కొనుగోలు సీజన్‌కు సంబంధించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, మిల్లర్ల సమస్యలను చర్చించి, ఈ సమావేశంలో రైస్ మిల్లర్ యాజమాన్యం మాట్లాడుతూ, మాకు వచ్చిన స్టాక్ ఆర్డర్ లేకపోవడం వల్ల మొత్తం స్టాక్ నిలిచిపోయింది. ఈ సీజన్‌లో వడ్లు రంగు మారి మొలకలు వచ్చి స్టోరేజ్ ఎక్కువ కాలం ఉండడం వల్ల రైతులు తగిన జాగ్రత్తలు పాటించకపోవడంతో భారీగా వేస్టేజ్ అవుతోంది,అని వివరించారు.ఈ నేపథ్యంలో మిల్లర్లు 42 కేజీల ప్రమాణంపై తమ సిద్ధతను వ్యక్తం చేసినప్పటికీ, రైతులు తీసుకొచ్చే అనుపయోగ్య ధాన్యం కారణంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం స్పందిస్తూ, కాంగ్రెస్ పార్టీ అంటే రైతుల పార్టీ అనిఅలాంటి రైతుల నుంచి వరుస ఫిర్యాదులు వస్తున్నాయని. రైతులకు ఏలాంటి ఇబ్బందులు రాకుండా మిల్లర్లు తగిన చర్యలు తీసుకోవాలి. మిల్లర్ యాజమాన్యులు వినకపోతే రైతులతో కలిసి భారీ ధర్నా చేయడం జరుగుతుందని సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు ఇద్దరు డిటీలను నియమిస్తున్నాం. మొత్తం మానిటరింగ్‌ను వైద్యంగా నిర్వహించేందుకు ప్రత్యేక బృందం కట్టుబడి పని చేస్తుంది,అని అన్నారు. ఎమ్మెల్యే సూచనల మేరకు అధికారులు, మిల్లర్లు కలిసి సీజన్ మొత్తం రైతులకు అంతరాయం లేకుండా కొనుగోలు ప్రక్రియ సజావుగా కొనసాగేందుకు చర్యలు చేపట్టాలని నిర్ణయించారు.

## ఇందిరా గాంధీ జీవితం ప్రాజాసేవకు అంకితం

నివాళులర్పించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** మొదటి భారత మహిళా ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, మరియు ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లు ఇందిరా గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం పట్టణంలోని ఇందిరాగాంధీ విగ్రహానికి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ లో వారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ, ఇందిరా గాంధీ జీవితం ఎంతోమంది రాజకీయ నాయకులకు, మహిళా లోకానికి ఆదర్శం అని అన్నారు. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా వారి సమక్షంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వదిలేసిన మిర్యాలగూడ పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్స్ లబ్ది దారులకు డిసెంబర్ 31 వ తేదీ వరకు అర్హులకు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## చేర్యాలలో సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం



**నేటి సాక్షి :చేర్యాల. :** చేర్యాల లో రేణుకా గార్డెన్స్‌లో జరిగిన సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో జనగామ MLA డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.రాబోయే మూడు నెలల్లో ప్రతి ఆదివారం 1 లక్ష మందికి పైగా కొమురవెల్లి దర్శనానికి వస్తారని గుర్తు PHC ను అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్, DMHO, మరియు మంత్రి అభ్యర్థించారు. జనగామను ఆరోగ్య జనగామగా తీర్చిదిద్దడమే నా ప్రధాన లక్ష్యం అని తెలిపారు.గత రెండు సంవత్సరాలుగా తన స్వంత నీలిమ హాస్పిటల్‌లో నియోజకవర్గ ప్రజలకు సొంత ఖర్చులతో ఉచిత వైద్యం అందిస్తున్నట్టు, రాబోయే మూడు సంవత్సరాల పాటు ఇదే విధంగా కొనసాగిస్తానని చెప్పారు.హాస్పిటల్‌లో లేని ప్రత్యేక వైద్య సేవల కోసం NIMS మరియు ఇతర నిపుణులతో సమన్వయం చేసి, మంచి చికిత్స అందించే చర్యలు తీసుకుంటున్నామని. అవసరమున్న వారికి LOC జారీ చేస్తామని, అలాగే డబ్బు ఖర్చు చేసి చికిత్స పొందినవారికి CMRF చెక్కు త్వరగా అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

18

గురువారం
20 నవంబర్ 2025


# పేద వైద్య విద్యార్థుల కోసం పోరాటం చేస్తాం

- మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్యామ్ రాజ్
- కోటి సంతకాల సేకరణకు విశేష స్పందన కనపరుస్తున్న ప్రజలు



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) శ్రీరంగరాజపురం :** గంగాధర నెల్లూరు నియోజకవర్గం శ్రీ రంగరాజపురం మండలంలోని 49 కొత్తపల్లి మిట్ట పంచాయతీ కొత్తపల్లి మిట్ట గ్రామంలో నిర్వహించిన కోటి సంతకాల సేకరణకు ప్రజల నుంచి విశేష స్పందన లభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి జిల్లా క్రియాశీలక కార్యదర్శి విజయబాబుపాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిభ కలిగిన ప్రతి పేద విద్యార్థికి నాణ్యమైన వైద్య విద్య అందించడం కోసం మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గతంలో 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలను తీసుకువస్తే.... కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రైవేటుపరం చేస్తూ నిర్ణయం తీసుకోవడం దారుణమన్నారు అనంతరం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్యామ్ రాజ్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం, పేద విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎంత దూరమైనా పోరాటం చేస్తామని... ఎలాగైనా ఈ ప్రైవేట్ విధానాన్ని అడ్డుకుంటామని అన్నారు. రానున్న ఎన్నికల్లో గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి జెండా ఎగరవేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా కృపా లక్ష్మి అఖండ మెజారిటీతో గెలిపించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎంపిటిసి సభ్యులు కోటిరెడ్డి బాబు, మాజీ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ గోవింద్ రెడ్డి, నాయకులు సుధా, యుగంధర్ రెడ్డి, రిటైర్ టీచర్ దొరస్వామి, లోకనాథ్ రెడ్డి, ఉమాపతి రెడ్డి, సతీష్, గంగయ్య, కుప్పస్వామి, అబూరు, కృష్ణయ్య, మురుగేష్, సోకయ్య, సెల్వం, సుబ్రమణ్యం, యువకులు స్వామివేల్, చిరంజీవి, ధరణి, భారత్,సాయి, మహేష్,వరుణ్, భవనేష్, సాయి, కాణిక్య తదితరులు పాల్గొన్నారు.

# పిఎం స్వనిధి పథకంపై కోరుట్లలో సమీక్ష



- మానిటరింగ్ కమిటీ సమావేశంలో అధికారుల స్పష్టీకరణలు

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :**కోరుట్ల మున్సిపాలిటీ పరిధిలో పమ పీఎం స్వనిధి పథక అమలు పురోగతిపై బుధవారం మున్సిపల్ కార్యాలయంలో మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశానికి మున్సిపల్ కమిషనర్ అధ్యక్షత వహించగా సంబంధిత శాఖల అధికారులు, బ్యాంకుల ప్రతినిధులు, ఫీల్డ్ సిబ్బంది హాజరయ్యారు. పట్టణంలో వీధి వ్యాపారులకు రుణాలు అందించే ప్రక్రియను పూర్తిగా సమీక్షించారు.

### అర్హుల గుర్తింపురుణాల మంజూరు పై దృష్టి

సమావేశంలో ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తుల సంఖ్య, బ్యాంకుల ద్వారా మంజూరు చేసిన రుణాలు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారం వంటి అంశాలు విచారణకు వచ్చాయి. అర్హులైన వీధి వ్యాపారులు పథకం ప్రయోజనం తప్పకుండా అందుకునేలా సర్వేను వేగవంతం చేయాలని కమిషనర్ సూచించారు. అర్హుల గుర్తింపు పక్కాగా చేయాలని, సరైన లబ్దిదారులను రుణ దరఖాస్తుల జాబితాలో చేర్చాలని ఆదేశించారు.

### బ్యాంకులు ఆలస్యం చేయొద్దు
### కమిషనర్ హెచ్చరిక

రుణ మంజూరులో బ్యాంకులు ఆలస్యం చేయకుండా సమయానికి పూర్తి చేయాలని కమిషనర్ స్పష్టం చేశారు. అధికారులు%-%బ్యాంకులు%-%ఫీల్డ్ సిబ్బంది పరస్పర సమన్వయంతో పని చేస్తేనే 'పిఎం స్వనిధి' పథకం పట్టణంలోని అన్ని అర్హులైన వీధి వ్యాపారులకు చేరుతుందని తెలిపారు. పథక అమలులో ఎక్కడా లొసుగులు లేకుండా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు.

# దేశానికి వెన్నెముకైన రైతును కాపాడుకోవాలి

- సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలి
- అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తోంది
- ఇచ్చిన మాట నిలబెట్టకుంటూ రెండో దఫా అన్నదాత సుఖీభవా పథకం నిధులను జమచేసి ఏపీ సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు
- చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని
- రాయల చెరువును మినీ ప్రాజెక్టుగా మార్చేందుకు కృషి చేస్తున్న ఎమ్మెల్యే పులివర్తి నానికి అభినందనలు తెలిపిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ
- సురావారి పల్లెలో పండుగ వాతావరణంలో పి.యం.కిసాన్- అన్నదాత సుఖీభవ కార్యక్రమం



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** రామచంద్రా పురం సూరావారి పల్లె దేశానికి వెన్నుముకగా నిలిచిన రైతును కాపాడుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పిలుపునిచ్చారు. మారుతున్న కాలానుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకునే విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని సూచించారు.

### దీనికి అనుగుణంగానే కూటమి ప్రభుత్వం

అన్నదాతలకు అండగా నిలుస్తోందని,.. గత ప్రభుత్వం రైతన్నల సమస్యలను పక్కన పెట్టి , సొంత ప్రయోజనాలకు ప్రాధాన్యతనిచ్చి వ్యవసాయాన్ని విస్మరించినా..., అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని వారు తెలియజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా రెండో విడత అన్నదాత సుఖీభవ పథకం నిధులు (7000) రూపాయలను రైతుల ఖాతాలో జమ చేసిన నేపథ్యంలో.. బుధవారం కడప జిల్లా, కమలాపురం నియోజవర్గం, పెండ్లిమర్రి మండలంలో పి.యం.కిసాన్- అన్నదాత సుఖీభవ రెండవ విడత పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రగిరి నియో జకవర్గం, రామచంద్రాపురంమండలం సూరావా రిపల్లి గ్రామంలో వెలసిన ముత్యాలమ్మ గుడి కళ్యాణ మండపంలో నిర్వహించిన అన్నదాత సుఖీభవ పథకం సమావేశానికి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, ముఖ్య అతిథులుగా హాజరు కాగా..,టిడిపి చిత్తూరు పార్లమెంటు జిల్లా అధ్యక్షుడు సి.ఆర్.రాజన్ , జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ అతిథులుగా పాల్గొన్నారు. అంతకు ముందు సూరావారిపల్లి గ్రామానికి చేరుకున్న ఎంపీ, ఎమ్మెల్యేలకు రామచంద్రా పురం మండలం కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు ఘన స్వాగతం పలికారు. తర్వాత జరిగిన పి.యం.కిసాన్- అన్నదాత సుఖీభవ రెండవ విడత పథకానికి సంబంధించిన చెక్కులను చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని అర్హులైన 26062 మంది రైతులకు 17.61 కోట్ల రూపాయలను చెక్కును పంపిణీ చ్టేసారు ఎం పి దగ్గుమళ్ళ, ఎమ్మెల్యే పులివర్తి నాని. అలాగే ఎరువులు, వేరుశనగ విత్తనాలు, క్రిమి సంహారక మందులను అందించారు. అనంతరం ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ... రైతుల పక్షపాతి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో ఆంధ్రప్రదేశ్ లో వ్యవసాయానికి పెద్ద పీట వేస్తూ.., అన్నదాతలకు బాసటగా నిలుస్తున్నారని చెప్పారు. ఆధునిక పోకడలతో నవీన యుగంలో వ్యవసాయానికి ప్రాధాన్యత తగ్గుతోందని.., ఇది ఇలానే కొనసాగితే భవిష్యత్తులో వ్యవసాయం కనుమరుగయ్యే ప్రమాదముందని, తిండిగింజలు దొరికే అవకాశం లేకుండా పోతుందని వారు హెచ్చరించారు. అందుకనే అన్నదాతను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని చెప్పారు. రాయల చెరువును మినీ ప్రాజెక్టుగా మార్చేందుకు ఎమ్మెల్యే పులివర్తి నాని చేస్తున్న కృషి అభినందనీమన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టకుంటూ రెండో దఫా అన్నదాత సుఖీభవా పథకం నిధులను జమచేసి ఏపీ సీఎం చంద్రబాబుకు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలియజేశారు. అంతేకాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి నాయకత్వాన్ని బలపరిచేందుకు తామంతా ఐక్యంగా పని చేయాలని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మహిళలతో ముచ్చటించారు వారి సమస్యల్ని అడిగి సంబంధిత అధికారులకు సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారం చూపాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి, ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ చిన్న మధ్యతరహా అభివృద్ధి కమిటీ సభ్యులు చిన్నబాబు, తిరుచానూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఊరిబిండి మౌనిక ముని శేఖర్, మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు గుణసుందరి, నాయకులు,రావెళ్ళ గిరి బాబు,తానికొండ కేశవులు నాయుడు, కొట్టే నరసింహా రెడ్డి, కోరా హరిప్రసాద్, కొట్టే గిరిధర్ రెడ్డి,రాజమాణిక్యంనాయుడు, పసుపులేటి విజయ కుమార్,నీలకంఠ చౌదరి, ఆరి లీలా మోహన్, తారక రామా,డి హరిప్రసాద్,రవి ప్రసాద్, చంద్రగిరి మండల పార్టీ అధ్యక్షుడు బాల కృష్ణ మూర్తి నాయుడు, చంద్రగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గౌస్ భాషా, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు జనార్ధన్ నాయుడు,బి కోటీశ్వరరెడ్డి, కొల్లంగుంట మునిరామిరెడ్డి రెడ్డి, వెంకట కృష్ణారెడ్డి, రంజిత్ కుమార్ రెడ్డి, కొట్టే శివకుమార్, శ్యామ్ బాబు,చెరుకుల పరంధామ యాదవ్, మోహన్ యాదవ్, తిరుపతి ఆర్ డి ఓ రామ్మోహన్ ,ఇన్చార్జి ఎమ్మార్వో శివరామసుబ్బయ్య,ఎంపిడిఓ శ్రీనివాసులు, మండల వ్యవసాయ అధికారి మమత,చంద్రగిరి నియోజకవర్గానికి సంబంధించి ఆరు మండలాలకు చెందిన టిడిపి మండలాధ్యక్షులు, సింగిల్ విండో చైర్మన్ లు,మార్కెట్ కమిటీ చైర్మన్ లు,జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# శ్రీ పద్మావతి అమ్మవారికి గొడుగులు సమర్పించిన ట్రస్ట్

### హిందూ ధర్మార్థ సమితి ట్రస్ట్ తరపున...

### ఆర్.ఆర్ గోపాల్‌జీ



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** తిరుచానూరు,నవంబర్ 19, తిరుచానూరులో జరుగుతున్న శ్రీ పద్మావతి అమ్మవారి కార్తిక బ్రహ్మోత్సవాల సందర్భంగా వాహన సేవలలో సిరులతల్లి శ్రీ పద్మావతి అమ్మవారికి అత్యంత ఇష్టమైన గజవాహనం రోజున అమ్మవారి గజవాహన సేవకు అలంకరించేందుకు తమిళనాడుకు చెందిన హిందు ధర్మార్థ సమితి ట్రస్ట్ అర్గనైజింగ్ కార్యదర్శి ఆర్.ఆర్ గోపాల్‌జీ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయ మహా ద్వారం ముందర ఆలయా డెప్యూటీ ఈవో హరీంద్రనాథ్ కు ఐదు గొడుగులను కానుకగా అందజేశారు. ఈ సందర్భంగా గొడుగులను అందజేసిన దాత ఆర్.ఆర్ గోపాల్‌జీ కి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేసి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. దర్శనం అనంతరం ఆలయం వెలుపల తనను కలిసిన పత్రికా ప్రతినిధులతో హిందూ ధర్మార్థ సమితి ట్రస్ట్ అర్గనైజింగ్ కార్యదర్శి ఆర్.ఆర్ గోపాల్‌జీ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలలో గరుడవాహనం రోజున అలాగే తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలలో గజవాహనం రోజున గొడుగులను సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని ఇది తమకు లభించిన పూర్వజన్మ సుకృతం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అధికారి రాధాకృష్ణ, ఆలయ ఏఈఓ దేవరాజులు, ఆగమ సలహాదారు మణికంఠ బట్టర్, అర్చకులు బాబు స్వామి, సూపరింటెండెంట్ లు రమేష్, ప్రసాద్, ఇన్స్పెక్టర్లు చలపతి, సుబ్బరాయుడు, సుభాస్కర్ నాయుడు, పలువురు అర్చకులు, ఇతర అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

# సిరులతల్లికి వేడుకగా స్నపన తిరుమంజనం

### ప్రత్యేక ఆకర్షణగా నెమలి ఈకల మాల, ద్రాక్ష మాలలు

### భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్న పుష్పాలంకరణ



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల):** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవ రోజైన బుధవారం అమ్మవారికి స్నపన తిరుమంజనం శోభాయమానంగా జరిగింది. మధ్యాహ్నం 12.30 నుండి 2.30 గంటల వరకు ఆలయంలోని శ్రీకృష్ణస్వామి ముఖ మండపంలో ప్రత్యేకంగా ఫల పుష్పాలతో రూపొందించిన మండపంలో పాంచరాత్ర ఆగమశాస్త్రబద్ధంగా ఈ వేడుక వైభవంగా జరిగింది. ఇందులో ముందుగా విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, నవకలశాభిషేకం, రాజోపచారం నిర్వహించారు. అనంతరం ఛత్ర చామర, వ్యజన దర్పణాది నైవేద్యం, ముఖ ప్రక్షాళన, ధూపదీప నైవేద్యం చేపట్టారు. పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, గంధంతో స్నపనం నిర్వహించారు. శంఖధార, చక్రధార, సహస్రధార, మహాకుంభాభిషేకాలను నిర్వహించారు.

### ఏడు రకాల మాలలు

ఈ సందర్భంగా తైత్తరీయ ఉపనిషత్తు, పురుషసూక్తం, శ్రీప్రశ్నసంహిత మంత్రాలను అర్చకులు పఠించారు. ఈ వేడుకలో ఒక్కో క్రతువులో ఒక మాల వంతున ఏడు రకాల మాలలను అమ్మవారికి అలంకరించారు. నెమలి ఈకల మాల, ద్రాక్ష, రోజ్ పెటల్స్, వట్టివేరు, తులసి, రంగురాళ్లతో కూడిన రోజామాలలు అమ్మవారికి అలంకరించారు.

### భక్తులను విశేషంగా ఆకట్టుకున్న పుష్పాలంకరణ

శ్రీపద్మావతి అమ్మవారి ఆలయంలోని ధ్వజమండపం, గర్భాలయం, శ్రీకృష్ణస్వామివారి ఆలయం, శ్రీ సుందరరాజస్వామివారి ఆలయం, వాహనమండపం, ఆస్థానమండపం టీటీడీ గార్డెన్ విభాగం ఆధ్వర్యంలో వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. గార్డన్ డెప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో దాదాపు 80 మంది సిబ్బంది మూడు రోజుల పాటు శ్రమించి సుందరంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

గురువారం
20 నవంబర్ 2025




# ఆర్గనైజర్ల ఆగడాలపై ఉద్యమ పోరాటానికి సిద్ధం

- ప్రధాన ఆర్గనైజర్లు వీరన్న గౌడ్, ప్రభాకర్ రెడ్డి, జయవర్ధన్ రెడ్డి, పై న్యాయ పోరాటానికి సిద్ధం.
- సబ్ ఆర్గనైజర్ల అప్పులకు రైతులకు ఇవ్వాల్సిన డబ్బులను జమచేసుకున్న ఆర్గనైజర్లు.
- నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్.



**నేటి సాక్షి-జోగులాంబ గద్వాల :** విత్తనపత్తిని పండించిన రైతులకు పేమెంట్ ఇవ్వకుండా ఆర్గనైజర్లు మరో కొత్త డ్రామాకు తెరలేపారని, పండించిన పంటకు పేమెంట్ ఇవ్వకుండా రైతులను మోసానికి గురిచేయడం సరికాదని ఆర్గనైజర్ల మూర్ఖత్వపు తీరును మార్చుకోవాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలోని బాధిత విత్తనపత్తి రైతులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో 'జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్' డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. విత్తనపత్తిని పండించిన రైతులకు రావాల్సిన పేమెంటును సకాలంలో ఇవ్వకుండా ఆర్గనైజర్లు మరియు సబ్ ఆర్గనైజర్లు అనేక రకాలుగా ఇబ్బందులు గురి చేయడమే కాక బెదిరింపులకు గురిచేస్తున్నారని ఆర్గనైజర్ల తీరు ను మార్చుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లాలోని ఆయా గ్రామాలకు చెందిన రైతులు విత్తనపత్తిని పండించి అట్టి పంటను వారి మిల్లులకు అమ్మి నెలలు గడుస్తున్నా రైతులకు ఇవ్వాల్సిన మొత్తం పేమెంటు నలభై లక్షలకు పైగా డబ్బులు ఇవ్వకుండా ఆర్గనైజర్లు రైతులను తీవ్ర క్షోభకు గురి చేస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని మండిపడ్డారు. మీరు రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం సబ్ ఆర్గనైజర్ ఐన పెద్దోడ్డి నరసింహ రెడ్డి కి అప్పు ఇచ్చి రైతుల పంట పేమెంట్ ను ఎలా ఇవ్వరని అన్నారు పంటను వేసుకున్న రైతుల పొలాలకు వెళ్లి మేము ప్రధాన ఆర్గనైజర్ల కంపెనీల నుండి గుమస్తాగా పనిచేస్తున్నాము మీ పంటను తనిఖీ చేయడానికి,పంటలు పరిశీలించడానికి వచ్చామని గుమస్తాలు ఆయా పొలాల్లో తిరిగి మరి ఇప్పుడు ఆ పంటలను పండించి ఆయా మిల్లులకు అప్పగించి రసీదులు పొంది ఉన్నా కూడా మాకేమి సంబంధం లేదన్నట్టుగా పేద రైతులను నయవంచనకు గురిచేస్తున్నారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ప్రధాన ఆర్గనైజర్లు మరియు సబ్ ఆర్గనైజర్ల మధ్య రైతులు నట్టేట మునుగుతున్నారని,రైతులపై జరుగుతున్న అన్యాయాలపై మొదటి నుంచి నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నడిగడ్డలో పెద్ద ఎత్తున ఉద్యమ పోరాటం చేస్తున్నామని అయినా ఆర్గనైజర్ల మోసాలను అరికట్టడంలో జిల్లా ఉన్నతాధికారులు పూర్తిగా విఫలమయ్యారని ధ్వజమెత్తారు. నడిగడ్డ ప్రాంతంలో రైతులను తీవ్ర నష్టానికి గురి చేస్తున్నారని, రాజకీయ నాయకులకు అధికారులు కొమ్ము కాయడం సరికాదని, రైతులను అన్యాయానికి గురిచేస్తున్న ఆర్గనైజర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంతంలో సీడ్ మాఫియా చేస్తున్న మోసాలపై నడిగడ్డ హక్కుల పోరాట సమితి తరపున విత్తనపత్తి రైతుల కోసం త్వరలోనే భవిష్యత్ కార్యాచరణ ఏర్పాటు చేసి మరో ఉద్యమ పోరాటానికి సిద్ధమవుతామని పేర్కొన్నారు. మిమ్ములను తీసుకు వచ్చిన సబ్ ఆర్గనైజర్ తమకు అప్పు ఉన్నందున మేము మీ పంటను బాకీ కిందకు సరిచేసుకోవడం జరిగిందని ప్రధాన ఆర్గనైజర్లు అంటున్నారని మరి పంటను తీసుకు వచ్చి మీ మిల్లులో మీకు అప్పజెప్పామని సబ్ ఆర్గనైజర్ అప్పు విషయం పంట వేయక ముందే చెప్తే మీకు పంట వేసేవాళ్ళం కాదు కదా అని రైతులు ఈ సందర్భంగా వాపోయారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు జిల్లా కార్యదర్శి లవన్న, మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు, గట్టు మండల అధ్యక్షుడు బలరాం నాయుడు మధు,రోషన్న లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

# గాజులరామారంలో పద్మశాలి వనభోజన మహోత్సవం




- కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ

**నేటి సాక్షి గాజులరామారం,నవంబర్ 19:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్‌లో పద్మశాలి కార్తీకమాస వనభోజన మహోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూరారం కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ హాజరయ్యారు. ఆయనకు నిర్వాహకులు శాలువా కప్పి జ్ఞాపికను అందజేస్తూ సాదర స్వాగతం పలికారు. వనభోజనాల్లో 300 మందికి పైగా పద్మశాలి బాంధవులు పాల్గొని ఉత్సాహంగా జరుపుకున్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు పాల్గొన్న అందరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

**పద్మశాలీల ఐక్యతతోనే అభివృద్ధి సాధ్యం: మంత్రి సత్యనారాయణ**

ఈ సందర్భంగా మంత్రి సత్యనారాయణ మాట్లాడుతూ, పూర్వీకులు సామాజిక ఐక్యతకు ప్రతీకగా వనభోజనాల వంటి సంప్రదాయాలను నెలకొల్పారని పేర్కొన్నారు. వనభోజనాలు ప్రజల మధ్య సాన్నిహిత్యాన్ని పెంపొందించడమే కాక, కుటుంబ బంధాలను బలపరుస్తాయని తెలిపారు. సామాజిక సౌభ్రాతృత్వం పెరగాలంటే "ఒకరి కోసం అందరూ – అందరి కోసం ఒకరూ" అనే భావన అవసరమని ఆయన అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గుంటుక రూప, పట్టణ మహిళా అధ్యక్షురాలు పరండ్ల శారదా, యూత్ రాష్ట్ర అధ్యక్షుడు గుండేటి శ్రీధర్, నాయకులు సాయినాథ్ నేత, కస్తూరి బాలరాజు, తెలంగాణ సాయి, జర్నలిస్టులు ఈనాడు శ్రీనివాస్, టి. రమేష్, బూరెలా ముకేశ్, దూలప్ప, శ్రీదేవి నాగభూషణం, పాండు, జి. రాజశేఖర్, టాక్స్ శ్రీనివాస్, గోసిక్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే హరీష్ బాబు దహెగాం ప్రజలను మోసం చేశారు

- స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ లోకి భారీ చేరికలు



**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి నవంబర్ 19 :** దహెగాం మండలంలోని మొట్లగూడ,రావులపల్లి గ్రామాల నుండి భారీ సంఖ్యలో బిజెపి కాంగ్రెస్ కార్యకర్తలు బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో కాగజ్ నగర్ లోని ప్రాణహిత నిలయంలో పార్టీలో చేరారు. అభివృద్ధి కావాలని దహెగాం ప్రజలు ఎమ్మెల్యేను గెలిపిస్తే, ఎన్నికల తర్వాత దహెగాం ప్రజలను పట్టించుకోవడం లేదని,అబివృద్ధి మాట ఎత్తున లేదని దహెగాం ప్రజలను ఎమ్మెల్యే హరీష్ బాబు మోసం చేశారని అన్నారు. రోడ్డు సౌకర్యం, రైతుల కష్టాలు,య-ువతకు ఉపాధి కల్పించడంలో ఎమ్మెల్యే విఫలమయ్యారన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి కాంగ్రెస్ పార్టీలకు బుద్ధి చెపుతామని,బిఆర్ఎస్ పార్టీ పాలనలోనే గ్రామాలకు అభివృద్ధి అందుతుందన్నారు. సిర్పూర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఇతర పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయన్నారు. కాంగ్రెస్ పాలనలో గ్రామీణ అభివృద్ధి కుంటుబడిందన్నారు. కాంగ్రెస్ పాలన వచ్చిన తర్వాత గ్రామాలకు నిధులు రావడం లేదన్నారు. దహెగాం మండల యూత్ ఉపాధ్యక్షులు బబ్లూ ఆధ్వర్యంలో జరిగిన చేరికల్లో, మండల కన్వీనర్ షాకిర్,నారాయణ,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ ఐక్యత కోసం రక్తం చిందించిన వీర వనిత ఇందిరా గాంధీ



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ నవంబర్ 19 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన ఇందిరాగాంధీ పాలన తలపిస్తుంది ఐఎన్టియుసి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్ర అభివృద్ధి జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ జగదీర్ గుట్ట మాజీ కౌన్సిలర్ గూడవరమ్మకాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కీర్తిశేషులు మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్రీయ ఓ బి సి జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ భారత దేశ తొలి మహిళా ప్రధానిగా సేవలందించారు పాకిస్తాన్ చైనా భారత యుద్ధంలో భారత సైన్యం సత్తా స చాటి ప్రపంచ దేశంలోనే భారత గొప్పతనాన్ని తెలియజేశారు దేశంలో ఉన్న ప్రతి పేదవాడికి రోటీ కపడా మఖాన్ అందాలని వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసి దేశంలో భూ సంస్కరణ చట్టాన్ని తెచ్చి భూమి లేని నిరుపేదలకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు వ్యవసాయ భూములు భూ హక్కులు కల్పించి బ్యాంకులను, బౌల జాతి పరిశ్రమలను జాతీయం చేసి భారత ప్రజలకు పేద ప్రజలకు అంకితమిచ్చిన ఉక్కుమనిషి ఇందిరాగాంధీ అన్నారు దేశ ఐక్యత కోసం తన ప్రాణాలను భద్రత సిబ్బంది తుపాకి గుండ్లకు బలి అయినా వీర వనిత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరాగాంధీ ఆదర్శంగా తీసుకొని తెలంగాణలో ప్రజా పాలన కొనసాగిస్తున్నారు రేవంత్ రెడ్డి పరిపాలన ఇందిరాగాంధీ పాలన తలపిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ కూకట్పల్లి కాంటెస్ట్ ఎమ్మెల్యే బి సంజీవరావు రాష్ట్రీయ ఓబీసీ జాతీయ ఉపాధ్యక్షులు ఎం జనార్ధన్ యాదగిరి కాంగ్రెస్ మహిళా నాయకులు జై మంగ సిహెచ్ లక్ష్మి తిరుపతమ్మ సుజాత జి లక్ష్మి బండి గణేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# సింహ వాహనంపై యోగ సిరులతల్లి

**నరసింహుడి అలంకారంలో**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి వార్షిక కార్తీక బ్రహ్మోత్సవాలలో భాగంగా మూడవ రోజు బుధవారం రాత్రి సింహ వాహనంపై యోగనరసింహుడి అలంకారంలో అమ్మవారు భక్తులను కటాక్షించారు. సింహం పరాక్రమానికి, శీఘ్రగమనానికి, వాహనశక్తికి ప్రతీక. అమ్మవారికి సింహం వాహనంగా సమకూరిన వేళ దుష్టశిక్షణ, శిష్టరక్షణ అవలీలగా చేస్తుంది. భగవతి పద్మావతి ఐశ్వర్యం, వీరత్వం , యశస్సు, శ్రీ (ప్రభ), జ్ఞానం, వైరాగ్యం అనే ఆరు గుణాలను భక్తులకు ప్రసాదిస్తుంది. శ్రీ వేంకటేశ్వర హృదయేశ్వరిని స్వామితో మమేకమైన శక్తిగా ధ్యానించడం సంప్రదాయం. వాహనసేవలో శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి, టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్, ఆలయ డెప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఆలయ అర్చకులు బాబు స్వామి, అర్చకులు, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అండర్-23 జట్టుకు శ్రీవల్లి

**నేటి సాక్షి, కరీంనగర్ స్పోర్ట్స్ :** నాగపూర్‌లో ఈనెల 24 నుంచి నిర్వహించనున్న బీసీసీఐ మహిళల అండం-23 క్రికెట్ పోటీల్లో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ తరపున కరీంనగర్‌కు చెందిన కట్ట శ్రీవల్లి ఎంపికైంది. ఈ సందర్భంగా శ్రీవల్లి తల్లిదండ్రులు మాట్లాడుతూ శ్రీవల్లికి బంతిని వేగంగా విసరడం ఇష్టమని, చాముండేశ్వర్ బౌలింగ్‌లో ప్రత్యేక శిక్షణ ఇప్పించడమే కాకుండా, బ్యాటింగ్‌లో మెళకువలు నేర్పించి ఆల్‌రౌండర్‌గా తీర్చిదిద్దారన్నారు. అలాగే కరీంనగర్ క్రికెట్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు వీ. ఆగంరావు తమకు సహకారం అందించారని, వీరిద్దరికి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రాణం తీసిన ధాన్యం రాశి

**ట్రాక్టర్ అదుపుతప్పి డ్రైవర్ మృతి**



**నేటి సాక్షి అనంతగిరి :** రోడ్డుపై పోసిన ధాన్యం రాసి ఓ నిండు ప్రాణాన్ని బలితీసుకుంది ఈ ఘటన మండల పరిధిలోని పాలవరం గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. ఎస్సై ఎమ్.నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం పాలవరం తండా గ్రామానికి చెందిన భూక్యా నాగరాజు (42) వృత్తి రీత్యా డ్రైవర్ గా జీవనాన్ని సాగిస్తున్నారు. మంగళవారం పాల వరం గ్రామానికి చెందిన పొలంపల్లి జీడయ్య అనే రైతు పొలంలో వండ్ల బస్తాలను తీసుకువచ్చేందుకు ట్రాక్టర్ లో వేసుకొని వస్తున్న క్రమంలో సాయంత్రం సుమారు 7గంటల ప్రాంతంలో పాలవరం గ్రామ శివారులో రోడ్డుపై అడ్డంగా పోసిన ధాన్యం రాసి మీదకు ట్రాక్టర్ అదుపుతప్పింది ఈ క్రమంలో ప్రాణాలు కాపాడుకోవడం కోసం ట్రాక్టర్ పై నుండి దూకే ప్రయత్నం చేస్తున్న క్రమంలో నాగరాజు ట్రాక్టర్ కింద పడిపోవడంతో గాయాలైన నాగరాజును కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించారని వైద్యులు తెలిపారు. ఈ ప్రమాదంలో గాయాలైన రైతు జీడయ్యకు చికిత్స అందిస్తున్నారు. మృతుడు నాగరాజు భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నవీన్ కుమార్ తెలిపారు.

# లైన్ పటార్ గ్రామన్నీ సందర్శించిన ఎఎస్పీ



**నేటి సాక్షి.కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా :** కేరమేరి మండలంలోని లైన్ పటార్ గ్రామన్నీ సందర్శించి గిరిజన కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేసిన ఎఎస్పీ చిత్తరంజన్ .